ఉత్తరాలు

అగ్గిరాముడు

శ్రీ బి. వి. సత్యమూర్తిగారు వేసిన బొమ్మల కథ ముగింపు చాలా బాగుంది. ఇంత త్వరగా ముగించేస్తారని అనుకోలేదు. కాని ఆఖరున వివాహము జరిగినట్లు రాసి, బొమ్మలో పెండ్లికూతురు రెండు జడలు వేసుకున్నట్లు చిత్రించారు. అయినా అది ఈ కాలం స్టయిలేమోలెండి! ఆయన వేస్తున్న "చదువు(లావు)" కూడా మమ్మల్ని చాలా ఆకర్షిస్తూంది.

జయశ్రీ (కాకినాడ)

* * *

సత్యమూర్తిగారి "అగ్గిరాముడు" బొమ్మలకథ మొదటినుండి చదివాను. చాలా బాగున్నది. ఇక ముందు కూడ పాఠకులకు ఇటువంటి కథలనే అందజేస్తుంటారని విశ్వసించుచున్నాను.

బి. నాగేంద్రబోస్ (మడకశిరా)

* * *

యశశ్వీ యశ్వీ

యశ్వీగారి గురించి ఈ వారం మీరు ప్రచురించడం మాకు చాలా సంతోషం కల్గించింది. ప్రచురించినందుకు మీకు మా అభివందనములు.

ఎ. ఎస్. ఆర్. (కరీంనగర్)

* * *

"పాండవులేకాదు, పాండవ బంధు, బంధు జనుల, వెవరు నెదిరింతురేని మీ కిదియె శాస్తి!" అన్న పద్యాలు ఎక్కడ వినిపించినా రంగారావు గంభీర విగ్రహం మనోనేత్రాలముందు ప్రత్యక్ష మవుతుంది. ఆరడుగుల రంగారావు గురించి మీరు రాసినది అవగింజంత కూడా లేదని నా అభిప్రాయం.

వి. వి. రమణారావు (విశాఖపట్నం)

* * *

కార్టూన్

ఘంటసాలగారిని కార్టూను ద్వారా పరిచయం చేసినందుకు చాలా సంతోషం. ఆయన నిజంగా తెలుగు చిత్రసీమకి వెన్నెముక లాంటివారు.

బి. యస్. రావు (హైదరాబాద్)

* * *

బాపు కార్టూన్ కృతము ఘంటసాల చక్కగావుంది. "అసలుపేరు గానలోల, మారుపేరు ఘంటసాల" చక్కగా రాశారు. ఈ వాక్యాలు నన్నానందపరిచాయి.

వి. లక్ష్మి (శ్రీకాకుళం)

* * *

మనరాష్ట్రం

నదీ జలాల వివాదంలో మన పొరుగు రాష్ట్రాలు చేస్తున్న సవాలును మన మంత్రివర్గం ధైర్యంతో ఎదుర్కోలేనప్పుడు ఆ మంత్రులు తమ పదవులకు రాజీనామా లివ్వడమే శ్రేయస్కరం అన్న శ్రీ తెన్నేటి సూచనను శ్రీ కౌండిన్యగారు విమర్శించపూనుకోవడం అత్యంత శోచనీయమైన విషయం. రాజీనామాల వల్ల రాజకీయంగా మరొక ప్రతిష్టంభన వస్తుందన్నారు. ప్రతిష్టంభన అంటే వారి అభిప్రాయం రాష్ట్రపతిపాలన ఏర్పడ్డమే అనుకుంటాను. ఆ మాత్రానికే ప్రభుత్వానికి, ప్రజలకు సాన్నిహిత్యం కరువై పోతుందా?... అది కరువైపోయిన రోజున మన ప్రజాస్వామ్యం మాటేమిటి? ప్రజా సాన్నిహిత్యం సానుభూతులు చెడగొట్టుకున్న కేంద్రపాలన ఎన్నాళ్ళు సాగుతుంది?... నదీ జలాల వివాదాన్ని జీవన్మరణ సమస్యగా దృష్టిలో నుంచుకొని ఆందోళన సాగిస్తున్న ముక్కోటి ఆంధ్రుల ముక్తకంఠాన్ని కేంద్రం నులిమివేయగలదా? అప్పటిదాకా ఎందుకు? కేంద్రం ఇతర రాష్ట్రాలను వెనుక వేసుకొచ్చి మన సానుభూతిని చెడగొట్టుకొన్నదనే విషయం ఈ నాటికి తెలుసుకోగలిగిందంటే దానికి కారణం ఏమంటారు? ఆంధ్రులు చేసిన ఆందోళన ఫలితమేగదా కేంద్రం తన తప్పిదాన్ని గ్రహించిందనే అనవచ్చు. దానికి నిదర్శనం శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిగారు ఈ వివాదంలో తను మధ్యవర్తిత్వం నెరవడానికి సిద్ధంగా వున్నట్లు ప్రకటించడమే. అప్పటికింకా గుల్జారీ సంఘం పర్యటన సాగుతునే వుంది.

ఏది ఎలాగున్నా, కేంద్రానికి వంగి వంగి సలాములు కొట్టూ, గులాములుగా తయారైన మంత్రివర్గం ప్రజాభీష్టాన్ని నెరవేర్చలేక, నిజమైన ప్రజానాయకులుగా నిలబడలేకపోయినపుడు ఆ మంత్రివర్గం రంగమునుండి నిష్క్రమించడమే మేలు అన్న తెన్నేటిగారి చిట్కా హర్షించదగ్గదే.

కె. శోభారావ్ (మదరాసు)

* * *

హమేషా తమేషా

ఈ వారము (24—11—61) ఆంధ్రసచిత్ర వారపత్రికలో 31 వ పేజీలోని హమేషా తమాషా చాల బాగుంది. కాని రెండవది 'వెర్రిబాగులయ్య' వ్రాసిన డి. హనుమంతరావుగారు క్రింద 'సీత' అని వ్రాశారు. దానిలో ఆడవాళ్ళతో "ఏం మాట్లాడినా తప్పే" అని వ్రాశారు 'వెర్రిబాగులయ్య' అడిగిన ప్రశ్నలకు ఏ ఆడదైనా అదే సమాధానము ఇస్తుంది. కాబట్టి డి. హనుమంతరావుగారు వ్రాసిన ప్రకారము ఆడవాళ్ళది ఏం తప్పో అర్థము కావటం లేదు.

ఎ. అనూరాధ (రాజమండ్రి)

* * *

గళ్ళ నుడికట్టు 79 లో 32 నిలువు "నాలుక పొలనలలోనే వెతకండి" అని యిచ్చారు జవాబు 'లలన' అనివుంది. లలన—అంటే 'నాలుక' అని అర్థమిస్తుందా? సందేహం తీరుస్తారనుకుంటాను.

కె. సి. ప్రభాకర్ (రేణిగుంట)

శబ్దరత్నాకరం చూడండి

* * *

కవిసార్వభౌముడు

"కవిసార్వభౌముడు"లో ఒకచోట ముమ్మకవి శ్రీనాథునితో 'రోమ్‌లో వున్నప్పుడు రోమియులవలె ప్రవర్తింపవలెనను లోకోక్తి యవనులు చెప్పగా వింటిని" అని ఉన్నది. ఆ కాలంలో ఈ లోకోక్తి ఉన్నదా అని సందేహం నాకు కల్గినది. దయచేసి నా సందేహం తీర్చ ప్రార్థన.

పి. రాజగోపాల్ (విజయవాడ)

యవనులు మనదేశానికి చాలాకాలం క్రితమే వచ్చారు.

సిటీ క్రిమినల్ కోర్టు

నువ్వు రాసింది శాన బాగుంది. నేను ఇంటికి అచ్చి పొద్దుమీకినంక నీ కథ చదివిన. నీ కథ అచ్చం నా కథలీకె వుంది.

నేను కొత్తంగా పట్నం వచ్చింటి. నా దోస్తు నాకూ సైకిలిప్పించిండు. నేను పట్నానికి కొత్త. నాకు పట్నం కొత్త. అటూ యిటూ చూసుకుంటూ సైకిల్ తొక్కుతుండా. నాకేం తెలుసు నాసైకిలు నడకుకు కుడిదిక్కు వుండట. అప్పుడో పోలీసోడచ్చి నా సైకిలు గుంజుకుని (లాగుకొని) రసీ దిచ్చిండు. నేనూ ఏడ్చుకుంట యింటి కచ్చిన. తెల్లారి అంతా నీ తీరే అయింది. నువ్వూ నేను దోస్తుల్లాగె వున్నం. యిద్దరిదీ ఒకే కిస్మత్.

నువ్వు యింత మంచిగా రాసినవు. నీకింత తెలిసి యెక్కడిది. నువ్వు శానా హుశారున్నవ్. యిక నేనుంటా.

బి. రాంలింగం (నిర్మల్)

కథలు

బొంబాయి ఆంధ్ర మహాసభవారు జరిపిన పోటీలో మొదటి బహుమతిపొందిన కథ "నమ్మకస్తుడు" చాలా బాగుంది. రచయిత శ్రీ ఎ. వేణుగోపాలరెడ్డిగారు ప్రత్యేకంగా కిర్రు చెప్పుల సింగరాజు పాత్రను చాలా సహజంగా చిత్రీకరించారు.

ఎటొచ్చీ ఆ కథకు బొమ్మవేసిన చిత్రకారుడే (బాపుగారు) 'కిర్రు చెప్పుల సింగరాజు'ను కిర్రు చెప్పులు లేకుండా చిత్రించారు.

యన్. జయకుమార్ (గొల్లప్రోలు)

* * *

రా. మూ. గారు వ్రాసిన 'దొంగ మనిషి' కథ చదివాను. చదువుతున్నంతసేపూ ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. కాని ఒక సందేహం.

పేరుమోసిన దొంగ శంకర్ తను దొంగిలించిన పర్సు, డైరీ ప్రాంకీపేటలోనున్న పి. సూర్యనారాయణ ఇంట్లో ఏవిధంగానైనా ఉంచాలని ఆ వీధి చేరినట్లూ, కాంపౌండ్‌గోడ ఎక్కి లోపలకు చూసినట్లూ వ్రాశారు. అప్పుడు "చిమ్మ చీకటి. కన్ను పొడుచుకున్నా కానరావటంలేదు. శంకర్ గోడమీదనుంచి లోపలకు దూకాడు" అని వ్రాశారు. మరల పర్సు, డైరీ, కిటికీ గుండా లోపలపెట్టి బయటపడే సమయానికి సినిమా వదిలిపెట్టటవలన, జనం రోడ్డుమీద తిరుగుట వలన వెనుతిరిగిన శంకర్ పంచపాళీలో ఒంటరిగా పడుకున్న వ్యక్తిని చూశాడు. అప్పుడు "బెడ్‌లైటే గుడ్డికాంతి వెర్రిగక్కుతోంది. ఏకాదశినాటి వెన్నెల చల్లగా మెరుస్తోంది" అని వ్రాశారు. ఏకాదశి వెన్నెల బాగానే ఉంటుంది. గోడదూకేముందు చిమ్మ చీకటి, దూకిన పది, పదిహేను నిమిషాలలో మెరిసే వెన్నెల ఎలా సంభవించాయా అనిపించింది. రచయిత ఇది తప్పుగా రాశారంటాను.

ఎస్. రాధిక (మచిలీపట్నం) ★



క్రీములు, లోషనులూ వాడేటందుకు వీలులేదా? మీ చర్మాన్ని నీవియాతో సంరక్షించుకోండి. అన్ని వయసులవారికీ పనికివచ్చే ఈ క్రీము మీ చర్మాన్ని ఎంతో అందంగా కాపాడుతుంది.
మీ ముఖం కోసం
నీవియాలో 'యూసెరిట్' వుంది. సునువుగ ఇచ్చే ఈ తైలం మీ చర్మంలో కరగిపోతుంది....చర్మాన్ని నిగనిగ లాడిస్తుంది.... మైలను తొలగిస్తుంది.... కొత్త అందాన్ని ఇస్తుంది.
మీ చేతుల కోసం
సబ్బు, నీళ్ల మూలంగా మీ చేతుల నుంచి తొలగిపోయిన, సహజమైన తైలాలను నీవియా సమకూరుస్తుంది .. చేతుల గరకుతనం, మొరకుతనం తొలగిస్తుంది. చేతులను మృదువుగా వుంచుతుంది.
పాప కోసం
నీవియా చర్మపు మంటనీ, రాపిడినీ, దురదం తీస్తుంది పసిపాప చర్మాన్ని అతి మృదువుగా చేసి దానికి కావలసిన రక్షణ కల్పిస్తుంది.
కాంతివంతమైన చర్మం కోసం
నీవియా వాడండి
NIVEA
creme

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

ముఖచిత్రం :
ఎ. నాగేశ్వరరావు

విషయానుక్రమణిక

శుక్రవారం · 8-12-61
ప్లవ నా॥ మార్గశీర్ష శు॥ పాడ్యమి
సంపుటము : 54 సంచిక : 14

స్థాపితము:
1908

*

ముఖ్యసంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

విడిప్రతి : 25 న. పై
సంవత్సర చందా : 13-0-0 రు.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి, మద్రాసు-1

లోకంపోకడ



"దాక్షిణ్యకాంక్ష అంటే మాకు గిట్టదనుకోండి! కాని ఏమిచేస్తాం? అతడెవరో ఒక కమ్యూనిస్టు చైనీయుల దురాక్రమణను సమర్థించాడట. అందుకే ఈ గొడవంతా."


ఇక్కడ ఇతరులెవ్వరూ చేపలు పట్టరాదు
బస్తర్
బస్తర్ సంస్థానం మాజీ అధిపతి కొత్త పార్టీ స్థాపించటంతో పి. ఎస్. పి., స్వతంత్ర పార్టీలకు తీవ్ర ఆశాభంగం.
ఆదివాసులు
నేపాల్ కమ్యూనిజం పాలైందని ఎవరనగలరు?
సిక్కుల ఆరోపణల విచారణ సంఘం పని ప్రారంభించింది
అకాలీలు
సిక్కుల ఆరోపణల విచారణ సంఘం
హ! హ! జాతి విచక్షణా విధానానిదే గెలుపు
ద.ఆఫ్రికా
బ్రిటిష్ వలస విరోధం బిల్లులో జాతి విచక్షణా సూత్రాలు
కామన్వెల్త్‌లో వివిధ జాతుల సమానిత్వ సిద్ధాంతాలు

లోక్‌సభలో బిల్లుల వర్షం: తొలి రోజునే ప్రభుత్వానికి ఇరకాటం

శ్రీకృష్ణ



ఈ 3 వ తేదీన రాష్ట్రపతి 78 వ జన్మదినోత్సవం జరుపుకున్నారు

నవంబరు 20 వ తేదీన ప్రారంభమయిన పార్లమెంటు సమావేశాన్ని ఒక అద్దంతో పోల్చవచ్చు: ఈ అద్దంలోనే వచ్చే ఎన్నికల ప్రతిబింబం కొంత మట్టుకు తెలుస్తుందనటంలో అతిశయోక్తి లేదు మొత్తం ఇరవై పార్లమెంటు సమావేశమయితే వాటిలో నాలుగు పూటలు 'ప్రైవేటు' సభ్యుల ప్రతిపాదనలకు, అనధికార తీర్మానాలకు కేటాయించారు ఇంతవరకూ రెండువందలపది తీర్మానాలు చర్చకు స్వీకరించారు బాంకులు, చక్కెర, సినిమా, నూనె, ఉక్కు,ఇనుము పరిశ్రమలు, విదేశీవ్యాపారం, జనపనార పరిశ్రమ మొదలయినవి జాతీయం చెయ్యాలని కొన్ని తీర్మానాలు కోరుతున్నాయి మరికొన్ని తీర్మానాలు విదేశీ ద్రవ్య సహాయమంతా ప్రభుత్వంద్వారా జరగాలని సూచిస్తున్నాయి విదేశాల పెట్టుబడివల్ల ఆర్థికంగా, రాజకీయంగా ఏర్పడే పరిణామాలు పరిశీలించాలని కొన్ని తీర్మానాలు, క్రైస్తవ మిషనరీలకు లభించే విదేశీ ద్రవ్య సహాయాన్ని పరీక్షించాలని కూడా తీర్మానాలు ప్రతిపాదించారు

ఉత్తరప్రదేశ్‌లో చెరుకు మణుగు రెండు రూపాయలు చొప్పున, బీహార్‌లో రెండున్నర చొప్పున ప్రభుత్వమే ధరలు నిశ్చయించేట్లు చేయించాలని ఇద్దరు సభ్యులు (ఆ రాష్ట్రాలవారు) ప్రయత్నిస్తున్నారు

సమిష్టి తీర్మానాలద్వారా, కమ్యూనిస్టు, సోషలిస్టు సభ్యులు 1960 జూలై సమ్మెలో పాల్గొన్నందువల్ల పనులు పోగొట్టుకొన్న ప్రభుత్వోద్యోగులను తిరిగి ఉద్యోగంలో చేర్చుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు మరికొన్ని వేతన నిర్ణయ సంఘాలు కావాలని, వనస్పతి నిషేధించాలని, ప్రభుత్వ రంగంలో వార్తాపత్రిక పెట్టాలని,ఇప్పుడు ఉన్న మూడు ఉక్కుఫ్యాక్టరీలలో పూర్తి ఉత్పత్తి జరిగేవరకూ నాలుగవది ప్రారంభించకూడదని, ముఖ్యావసరవస్తువుల ధరలు కంట్రోలు కావాలని ఇంకా ఏవేవో తీర్మానాలు ప్రతిపాదించబడ్డాయి

గోవా విమోచన ఉద్యమం అకస్మాత్తుగా తీవ్రమవటానికి కారణం రాబోయే ఎన్నికలేనని వేరే చెప్పక్కరలేదు

లోక్‌సభలో పదమూడు బిల్లులు ఆమోదించవలసి ఉన్నది వీటిలో మూడు రాజ్యసభ ఇంతకుముందే ఆమోదించింది పరిశీలన సంఘం నివేదించిన బిల్లు వేరే ఉంది పరిశీలక సంఘంముందు మరొకటి ఉన్నది

ఇరవై ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయి ఇవే

1 చక్కెర ఉత్పత్తి రెగులేషన్ బిల్లు

2 టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ బిల్లు—ఖరగ్‌పూర్, బొంబాయి, మద్రాసు, కాన్పూర్‌లలో ఉన్న విద్యాసంస్థ లన్నిటికీకలిపి ఒక 'కార్పొరేషన్' ఏర్పరచాలని ఈ బిల్లు ఉద్దేశం

3 'భారత గనుల కళాశాల' బిల్లు—ధన్‌బాద్‌లో ఉన్న ఈ కళాశాలని ఒక కార్పొరేషన్‌గా మార్చాలనే బిల్లు


4 టెలిగ్రాఫ్ తీగల సవరణ బిల్లు—ఈ చట్టం క్రింద నేరస్థులకు ప్రత్యేక శిక్షలు ఏర్పాటుచేసేందుకు

5 రైల్వేల (రెండవ సవరణ బిల్లు)—రైలు ప్రమాదాలకు గురియైన వారికి ప్రస్తుతం చెల్లిస్తున్న గరిష్టపక్ష పరిహారాన్ని రు 10 వేల నుంచి రు 20 వేలకు పెంచటం, రైలుబండ్లు పడగొట్టేందుకు ప్రయత్నించిన వారిని కఠినంగా శిక్షించేందుకు అవకాశం కల్పించటం ఈ బిల్లు ఉద్దేశం

6 రిజర్వు బాంక్ (సవరణ) బిల్లు—అప్పులకు సంబంధించిన సమాచార వివరాలకోసం ఒక ప్రత్యేక సంస్థ ఏర్పరచే బిల్లు

7 సంపద పన్నుల (సవరణ) బిల్లు—అవసరమయిన సవరణలు చేసే బిల్లు

(62-వ పేజీ చూడండి)

అంబరం కాలేజీలో లెక్చరరు.

వేరొక కంపెనీలో పనిచేస్తున్నాడు రాజా. వారిద్దరి స్నేహం ఒకదా న్నొకటి పెనవేసుకున్న లతాబంధం లాంటిది. బాల్యంనుండి, హైస్కూల్లో కాలేజీలో కూడా సహపాఠులే. మనుషులు వేరైన మనసు లొక్కటిగా సంచరిస్తుంటారు. ఒకరిమాటల మీద మరొకరికి ఎంతో విశ్వాసం, నమ్మకం. ఒకరు కాదనుకున్న పనిని మరొకరు చేయలేరు. ఒకరికోసం మరొకర్ని బలై పొమన్నా ఇద్దరి లోనూ ఎవరూ వెనుదీయరు. అటువంటి స్నేహ సాన్నిహిత్యాలందరికీ లభించవు. దానికి కూడా పూర్వజన్మసుకృత ముండాలి.

రాజా ఇప్పటివరకూ బోధించిన విషయంమీద అంబరం ఆలోచించలేకపోయాడు. మనసు వేరొక దాన్ని గూర్చి యోచించడం ఎప్పుడో మానేసింది. ఎప్పుడూ 'నిర్మల' తన కండ్లెదురుగా సంచరిస్తున్నట్లు వూహించుకొంటూ ఉంటాడు

రెండు సంవత్సరాల నుండి నిర్మల తన స్నేహ, ప్రేమదేవతగా, సహధర్మచారిణిగా తన కష్ట సుఖాలను పంచుకొనే భాగస్వామిగా ఉండి, స్మృతి చిహ్నంగా పాపను విడచి తనకు దూరమైపోయింది.

ఆ రోజుల్లో నిర్మలను విడచిన ఆ ఒక్క క్షణం యుగంగా గడిచేది. కాలేజీకి పోయినా ధ్యాసంతా యింటిదగ్గరే ఉండేది.

మరి .... నేడు ?

అంతా అంధకారం.

ఆలోచిస్తున్నాడు అంబరం. జీవిత గ్రంథంలో గతంలో నింపిన పేజీలను తిరగేయసాగాడు.

ఒకనాడు తాను కాలేజీనుండి వస్తున్నాడు. (తన రూము కాలేజీకి దగ్గరలోనే ఉండడంచేత రోజూ నడచే వెళ్ళి వచ్చేవాడు.)

నెమ్మదిగా పడుతున్న చినుకులు కాస్తా ఎక్కువై వర్షం జోరుగా కురవసాగింది. పరుగు తీసి దగ్గరలో ఉన్న బంగళా గేటు త్రోసి లోనికి పోయి చూరుక్రింద నిలబడి, కళ్లద్దాలు తుడిచి మళ్లీ పెట్టుకొని చుట్టూ పరిశీలించసాగాడు.

బొంబాయి ఆంధ్ర మహాసభవారు జరిపిన పోటీలో రెండవ బహుమతి పొందినకథ.



అక్కడకు దగ్గరలోనే ఒక కిటికీ ఉంది. కిటికీఅవతల హో అమ్మాయి కూర్చుని ఏదో చదువుకుంటోంది.

తా నక్కడ చేరుకోవడంతో ఆమె తన చదువు నాపి తనవైపే చూడ సాగింది. తనకుధైర్యం చాలకపోయింది. వర్షంలోకి చూడసాగాడు. వర్షం మరింత ఎక్కువవుతోంది. కిటికీవైపు చూడ లేదు చూడకుండానూఉండలేకపోయాడు. చూశాడు.

"లోపలికి రండి. తడిసిపోయే ట్లున్నారు"

తాను వెళ్లలేదు. అట్లానే నిల బడ్డాడు వెళ్లేందుకుసంకోచిస్తున్నాడు.

ఆమె యింకా అలానే ఆహ్వానంగా చూచేసరికివెళ్లక తప్పలేదు.

లోనికిపోయి ఆమె చూపిన సోఫాలో కూర్చుని "థాంక్స్ . . . " అన్నాడు. ఆమె చదువుతున్న నవలకేసి చూశాడు. ఆనవల తాను వ్రాసిందే.

ఆమె రెండు నిమిషాలు ఆఖరి పేజీలు తిరగేసిపుస్తకం చదవడం పూర్తిచేసింది.

"ఎంత బాగా వ్రాశారండీ .... యీ కథ ?"

తను అంబరం .... అని, తానానవల వ్రాసినట్లు యీమె కెలా తెలుసు? అని ప్రశ్నించుకొనిఎవరైనా చెప్పివుండొచ్చునని, అయితే యీమెకుతాను ముందే తెలుసునని సమాధానపరచుకున్నాడు.

"అవునండి. నే వ్రాసిన వాటిల్లో యిదే నాకు బాగా సంతృప్తి నిచ్చింది. ఈ నవల పూర్తిచేసి నపుడే ఎంతో భవిష్యత్తు సాధించ బోతున్నట్టు సంతోషించాను."

"అరె ...., మీపేరేనా అంబరం ... ?" ఆమె ఆశ్చర్యంతో ప్రశ్నించేసరికి తాను 'స్టన్న్' యి అలానే కూర్చుండిపోయాడు చైతన్యరహితంగా.

తానా నవల వ్రాసినట్టు స్వయంగా చెప్పుకొని తెలివితక్కువతనాన్ని తెలియపరచుకొన్నాడు. నిజంగా తన మాటలో ఏమీ లోపం లేకపోయినా తానలా ఫీలయాడు. ఇక దాచి ఏం లాభం లేదనుకున్నాడు.

"అవునండి. నా పేరే అంబరం !"

"ఈ నవల వ్రాసింది మీరేనా ? చంపేశారు పొండి. మీ గురించి మా చెల్లెలు చెప్తుండేది. స్వయంగా చూస్తుంటే నా కెంతో ఆనందంగా ఉంది. కూర్చోండి—ఇప్పుడే వస్తాను " అంటూ లోనికి వెళ్లింది.

అదే సమయంలో లలిత ప్రవేశించింది.

వస్తూనే—

"అరె మాష్టరూ ...." అంటూ ఆశ్చర్యంతో నమస్కరించింది.

నిర్మల కాఫీ తీసుకొచ్చింది. తాను అడ్డు చెప్తాడని కాబోలు—

"తప్పదు. తీసుకోండి" అంది.

"అక్కా, ఈయన మా తెలుగు లెక్చరరుగారే. పేరు—అంబరం. ఈయనే నీకిష్టమైన రచయిత.

"ఈమె మా అక్క నిర్మల" అంటూ నిర్మలను పరిచయం చేసింది లలిత.

"మిమ్మల్ని చూడగలనని అనుకోలేదు. చాలా సంతోషంగా ఉంది" అంది నిర్మల.

ఆ ప్రథమ పరిచయంతో తాను వారంలో ఏదో ఒకరోజు వారింటికి పోయేవాడు. తరువాత తరువాత రోజూ వెళ్లేవాడు. అప్పుడప్పుడు వారి తల్లితో కూడా మాట్లాడుతుండేవాడు. ఆమె కూడా చాలా మర్యాదస్తురాలు. మాటల్లో రాజా తమకు చుట్టమని, తరచు తమ యింటికి వస్తుంటాడని కూడా చెప్పిందామె. తన ప్రాణమిత్రుడు యిక్కడ కూడా కలిసినందుకు తానెంతో ఆనందించాడు. చాలారోజులలానే గడచిపోయినయ్.

ఒకరాత్రి తాను బాగా ఆలోచించుకున్నాడు. నిర్మల ఇంటికి తా నెందుకు పోతున్నట్టు ? స్నేహ భావమని మొదట సరిపెట్టుకున్నాడు. కాని, అంతతో ఆత్మసంతృప్తి కలగలేదు. ఆలోచించి, ఆలోచించి చివరకు తాను నిర్మలను ప్రేమిస్తున్నట్టు తేల్చేసుకున్నాడు.

ఒకరోజు ధైర్యంచేసి నిర్మలతో వివాహ ప్రస్తావన చేద్దామని వెళ్లాడు.

నిర్మల మెట్రిక్ వరకే చదువుకున్నా సుగుణవంతురాలు, అందమైంది. అంతకన్నా తనకు ఏం కావాలి ? ఆమెను చేపట్టలేని తన జన్మ వృథా అనుకొన్నాడు. ఆ నిశ్చయంతోనే వెళ్లాడు.

నిర్మల—తాను ఆరోజు ఎంతోసేపు మాట్లాడుకున్నారు.

డాబామీది తెల్లని వెన్నెల ఏవేవో కోర్కెల్ని లేకెత్తిస్తోంది.

ఎప్పుడు సమయం చిక్కుతుందా, ఎప్పుడు తన మనసుకు వెల్లడి చేద్దామా అని ఆలోచిస్తున్నాడు తాను. ఆ ఆలోచనల్లో నిర్మల ఏమి చెప్తున్నది కూడా వినిపించుకోవడంలేదు.

తాను పరాకుగా ఉన్నట్లు నిర్మల పసి గట్టింది కాబోలు !

"ఏమంటారు ?" అంటూ ఏదో ప్రశ్నించింది.

తానీలోకంలోకి వచ్చి — విన్నది ఏమీ లేదు గనుక ఆమె కండ్లలోకే రెప్పలార్పకుండా చూస్తూ చిరునవ్వుతో సమాధానపర్చాడు.

నిర్మల కండ్లనే తీక్షణంగా చూస్తుంటే ఆ కండ్లు తన జీవితానికి వెలుగు చూపించేవిగా కనిపించాయి.

వెదకబోయిన తీగ ఎదురైంది.

"మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. స్వీకరించలేరూ ?"

(57–వ పేజీ చూడండి

ఈ వారం సినీ విహారం

మధుమూర్తి

"పదండి ముందుకు" అభ్యుదయ కవులు

అలనాడు స్వాతంత్ర్యసిద్ధికి పూర్వం 1930 లో గాంధీజీ పంచసూత్రాలను నిర్ణయించి, భారత దేశ ప్రజలందర్నీ చైతన్యవంతుల్ని చేశాడు అవాతావరణంలో జరిగిన సంఘటనలను మాలగ్రుచ్చి జాగృతిచిత్రవారు "పదండిముందుకు" అనే చిత్రాన్ని హైదరాబాద్ సారథిస్టూడియోలో తయారుచేస్తున్నారు

విదేశీవస్త్ర బహిష్కరణ, మద్యపాననిషేధం, అస్పృశ్యతానివారణ, పన్నుల నిరాకరణ, అహింసా సత్యాగ్రహం అనే గాంధీజీ సూత్రాలను ప్రబోధించే గీతాన్ని రచించి ఈ చిత్రగాథలో ఆద్యంతాలలో ఉపయోగించదలచుకున్నారు అదే శ్రీశ్రీ వ్రాసిన "పదండి ముందుకు, పదండి తోసుకు, కదంతొక్కుతూకదలండి" అనే పాట అది చిత్రంలో విడునిమిషాలపాటు వినిపిస్తుంది దానిని వాహినీ స్టూడియోలో నవంబరు 23, 24 తేదీల్లో నిర్మాతలు రికార్డు చేశారు

స్వరాజ్యమే మన
జన్మహక్కని
వినిపింప జగతికి చాటండి!
భారత వీర ప్రజలారా!
స్వరాజ్యవాది
ధరించుఖాదీ
పరాయి సరుకుల
మనకేలా!

ఈవిధంగా సాగిన పాటలో ఆవేశాన్ని, అటు రచయితతోబాటు ఇటు సంగీతదర్శకుడు కోదండపాణి, గాయకుడు ఘంటసాల, మాధవపెద్ది అందజేశారు ఈ పాటకు చిత్రీకరణ ఆంధ్ర దేశ నగరాలు చీరాల, గుంటూరు, తెనాలిలలో ఈనెల 3 వ తేదీ నుంచి సాగిస్తున్నారు రెండువేలమంది ప్రజానీకం కాంగ్రెసు జండాలను ధరించి, స్వాతంత్ర్యంకోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేయటానికి నడుం కట్టి గాంధీజీ ఆదేశాలను ఆచరించటానికి ముందుకు ఉరికినట్లు చూపించే సన్నివేశాలకు ఈపాట ఒక ఊపు నివ్వగలిగింది 50 వాద్యాలు, స్త్రీ పురుష కంఠాలు 15 కలిసి శ్రీశ్రీ పదాల కదంతో, కోదండపాణి బాణీవాణితో, ఒళ్ళు గగుర్పొడిచేవిధంగా పాట తయారైంది

ఈ పాటలో స్వరాన్ని ఘంటసాల, మాధవపెద్దితో బాటు, ఏ పి కోమల, మందరమ్మ, సరోజిని, కమల, రామం, లలిత, విజయలక్ష్మి, పట్టాభి, కృష్ణ, మనోహర్, నాయుడు, జయదేవ్, గోవిందరావ్, ఎస్ ఎల్ నాథ్, ఎల్ ఆర్ కృష్ణలు కూడా అందించారు

జగ్గయ్య కవిత్వం ! మహమ్మద్ రఫీ గానం

ఈ చిత్ర నిర్మాణంలో మరొక విశేషం ఉంది ఇంతవరకూ హీరోగానే దేశానికి పరిచయమవుతున్న జగ్గయ్య ఇప్పుడు జగ్గయ్య (బి లిట్) సంభాషణల రచయితగా, కవిగా తన ప్రతిభను చూపిస్తున్నాడు

మంచికాలం తీరిందా?
మనిషికి హృదయం మాసిందా?
పాపం పెరిగి పగబూని నీ
ప్రాణాలు బలిగా కోరిందా?

ఈ పాటను జగ్గయ్య రచించాడు హిందీ చిత్రజగతిలో వీరకరుణరసాలను పతాకస్థాయిలో పాడగల మహమ్మద్‌రఫీ ఈ పాటను పాడాడు ఇంతవరకూ ఈ చిత్రంలో పాటలు వ్రాసినవారు శ్రీశ్రీ, ఆత్రేయ, ఆరుద్ర, నారాయణరెడ్డి, దాశరథి, జగ్గయ్యలు

"మేలుకో, సాగిపో, బంధనాలు తెంచుకో, బరువులూ, బాధలూ అందరితో పంచుకో" అనే దాశరథి గీతం కూడా ఈమధ్యనే వాహినీ స్టూడియోలో



కవితాచిత్రవారి "వాగ్దానం"లో సూర్యకాంతం

రికార్డయింది వి శివరామ్ ఈ పాటల్ని రికార్డు చేశారు

జనవరి 26 వ తేదీన విడుదల కాబోయే ఈ చిత్రంలో గెస్ట్ ఆర్టిస్టులుగా ఎస్ వి రంగారావు, నాగయ్య, సి ఎస్ ఆర్, డాక్టర్ శివరామకృష్ణయ్య, రామకృష్ణ, పేకేటి కనుపిస్తారు ఈ చిత్రానికి దర్శకుడు వి మధుసూదనరావు, కథకుడు ఎ చంగయ్య బి ఏ; కామెరా జె సత్యనారాయణ, నిర్మాత కృష్ణమూర్తి

* * *

జనవరిలోనే "గాలిమేడలు ?"

కొత్తసంవత్సరం, కొత్తపండుగ, ఆరోజు చిత్రాన్ని విడుదలచేయాలనే సరదా చాలామంది నిర్మాతలకు ఉంటుంది ప్రతి ఏటా ఆవారంలో అన్నపూర్ణా, ఎన్ ఏ టి చిత్రాలు విడుదలకావటం ఒక ఆచారమైపోయింది ఈసారి వారితోపాటు జగపతి, జాగృతిచిత్ర నిర్మాతలకు పండుగ, జనవరినెల ఆకాశమంతంగా కనుపిస్తున్నై ఈ నాలుగు చిత్రాల



హైద్రాబాద్ మూవీస్ వారి "పెళ్ళికాని పిల్లలు"లో రాజశ్రీ, కాంతారావు.



'పెళ్ళితాంబూలాల'లో జమున, రమణమూర్తి.

విడుదలే చాలదన్నట్లు పద్మినీ పిక్చర్స్ నిర్మాత బి ఆర్ పంతులు తన కొత్త చిత్రం "గాలిమేడలు"ను కూడా నూతనవర్షం కానుకగా సమర్పించాలని సంబర పడుతున్నాడు జనవరినెలలో నాలుగు శుక్రవారాలే ఉన్నాయి నాలుగు చిత్రాల విడుదలకు సంప్రదాయ సిద్ధమైన దినాలు ఉన్నవికాని, ముందుగా తమ చిత్రాల్ని పూర్తిచేసుకున్న చిత్ర నిర్మాతలు ఒకరిద్దరైనా ఒక్కమ్మడిగా పెద్దపండుగనాడు రంగంలోకి దిగితే తన పేరు పెట్టుకుని గుండంలోకి ఉరకడానికి మరో శుక్రవారం మిగిలి ఉంటుందనేభావం ఆయనకు కలిగి ఉంటుంది

ఇప్పటికి ఆయన ఏడురీళ్ళ చిత్రాన్ని మాత్రమే నిర్మించాడు అంటే ఇంకా సగం చిత్రనిర్మాణం మిగిలి వ్యవధి గట్టిగా ఒక నెల ఉంది తలుచుకుంటే ఆయన కిదేమంత అసాధ్యంకాదు, అంచేత తలచు కున్నాడు, పెద్ద పెద్ద నటులందరివద్ద 15 రోజుల బ్లాక్ కాల్‌షీట్లు పుచ్చుకున్నాడు కొత్తసంవత్సరం పుట్టేలోగా చిత్రం మొత్తంగా పూర్తి చేసెద్దా మని కార్యక్రమం ఏర్పాటుచేశాడు

అయితే ఈ హుషారుకి ఒక హంసపాదు అన్నట్లు ఆ చిత్రంలో ప్రముఖపాత్ర నిర్వహిస్తున్న "వదండి ముందుకు" చిత్ర నిర్మాణంలో నిమగ్నుడైన జగ్గయ్య ఈ నెలలో పూర్తిగా పక్షంరోజులు "గాలిమేడలు" పక్షం వహించగలడా అనేదే మా ధర్మసందేహం ఏది ఎలాగైనప్పటికీ "గాలిమేడలు" చిత్రం ఫిబ్రవరి నెలలోగా విడుదల కావచ్చునని మా అంచనా

భరణీ స్టూడియోలో ఈమధ్య ఈ చిత్రానికి సంబంధించిన ఒకపాట చిత్రీకరణ సాగింది. బాగస్తు కూతురు లక్ష్మిని తనకు పినకాలస్వామి కొడుకు కృష్ణకు ఇచ్చి పెళ్ళిచేయటానికి పెద్దలు నిశ్చయించా రనే శుభవార్తను ముందుగా తెలుసుకుంది, ఆనందం పెంచుకుంది; కృష్ణకు సువార్తను అందించాలని చంకన కడవ ధరించి పూలతోటల ఉయ్యాలలమీదుగా ఆడుతూ, పాడుతూ వెళ్ళి, అతనిని కలుసుకుంది

మంచిమాటరా రారా!
చెలియ మనసు తెలుసుకోరా!
పిలుపు వినరా! కన్నెరాధ
నిన్నుకోరి వేచియున్నదిరా!
నీవు లేక నిలువలేను
పిలుపు వినరా ॥మం॥

ఈ పాటను తెరమీద దేవిక పాడుతుంది తెర వెనుక స్వరం కొత్త అమ్మాయి రేణుకది ఈ చిత్రా నికి కొసరాజు, రావ్‌చంద్, సముద్రాల సీనియర్ పాటలు వ్రాశారు; మాటలు డి వి నరసరాజు, సంగీతం టి జి లింగప్ప ఈ చిత్రంలో ఎన్ టి రామారావు, ఎస్ వి రంగరావు, జగ్గయ్య, రమణా రెడ్డి, నాగయ్య, రాజనాల, కొత్తనటుడు ఎమ్ విశ్వనాథం, దేవిక, రాజమ్మ, కమలకుమారి, సురభి బాలసరస్వతి నటిస్తున్నారు దర్శకనిర్మాత బి ఆర్ పంతులు, అసోసియేట్ డైరెక్టర్ దశరథ రామరెడ్డి

* * *

ఖైదీ కన్నయ్యపై జైలర్ కరుణ

అధికారవిధుల్ని తూచా తప్పకుండా కరుకు తనంతో నిర్వర్తించటంలో పేరుబడ్డ జైలర్‌లో ఆరోజు దయ్యంత మానవత్వం చోరబడింది. తన కొడు కుని పాముకాటునుంచి కాపాడిన మాట ఒకటో నంబర్ ఖైదీపై ఆయనకు దయకలిగింది అప్పటి వరకు జైలులో ఆ ఖైదీ మోటపనులు చేస్తు న్నాడు కొడుకు ప్రాణం రక్షించటంలో ఖైదీకన్నయ్య ఆస్పత్రిలో చేరవలసివచ్చింది ఆసుపత్రినుంచి తిరిగివచ్చిన కన్నయ్యకు కొంచెం తేలికైనపని ఇచ్చి తన కృతజ్ఞతాభావం తెలుపుకుందామని జైలర్ నిశ్చయించి తన సమక్షానికి ఖైదీని పిలిపించాడు. వార్డెన్‌తీసుకు వచ్చాడు వాకిట్లోనే జైలర్ ఇల్లు ముందు నిలబడ్డారు

"నీ కేపని ఇవ్వాలా అని ఆలోచిస్తున్నాను" అని జైలర్ తనభావం తెలిపాడు కన్నయ్యకు "ఏపనో ఎందుకు సార్! వదిలేసిన పాతపనే తీసుకుంటాను" అని జవాబిచ్చాడు కన్నయ్య

"అది కాదయ్యా! ఇప్పుడేగదా హాస్పిటల్‌నుంచి వచ్చావ్! ఆపని అప్పుడే చెయ్యటం అంత మంచిపని కాదు అందుకని" అని దయగలవాడైన జైలర్ ఖైదీకి తోటపని చెయ్యమని ఆదేశించాడు కాని, కన్నయ్యలో ఏదో సంకోచం తలెత్తింది, మౌనం వహించాడు జైలర్ కారణం అడిగాడు

"పాటివాళ్ళంతా ఒళ్ళువంచి పనిచేస్తుంటే నేను మాత్రం " అంటూ కన్నయ్య తనలోని మానవత్వాన్ని ప్రకటించాడు

ఈ సన్నివేశంలో కన్నయ్యగా కాంతారావు, జైలర్‌గా గుమ్మడి, వార్డెన్‌గా కొంగర జగ్గరావు నటించారు. ఇది రాజ్యలక్ష్మి ప్రొడక్షన్స్‌వారి "ఖైదీ కన్నయ్య"

(50 వ పేజీ చూడండి)

హరివంశము

హోతిత శివశర్మ

సాందీపనిపర్వం - 39

సాందీపనికి తన శిష్యులకు విద్యలు కరపుట యున్నంతో ఆనందముగ నున్నది. పూర్వము తాను ఇంతమంది శిష్యులకు పాఠములు చెప్పలేదు ? ఇప్పు డిట్టుండ లేదు. ఈ వచ్చిన క్రొత్త శిష్యులేమో అతి లోక మహాత్మ్యము కలవారు. చెప్పినదానిని చెప్పి నట్లు గ్రహించుచున్నారు. తాను చెప్పినదానిని వల్లెవేయుట యున్నదా వారికి ! అది అగుపించుట లేదు. ఒక్కసారి తాను చెప్పునో లేదో, వారికి ఆ విద్య యంతయును కరతలామలకమై పోవు చున్నది. శ్రీకృష్ణ బలరాములు వచ్చినది మొదలు తన జీవితమే విచిత్రముగ మారిపోయినది. వారిని చూచుచో నది యేమి ఆనందము ! తనకు ఇప్పుడు ఏ దుఃఖమును లేదు. ఆనందమే తన ఆశ్రమమున తాండవించుచున్నట్లు లున్నది. సాందీపనికి ఒకో క వేళ యూగా వారు నిజముగా తనకు శిష్యులా ! అని గూడ అనిపించినది. లోకములో మానవు లెవ్వరు గాని గురువాక్యోద్యుక్తులై గాని తత్పూర్వారంభము చేయబోరని బోధించుటకో వీరు తనవద్ద శిష్య రికము చేయుచున్నారు! ఈ రామకృష్ణులో జగ ద్గురువులు. సర్వజ్ఞులు. సంపూర్ణులు. అట్టి వారితో తాను ఏకవారము పాఠము చెప్పగా సకృన్ని గద మాత్రముగా సర్వమును గ్రహించుట యెట్లు! ఇప్పుడు సాందీపనికి తానేమో, తన శిష్యులేమో ! ఇయటి ప్రపంచముతో వాయువకు సంబంధము లేదు. బ్రహ్మ ముహూర్తమునకు ముందుగా లేచి శిష్యులతో మణికర్ణికకు పోయి స్నానాది కృత్యములు నిర్వర్తించుకొని, విశ్వనాథశివుని ఆరా ధించి ఆశ్రమమునకు వచ్చుట, అగ్నికార్యమును పూర్తిచేయుట, శిష్యులకు పాఠములు చెప్పుట. ఇది యంతయు ఆయనకు ఆనందముగ నున్నది. దీక్షితాయణియు శిష్యులను బిడ్డలవలె చూచు చున్నది. ఆమెకు ఇప్పుడు పుత్రుడు పోయినాడన్న దుఃఖమే లేదు. ఆ విషయమే ఆమె ఇప్పుడు తలపు నకు మరుగున పడిపోయినది. శిష్యులలో శ్రీకృష్ణు డన్నచో నామెకు ప్రాణము. బలరాము డన్నచో ఆనందము. ఆ బలరాముడు ఎవ్వరితోడను మాట లాడడు. ఎప్పుడూ మౌనమునే భజించును. ఆచా ర్యాణి ఏమి కావలయు నన్నను చేసిపెట్టును. శ్రీకృష్ణ బలరాములు తక్కిన వటువులతో భిక్షకు పోవుచో నామె సాందీపనితో అనును : "స్వామి ! వారు రాచబిడ్డలు. మన యింటిలో నాల్గు మెతుకులు పెట్టినచో యేమి. పద్మపత్రములను బోని మెత్తని పాదములతో వారు కాశికలో క్షత్రియ వాడలతో భ్రమ్మరవలయునా ?" అనును. సాందీ పని నవ్వును. "ఓసి ! దీక్షితాయణీ ! బాగుగా నన్నావే ! వారు క్షత్రియులు. గురుకులమున వటుకవృత్తిని ఉండదలచుకొనినారు. మనము చెప్పిన విందురా ? కాదు. చెప్పుదును పో ! వారు విందురా !" అనును.

సాందీపని తన శిష్యులకు దినమున కొక్క విద్యగా చెప్పుచుండెను. దినమున కొక్క విద్యగా వారును విద్య నభ్యసించుచుండిరి. ఒక్క సుదా ముడు తప్ప తక్కినవారు శ్రీకృష్ణ బలరాముల అధ్యయన వేగమునకు చాలుటలేదు. సాందీపని ఏమి చేయును. 'ఓరి ! సుదామ ! ఆ మిగిలినవారికి నీవు మరల పాఠములు చెప్పుము రా ! వారిచేత నున్న అధ్యయనము చేయించుమురా !" అనును. సుదాము డట్లు చేయు వేళల శ్రీకృష్ణు డాతని మేలు మాడును. "ఆచార్య సుదామ ! మాకు గూడ నా పాఠమును చెప్పుదువో !" అనును. తానును అతనితో యుండి విచిత్ర రీతులలో సహాధ్యాయు లకు పాఠము చెప్పును. ఇది ప్రతిదినమును మధ్యాహ్నమున జరుగు పని సూర్యుడు కొంతగా వాటారియు, వాటారనివేళ జరుగు పని. సుదా ముడు పాఠములు చెప్పు వేళకు వామాక్షియు నచ్చ టికి వచ్చును. ఆశ్రమ వృక్షములు సూర్యుని కిరణ ములను తమ విస్తృతములైన శిరస్సులచేత ధిక్క రించి చల్లని నీడలను కాయు యెడలలో నీ పాఠ శాల సాగుచుండును. అచ్చటికి వామాక్షి వచ్చి నదో, ఆ దినమున పాఠము లుండవు. వామాక్షితో శ్రీకృష్ణుడు నవ్వును. నవ్వి దానిని గేలిచేయును. సుదాముని పరిహాసము చేయును. "వామాక్షి ! ఈ ఉపాధ్యాయుడు నీకు భర్త యగుట యెట్లు ! అతడేమో సమావర్తనమునాడే నిన్ను పెండ్లియాడెద ననుచున్నాడు. నేను వద్దనుచున్నాను 'ఓయి ! సుదామ ! ఇల్లు అలుకగానే పండుగ కాదు ముందు ఏ రాజాస్థానిలోనో కుదురుకొనుము. అప్పుడు మాపిల్ల నిచ్చెదము' అనుచున్నాను" అనును సుదాముడు నవ్వును "శ్రీకృష్ణ ! నాకు మరియొకరి అస్థాని యేలనయ్యా ! నీవో దాతవు. జగన్నాథుడవు. నేను నిన్ను నే కొలిచెదను" అనును. వామాక్షికి వారి మాటలు తెలియును. తెలి యవును. ఆమెయు నవ్వును. శ్రీకృష్ణుని "అన్నా" అనును. అంతలో సిగ్గుపడును. తక్కినవారు నవ్వుదురు. ఆమె పారిపోవును. శ్రీకృష్ణదేవు డనును :

"సుదామ ! వామాక్షి నిన్ను ప్రేమించుచున్న దయ్యా ! పసిదానికి ఆ ప్రేమ యేమో తెలియుట లేదు."

"శ్రీకృష్ణ ! దానికి ఒక్కటి తెలియును."


"ఏమిటి !"

"నీవు అన్నవని తెలియును."

అని అతడు ఆలోచనాధీను డగును. శ్రీకృష్ణ దేవుడును ఆలోచనాధీను డగును. మరల సుదాము డిట్లనును : "శ్రీకృష్ణ ! నే నేమియైన యేమి ! అది నిన్ను నమ్మినది. అందుకే నేను దానిని పెండ్లి యాడెదను."

ఇట్లు సాందీపని ఆశ్రమములో శ్రీకృష్ణ బలరాముల జీవితము నిత్యత్వప్తముగా కొనసాగి పోవుచుండెను. సాందీపని వారికి వేదములను చెప్పెను. ఇతిహాస పురాణములను చెప్పెను. శబ్దశాస్త్రమును చెప్పెను. గణితశాస్త్రమును చెప్పెను. ఆధిదైవికములగు ఉత్పాతముల విషయములను తెల్పు దైవ విద్యలను బోధించెను. నిధిని అనుశాసించెను వాకో వాక్య మును పఠింపజేసెను ఏకాయన శాస్త్రములో శిక్షించెను. దేవ విద్యలను నుపదేశించెను. భూత విద్యను, క్షత్ర విద్యను, నక్షత్ర విద్యను, సర్ప దేవ జన విద్యలను ఇచ్చెను. శుద్ధ భావానువృత్తిగా సర్వ వేదములను, సాంగముగా నుపనిషత్తులను ఉప దేశించెను. ఉపనిషత్తులలో బహు విద్యలున్నవి. అందున గల బ్రహ్మ విద్యలను, కామ్య విద్యలను సాందీపని వారికి ఎగుకవరచెను బ్రహ్మవిద్యలు ఉపనిషత్తులలో ముప్పదిరెండు దాక గలవు ఈశా వాస్య విద్య, నాచికేత విద్య, అంగుష్ఠప్రమిత విద్య, సత్యకామవిద్య, అక్షరపరవిద్య, ఆనందమయ విద్య, పురుషవిద్య, సద్విద్య, అంతరాదిత్యవిద్య, ఆకాశవిద్య, ప్రాణవిద్య, పరంజ్యోతివిద్య, శాండిల్యవిద్య, ఉపకోసల విద్య, వైశ్వానరవిద్య, భూమవిద్య, దహరవిద్య,

(54 వ పేజీ చూడండి)



ఆంధ్ర ఆస్థానకవి శ్రీ కాశీ కృష్ణాచార్యులకు ఇటీవల విజయవాడ గాంధీనగరంలో స్వాగత సత్కారాలు జరిగాయి.

కాంగ్రెసు సంస్థకు శ్రీ కె. ఎల్. రావు గుణపాఠం: గ్రామోద్యోగులపట్ల ప్రభుత్వం సవతితల్లిప్రేమ

కౌండిన్య


విజయవాడ పార్లమెంటు సీటు విషయంలో కాంగ్రెసువారు కొంత గడ్డు పరిస్థితి ఎదుర్కొంటున్నట్లు కన్పిస్తోంది రాష్ట్ర ఎన్నికల సంఘం, రాజమండ్రి గుంటూరు, గుడివాడ, ఒంగోలు సీట్లకు ఇద్దరు, ముగ్గురి పేర్లనైనా సూచించగలిగింది కాని విజయవాడ విషయంలో ఆమాత్రం కూడా చేయలేదు ఈ సీటుకు ఎవరూ దరఖాస్తు పెట్టక కాదు ముగ్గురు, నలుగురు పెట్టారు అందులో ఒక మహిళామణి కూడా ఉన్నది అయినా అభ్యర్థి నిర్ణయం కాలేదంటే అందుకు ముఖ్య కారణం ఈ దరఖాస్తు పెట్టిన వారిలో ఎవరూ నచ్చకపోవడం అటుంచి, ఈ సీటుకు రాష్ట్ర కాంగ్రెసు నాయకులు కొందరు ఎవరో ఒకరిని మనస్సులో పెట్టుకుని ఆయనే అభ్యర్థి అని మూజువాణీగా నిర్ధారణ చేసుకోవడం

ఇట్లా మూజువాణీగా నిర్ధారణ అయిన వ్యక్తి కేంద్రం జల విద్యుత్ కమీషన్ సభ్యుడు, ప్రసిద్ధ ఇంజనీర్ శ్రీ కె ఎల్ రావు అని—కాంగ్రెసువారెవరూ చెప్పకపోయినా—కమ్యూనిస్టులు బయట పెట్టారు అంతటితో ఊరుకోక ఆయన తమ ప్రాపుకోసం ఎప్పుడో ఫిబ్రవరి నుంచే ప్రాధేయపడుతున్నారని లాలూచీగా సాగిన వ్యవహారాన్నంతా తప్పు కెక్కించారు రావుగారు ఇంకా ఉద్యోగంలో ఉండటంచేత, ఉద్యోగిగా ఉన్న వ్యక్తికి రాజకీయ పార్టీలతో సంబంధం నిషిద్ధం గనుక, కమ్యూనిస్టులు చెప్పేది అవును, కాదు అని చెప్పలేని ఇరకాటపు స్థితిలో పడ్డారు ఏమైనా కమ్యూనిస్టులు చెప్పేదాన్నిబట్టి చూస్తే, కొంతైనా నిజం లేకపోదని అనిపిస్తోంది

ఆదిలోనే హంసపాదు లన్నట్లు అభ్యర్థి అయ్యేది, కానిదీ తేలకముందే అల్లరిపాలయ్యారు రావుగారు చేసినది తప్పు కాదని ఎవరూ సమర్థించలేరు ఒక పార్టీ అభ్యర్థిగా ఉండదలచి ఆ పార్టీకి బద్ధ విరోధియైన మరోపార్టీ సహాయాన్నర్థించడం సామాన్య ప్రజ సహిస్తే సహించవచ్చునేమో గాని, కాంగ్రెస్ అభిమానులు మాత్రం సహించజాలరు ఆయన ఎందుకు ఇలా చేశారు ? విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గంలో కమ్యూనిస్టులకు తగినంత బలం ఉన్నదని 1957 ఎన్నికలలో ప్రజాస్వామ్య పక్షాలన్నీ ఏకమై ఒక మాజీ కమ్యూనిస్టును అభ్యర్థిగా నిలబెట్టినా 2 వేల వోట్ల మెజారిటీ కన్నా ఎక్కువ రాలేదని అందువల్ల కమ్యూనిస్టులను కట్టుకుంటే గాని లాభం ఉండదని ఆయన అభిప్రాయపడి ఉంటారు తను ఏ పార్టీ తరఫున నిలబడదలచారో ఆ పార్టీ ఆశయాలు క్రమశిక్షణ కన్నా ఏదోవిధంగా గెలుపే ప్రధానమని ఎంచారు ఇందులో వింతేమీ లేదు ఏనాడూ పార్టీతో సంబంధం ఉన్న వ్యక్తి గానీ పార్టీ ద్వారా పైకి వచ్చినవాడు కాని కావడంచేత క్రమశిక్షణ పాటించలేదని ఆయనను నిందించి ప్రయోజనం లేదు నిందించాల్సింది కాంగ్రెస్‌వారిని

రాజకీయాలతో, పార్టీలతో ప్రమేయం లేకుండా, రిటైరయ్యేదాకా ఉద్యోగాలలో ఉండి, అనంతరం వ్యాపకం కోసం వెదుక్కునేవారిని ఆహ్వానించి పార్టీ అభ్యర్థులుగా సరాసరి శాసన సభలకు, లేదా పార్లమెంటుకు పంపడం ఎంతవరకు సమంజసం? ప్రతిభాశాలురు అనుభవజ్ఞులు కాంగ్రెసుకు అక్కరలేదని అనడంలేదు కాని కొన్నాళ్లపాటైనా పార్టీతో ఉండి, పార్టీతో సన్నిహిత సంబంధం పెంపొందించుకొని వారిని, పార్టీ సిద్ధాంతాలను, క్రమశిక్షణను ఆకళింపు చేసుకొన్న వారిని, ఇంకా ఉద్యోగాలలో ఉంటున్నవారిని అభ్యర్థులుగా వరించవలసిన కక్కుర్తి పరిస్థితి ఏం వచ్చిందన్నదే ప్రశ్న ఇటువంటివారిని ప్రతినిధులుగా ఎన్నుకున్నా ప్రభుత్వంలో నియమించినా వారు పార్టీ నియమాలనే చట్రంలో ఇముడలేక బయటికి పోవడం కద్దు చిరకాలంగా పార్టీని నమ్ముకుని ఉన్నవారికి, అకస్మాత్తుగా ఇలా పదవులలోకి వచ్చిన వారికి సరిపడకపోవడం కూడా సహజం ఇందుకు శ్రీ చింతామణి దేశముఖ్ ఉదా

(59 వ పేజీ చూడండి)



డువోడినం

(గతసంచిక తరువాయి)

లివరు శరీరంలోవున్న గ్రంథులన్నిటిలో పెద్దది లివరు అరటిపువ్వురంగు కలది దీనినిచుట్టి గుత్తమైన రవికలాగా, ఒక నిగనిగలాడే పొర వున్నది లివరు పైభాగం గచ్చకాయలాగా నునుపుగా వుండక గరుకుగా వుంటుంది అనేక తొనలుచేరి నారింజ పండు అయినట్లే అనేక భాగములుచేరి లివరు అవుతుంది ఒక్కొక్క భాగంలోనుంచి ఒక్కొక్క పిల్లనాళం ప్రారంభమై అక్కడ తయారయిన పసరును బయటికి తీసుకుపోతవి ఈ పిల్ల నాళములన్నీచేరి ఒక తల్లినాళం తయారవుతుంది లివరులో తయారయిన పసరంతా తయారు కాంగానే డువోడినంలోకిపోదు అక్కడ జీర్ణ కార్యం పడుస్తున్నప్పుడే అదిపోతుంది అంతవరకు తయారయిన పసరు లివరుక్రిందివైపునవున్న ఒక తిత్తిలో నిలవ వుంటుంది ఈ తిత్తినే 'గాల్‌బ్లాడరు' అంటారు ఇది అత్తిపండు ఆకారం కలది కుడి వైపున ఆఖరి ప్రక్క ఎముక మధ్యభాగంక్రింద యీ తిత్తి వుంటుంది ఇది వాచినప్పుడు అక్కడ ఒత్తిడి తగిలినా, వేలుపెట్టి నొక్కినా నెప్పి కలుగుతుంది లివరు బరువు శరీరం బరువు అంతటిలో లోనూ 50 వ పాలుగా వుంటుంది చేతితో పట్టుకుని చూస్తే, హల్వాలాగా ఇది మృదువుగా వుంటుంది లివరు క్రిందివైపున ఒక లోతయిన గాడి, లివరును కుడి ఎడమ భాగములుగా విభజిస్తుంది ఈ గాడిలోనుంచే పసరునాళం బయటికి వస్తుంది. చిన్న ప్రేగులోనుండి ఆహారితములయి ఆహార పదార్థములను సేకరించితెచ్చే పోర్టల్ వెయిన్ అనే రక్తనాళము, లివరుకు పోయే ఆర్టరీ ఈ గాడిలోనుంచే లివరు శరీరంలోకి ప్రవేశిస్తవి ఈ నాళములు మూడు కలిసిపోతూ, కలిసి విడిపడుతూ లివరులో ప్రతిభాగంలోకి పోతవి దీనిని పోర్టల్ సిస్టం అంటారు ఆ విషయంతరవాత వర్ణిస్తాను.

ఈవిధంగా డువోడినంలో ప్రవేశించిన అర్ధ జీర్ణాహారం పసరుతో కలిసిన, పేంక్రియస్ గ్రంధి రస ప్రభావానికి గురిఅయి అనేక రసాయనిక విక్రియలు చెందుతోంది ఆ వివరములు వచ్చేవారం వర్ణిస్తాను.

డువోడినంలో మ్యూకస్ మెంబ్రేనులోవున్న గ్రంధులు, మ్యూకస్ అనే పదార్థమును తయారు చేస్తున్నవి జఠరాశయంలోవున్న మ్యూకస్ పొరలాగే, డువోడినంలోవున్న మ్యూకస్‌పొర, నునుపుగా వుండక, ముడతలు ముడతలుగా వుంటుంది ఈవిధంగా డువోడినం లోపలి ప్రక్క వైశాల్యం అధికమవుతుంది

డువోడినంలో జరిగే జీర్ణమంతా ప్రధానంగా పేంక్రియస్ రసంవల్లనే జరుగుతోంది పేంక్రియస్ రసం, పసరు కలవకముందు కోడిగుడ్డు సొనలాగా తెల్లగా నిర్మలంగా, చిక్కగా వుంటుంది అది క్షార గుణంకలది (Alkaline) ఈ క్షారగుణం అందులో సోడియం బైకార్బనేటు అనే లవణం అధికంగా వున్నందున ఏర్పడుతున్నది కొద్దిగాసోడియంక్లోరైడ్ (మనం ఆహారంలోతీసుకునేఉప్పు) కూడా వుంటుంది ఇవిగాక "ట్రిప్సిన్" (Tripsin) లైపేజ (Lypase) 'ఎమైలేజ"(Amylase)అనే ఎంజయిములుకూడా పేంక్రియస్ రసములో వుంటవి

మనం ఏదయినా ఘుమఘుమలాడే ఆహారపదార్థం చూడంగానే నోటిలో ఉమ్మినీరు ఊరుతుంది ఈపని చక్షురింద్రియం ద్వారా మెదడుకుపోయే వార్తలవల్ల లాలాజల గ్రంధులకు పోయేనరములు ఉద్రిక్తములై జరుగుతున్నది పేంక్రియస్ గ్రంధి ఆహారదర్శనంతోనో, ఆఘ్రాణంవల్లనో తన రసములను డువోడినంలోకి పంపదు రసాయనికంగా ఆమ్ల గుణంవున్న అర్ధ జీర్ణ ఆహారం డువోడినంలో ప్రవేశించగానే, డువోడినములో మ్యూకస్ పొర 'సెక్రిటెడ్' అనే ఎంజయమును విరివిగా స్యందిస్తుంది ఈ సెక్రిటెడ్ రక్త నాళముల ద్వారా పేంక్రియస్‌కు పోయి, దీనిని వుద్రిక్తంచేసి విరివిగా రసమును స్యందింపజేస్తుంది సెక్రిటెడ్ ప్రభావంవల్ల పేంక్రియస్ రసంలో సోడియం బైకార్బనేట్ అనే క్షార గుణంకల రసాయనిక పదార్థంకూడా అధికమౌతుంది ఈ పదార్థం జఠరాశయంనుంచి వచ్చిన ఆహార పదార్థముయొక్క ఆమ్ల గుణమును పూర్తిగా మార్చివేస్తుంది ఆమ్లగుణం పూర్తిగా మారిన తరవాతగాని డువోడినంలో జీర్ణం ప్రారంభంకాదు. ఈ పరస్పర విరుద్ధములయిన రసాయనిక స్వభావముకల రసములు ఎందుకవసరమయినవిఅన్న విషయంపై చాలా అభిప్రాయములున్నవి అందులో ముఖ్యమయినది ఆహారంలో పచన సమయంలో నశించని క్రిములేవయినాఉంటే హైడ్రోక్లోరిక్ ద్రావకంవల్ల నశించిపోతవనే వాదం ఒకటి


పేంక్రియస్ రసంలో మూడు రకములయిన ఎంజయములు వున్నవని యిదివరకే తెలుసుకున్నాము. కాని ఈ ఎంజయిములన్నీ ఒకే పరిమాణంలో సమానంగా ఉత్పత్తికావు తిన్న ఆహారంలో ప్రోటీనులు అధికంగావుంటె ట్రిప్సిన్ అధికంగా ఉత్పత్తి అవుతుంది తైలపదర్థం అధికంగావుంటే లైపేజ అధికంగా ఉత్పత్తి అవుతోంది శర్కరాద్రవ్యంవుంటే ఎమైలేజ అధకంగా వుత్పత్తి అవుతుంది మానవుల ఆహారం ఎప్పుడూ ఒకే రకంగా వుండదు నివాస ప్రదేశం మారినా, ఋతువుమారినా, ఆహార విధానం మారినా, ఆహార స్వభావం మారిపోతుంది యోగులు అంతకుముందు అలవాటులేని ఆకులు, అలములు, కందమూలములుతిని బ్రతకడానికి యీ విషయం చాలా సహకరిస్తుంది తినే ఆహారమునుబట్టి జఠర రసం రసాయనిక స్వభావం మారుతున్నట్లుగా ఏ సాక్ష్యమూ కనుపించడంలేదు

తీసుకున్న ఆహారాన్నిబట్టికాక, అనేక మానసిక స్థితులలో జఠర రసం ఉత్పత్తి హెచ్చడం తగ్గడం జరుగుతుంది పేంక్రియస్ రసం అలా హెచ్చు తగ్గులు పొందదు. డువోడినంలోకి వచ్చిన ఆహారం పరిమాణాన్నిబట్టి రసాయనిక స్వభావాన్నిబట్టి అందులోవున్న ఎంజయముల పరిమాణం మారుతుంది. మానసిక కారణములవల్ల జఠరాశయం తరచు రోగగ్రస్తమవుతుంది ఆ విషయం తరవాత వివరిస్తాను. ఏయేనరముల సహాయంతో పేంక్రియస్ తన స్యందనముల రసాయనిక స్వభావమును మార్చుకుంటుందో యింకా శాస్త్రజ్ఞులు తెలుసుకోలేదు కాని కాలానుగుణ్యంగా ఆహార విధానాలను మార్చుకోవలసినప్పుడు "మాకు అది పడదు; ఇది పడదు; అదివేడి, యిది చలవ" అంటూ, దొరకని వస్తువులను నల్లమార్కెట్టులో కొని నిష్ప్రయోజనమయిన ధనవ్యయం చేసేవారు యిది గమనించాలి ఇంద్రియాత్మకమయిన అనుభూతితో ప్రకోపితమయిన మెదడు, దానిని ఆశ్రయించివున్న ప్రజ్ఞ, బుద్ధి ప్రభావములవల్ల శరీరములో నరములు ఉద్రిక్తములై ఆయా గ్రంథులను ఉత్తేజింపజేస్తున్నదన్నమాటనిర్వివాదం ఈనాడు తెలియకపోయిన పేంక్రియస్ రసాయనిక స్వభావాన్ని డువోడినంలో ప్రవేశించే ఆహారాన్నిబట్టి మార్పుచేసే కేంద్రమూ, నరమూ ఏదో శాస్త్రజ్ఞులు తెలుసుకోక తప్పదు జీవి ఒక రకమయిన ఆహారానికి దాసుడయినంతగా ఇంకే విషయానికీ దాసుడుకాడు బుద్ధిబలంతో, యోగ సాధనతో యోగిపుంగవులు ఇతరులు తినలేనివి తిని, హరించుకుని జీవించగలశక్తి 'పేంక్రియస్'ను శాసించగల శక్తినుంచే వస్తున్నదని తోస్తుంది జఠరాశయం పూర్తిగా తీసివేసి, పేగును యీసాఫెగస్‌తో అతుకుపెట్టి కుట్టితే, జీర్ణక్రమం ఏమీ లోటు పడదు కాని పేంక్రియస్ తీసివేస్తే జీవితం సాగదు పేంక్రియస్‌కుపోయే నరములు సింపథెటిక్ మార్గం

(59-వ పేజీ చూడండి)

ఉడుపుల్రావు


అబలటే!
అబల !??
ఈమగాళ్ళు ఎప్పుడూ ఇంతే అబలలంకదా ఈగొడుగు మనకివ్వకూడదూ? ఎంతస్వార్థమో ఈరావుగారికి.
ఓ తప్పకుండా తీసుకోండి
ఉండుండండి, ఇప్పుడే వస్తా— ఈగొడుక్కి చిన్న మరామ్మత్తుంది
గొడుగు నిండా నీళ్ళు పోసి
మళ్ళీ ఆ అమ్మాయిదగ్గరకు వచ్చి
ఇదిగోనండి గొడుగు పాపం చాలా ఆలస్యంచేశాననుకుంటా?
ఫరవాలేదండీ


కంఠహారాలు
బొమ్మలు:దేవిక

మందరపు లలిత

కంఠహారాలు

స్త్రీకి కంఠసీమను చక్కని హారాలు అలంకరించపోతే చెప్పలేని వెలితిగా వుంటుంది. ఎన్ని నగలున్నైనా మెడ ఓపిగ్గా మోయగలదు

పూర్వం తెలుగు వనిత, కంఠానికి కంటె వలంక రించుకునేది. విశాలంగా, గుండ్రంగా, వక్షోభాగంపై వ్రేలాడే కంటె నిండుగా కంటికానుతుంది పచ్చెడ, జిగినీ గొలుసులు ఆనాటి మగువకు ప్రియమైన ఆభరణాలు వెడల్పాటి పచ్చెడ మిసమిసలాడుతూ కంఠాన్ని వందులేకుండా గట్టిగా వాక్కపట్టు కుంటుంది గజ్జలపచ్చెడ గజ్జెలతో శోభాయ మానంగా వుంటుంది. జిగినీగొలుసు భామినికి సొగసు చేకూరుస్తుంది జిగినీలోని ఎర్రరాళ్ళు, క్రింద వ్రేలాడే ముత్యాలు కంటిని జిగేలుమని పిస్తాయి. అయినా కాలం మారటంతో వాటికీ కాలం తీరిపోయింది

వీటన్నింటికన్నా, ఆనాటికాంతకు కాసులపేరంటే ఆశ డబ్బున్నవారే కాసులపేరు మెళ్ళోవేసేవారు కాసుమీద కాసుపేర్చి హారం చేయటానికి తక్కువ కాసులు పట్టవు గట్టిపేరు వేయించుకోలేనివారు కొన్నింటినే దూర దూరంగా హారంలా గుచ్చి మెళ్ళో వేసుకుంటారు జపాన్ విసనికర్ర విప్పితే ఎంత అందంగా వుంటుందో, నాజూగ్గా వరిగే కట్ల కాసులపేరూ అంత అందంగానే వుంటుంది కాని అంతా దాన్ని మోటు అంటూ చాటున పెట్టారు

పొడుగ్గా వ్రేలాడే లాంగ్ చైను అవాడు ఫాష నుగా వుండేది

సన్నగా, నాజూగ్గా వుండే గొలుసులంటే నేటి వనితలకు వల్లమాలిన అభిమానం. ముఖ్యంగా ఎక్కువమంది ఒంటిపేట గొలుసునే వేసుకుం టారు. ఆ గొలుసు మధ్యలో డాలరు వేయించుకుని పొట్టిగా తగిలించుకునేవారు కొంతమంది ఈ గొలుసు మీదకు వేసుకుంటేనేగాని డాలరు కనిపించదు అందుకని ఈరకం గొలుసుల్ని పొడవైన వేసు కోవటమే మంచిది.

కొన్ని గొలుసులకు ఆకారాన్నిబట్టి పేర్లు వుంటాయి. సైకిల్‌చైను, అటుకులహారం, కాశీ గుళ్ళహారం మొదలైనవి ఏరకంగా వుంటాయో వాటిపేర్లే చెప్తాయి ఈ గొలుసులు మన యిష్టాను సారం ఎన్ని పేటలైనా చేయించుకోవచ్చు

గొలుసుల్లో ముఖ్యంగా చెప్పుకోదగ్గవి చంద్ర హారాలు గుండ్రటి రింగులు ఒకటి నిలువుగా మరొ కటి అడ్డంగాదూర్చి తయారుచేసే ఈ హారం తళుకు బెళుకులీనుతూ తీరుగా వుంటుంది కొన్ని చంద్ర హారాల్లో రింగులు పెద్దవివుంటే, మరికొన్నింటిలో చిన్నగా, నాజూగ్గా వుంటాయి రింగులను కూడా రెండు, మూడు రకాలుగా వేస్తారు చంద్రహారాలు సాధారణంగా రెండు, మూడు పేటలు వుంటాయి. వాటిని మధ్యలో బిళ్ళవేసి అతుకుతారు ఆ బిళ్ళ మీద సరస్వతి, లక్ష్మిలాంటి బొమ్మలుకాని మా మూలు డిజైన్లుగాని చెక్కుతారు రాళ్ళమీద మోజున్నవారు ఆ బిళ్ళమీద రాళ్ళు తాపడం వేయించు కుంటారు.

ఈవాడు కూడా లాంగ్ చైన్లు వేసుకునే స్త్రీలు లేకపోలేదు ఆ గొలుసునే రెండు పేట లుగా మార్చుకుని ఒకటి పొట్టిగా, మరొకటి పొడుగ్గా వేసుకునేవారూ వున్నారు.

ముత్యాల గొలుసులు తెల్లగా ప్రకాశిస్తుం టాయి. పగడాలదండ అందంగా వుంటుంది. అది గాక పగడంపోంటికి మంచిదంటారు శంఖంలాంటి మెడకు పాలరాయిలాంటి తెల్లని శంఖాల తాపడం అందమిస్తుంది శంఖంమీదా, క్రిందనా బంగారం మెరుస్తూ, అందానికి మెరుగులుదిద్దుతుంది గోవ ర్ధన గొలుసు మనోహరంగా వుంటుంది. గోవర్ధన బిళ్ళలు వింత కాంతులతో కళ్ళకు విందులు చేస్తాయి రంగు రంగుల దశావతారాల బిళ్ళల హారం మనస్సును మురిపిస్తుంది. వీటన్నింటినీ మన శక్తికొద్దీ, అభిరుచికొద్దీ ఒక పేటగాని అంతకన్నా ఎక్కువగాకాని చేయించుకోవచ్చు

చిన్న పిల్లలకు మెళ్ళో పులిగోరుపతకం వేస్తుం టారు ఆ పతకంలోనూ రెండు రకాలున్నాయి. ఒకదాన్లో రెండు గోరులు వేసి చేస్తే మరొకదానిలో ఒకటే వాడుతారు ఈఒంటిగోరుపతకం వేసు కోవటం ఇటీవల మగవాళ్ళు కొంతమంది ఫాషనుగా తలపోస్తున్నారు

మిగతా గొలుసుల్లో బంగారపుగొట్టాలు, బంగా రపు బిళ్ళలు అతికి రకరకాల డిజైన్లతో నగిషీలు చెక్కుతారు. గొలుసుల అందం మగువలందరికీ తెలుసు

కానీ, గొలుసులకన్నా అధికంగా వారు వాంఛించేది నెక్లెసులు. కేవలం బంగారంతో చేసే నెక్లెసులు కొన్ని బంగారంతోపాటు రాళ్ళను పొదిగే నెక్లె సులు మరికొన్ని

కేవలం బంగారంతోచేసే నెక్లెసుల్లో మామిడి పిందెల నెక్లెసు చెప్పుకోదగ్గది. కొద్ది బంగారం చేయించుకోవాలంటే మామిడిపిందెల వెనకవేపు గుల్లగా చేయించుకోవచ్చు కావాలనుకున్నవాళ్ళు మధ్యలో రాళ్ళతో డాలర్లు వేయించుకుంటున్నారు సన్నజాజుల నెక్లెసు సూదిగా మొనలు తేలుతూ సొగసుగా వుంటుంది సన్నజాజుల నాజూకు, సువాస నను జ్ఞప్తికి తెస్తుంది గుండ్రటి దిప్పలను అతికే నెక్లెసును కూడా మహిళలు మహా ఆద రిస్తారు (ఆ నెక్లెసు కేంపేరోగాని ఆక్క నిబ్బరేకుల నెక్లెసు' అంటూ నామకరణం చేసింది!)

చిన్న చిన్న బంగారపు దిమ్మలతో ఉత్తర హిందూస్తానీవాళ్ళు పెట్టుకునే వెడల్పాటి నెక్లె సులు ఇటీవల ఎంతో ఫాషనుగా వున్నాయి.

కాసులపేరు మోటుగా మోయలేనట్టుగాతోచి, చిన్న సైజులో బంగారంతో నకిలీపేర్లు చేయించు కుని మోజు తీర్చుకుంటున్నారు అవి అందంగానూ వుంటాయి. అందుబాటులోనూ వుంటాయి ఆకులు పువ్వులు మొదలైన డిజైన్లతో రక రకాల నెక్లె సులు వస్తున్నాయి ప్రతిది ప్రత్యేక అందచందా లతో ఆకర్షిస్తుంది.

పేరి రాళ్ళతో, ముత్యాలతో కూడా వేర్వేరు డిజైన్లతో నెక్లెసులు చేస్తారు రాళ్ళ నెక్లెసులు వుంటాయి. రాళ్ళు ధగ ధగలాడుతూ నగకు, పెట్టు కునే లలనకు శోభ తెచ్చిపెడతాయి ఈ నెక్లెసు లన్నింటికీ మధ్యలో చక్కని పతకం వేస్తారు

నెక్లెసులు వదులుగా వుండకూడదు మెడకు కొద్దిగా దిగువన కనపడుతూ వుండాలి అయితే ఇవి రోజూ వాడుకచేస్తే మెరుపు తగ్గుతాయి

ఈ ఆభరణాలకు కన్యలు, వివాహితలు అనే విచక్షణలేదు కాని వివాహితలు ప్రత్యేకంగా ధరించ వలసినవి కొన్నివున్నాయి పెళ్ళినాడు మెళ్ళో కట్టించు కున్న తాళిబొట్లు వివాహితకు అలంకారమేగాక ఆనందదాయకం కూడా పెళ్ళినాటి సూత్రాలను, అలానే వుంచుకునేవారు కొందరైతే వాటిస్థానే నగి షీలు చెక్కిన సూత్రాలను అలానే అమర్చుకునేవారు మరికొందరు. సాధారణంగా ఇవి గుండ్రని రూపు తోనేవున్నా, కొన్ని రావాకు మొదలైన ఆకృతుల్లో కూడా వుంటాయి. ఇవి కొంతమంది మెళ్ళో మరీ పెద్దవి, మరీ కొంతమంది మెళ్ళో మరీ చిన్నవికూడా కనిపిస్తూ వుంటాయి

పెళ్ళినాటి పసుపుతాడు కొన్నిరోజులు పోయాక బంగారపు నానుపేటగానో, నులకతాడుగానో అవత రిస్తుంది ఇవిగాక మామూలు గొలుసులకు మంగళ సూత్రాలు తగిలించేవారు కూడా వున్నారు

వివాహితలు నల్లపూసలు ధరించటం ఆచారం. మొదట్లో తాడుతో గుచ్చుకుని తగిలించుకున్నా, తర్వాత వాటిని బంగారంతో చుట్టించుకుంటారు. నల్లపూసల్లోనూ, ఎన్నో రకాలుంటాయి కొన్ని గుండ్రంగా, కొన్ని పలకలుగా, మరికొన్ని చాలా చిన్న విగా వుంటాయి ఈమధ్య చిన్ననల్లపూసలు చుట్టించు కోవటం ఫాషనుగావుంది నల్లపూసల గొలుసు మధ్యలో పిల్ల సూత్రాలు వేయించుకుని అవి కని పించేట్టు పొట్టిగా తగిలించుకుంటున్నారు నిజా నికి ఇది ఎంతో బావుంటున్నది

నల్లపూసలు అవివాహితలు కూడా ధరిస్తానే వున్నారు. వారి అభిరుచిని ఆచారం పేరుతో అణగ ద్రొక్కటమూ ధర్మంకాదు

ఇకపోతే బజార్లలో లెక్కలేనన్ని ఫ్యాన్సీ హారాలు నకిలీ ముత్యాలతో ఒంటిపేటహారాలు, పచ్చెడ లాంటి వెడల్పాటి హారాలు, బంగారు నగల్లో ఏ రకాలు చూస్తామో అవన్నీ ఇక్కడ నకిలీ రూపంలో ప్రత్యక్షమవుతాయి నిజం చెప్పాలంటే మనం కనీ వినీ ఎరుగని క్రొత్త రకాలు కూడా నకిలీ హారాల్లో దర్శనమిస్తాయి జాగ్రత్తగా వాడుకుంటే అవి బాగానే వుంటాయి కాకపోతే పెట్టిన డబ్బు తిరిగి రాదు కాబట్టి కొంతమంది నకిలీ హారాలను పనికిరాని విగా త్రోసివేస్తారు ఏమైనప్పటికీ బంగారంజోలికి వెళ్ళలేనివారికి ఇవే కల్పతరువు ★

వివశువు



['వివశువు' మొదటిభాగం పోయినవారం ప్రచురించాము. శ్రీ ఆదివిష్ణు వ్రాసిన రెండవ భాగము ఈ సంచికలో ప్రచురిస్తున్నాము.]

"చాలా థాంక్సండీ. రూందొరక్క యిన్నాళ్ళూ నానా యిబ్బందీ పడ్డాను. కలిసిన మరుక్షణంలోనే ప్రసాదం బెజవాడ పరుగెత్తాడు. వాడు మినహా యీ మహాపట్నంలో నాకెవరూ తెలిస్వావరు. రెండు రోజుల క్రితం మీరెవ్వరో, నె నెవర్నో—అలాంటి మీరు యీ మాత్రం సాయం చెయ్యకపోతే చాలా యిబ్బంది పడి పొయేవాడ్ని." పెట్టే బేడాతో రూంలోకి అడుగు పెట్టిన మధుమూర్తి సరస్వతితో అన్నాడు.

ఆమె నవ్వేసింది ! ఆరడుగుల మధుమూర్తి నిలువునా నీళ్ళు కారి పోయాడు.

"నే చేసిన ఈ అల్పసాయానికి తెగపొగిడి పారేస్తున్నారు. తోటి మనిషి కింత సాయపడ్డం మన కర్తవ్యం కదా ! ఏవంటారు ...."

మధు మూర్తి ఏమీ అనలేదు గుడ్లప్పగించి చూట్టం మినహా.

"ఇంటావిడ చాలా మంచి మనిషి ! పేరుకు తగ్గట్టు అన్నపూర్ణ నిజంగా. అన్నింటికీ చేదోడు వాదోడుగా వుంటుంది. మన కేది కావలిస్తే అది క్షణాల్లో అమర్చి పెడుతుంది." మౌనాన్ని దూరంగా నెట్టి అన్నది సరస్వతి.

"మీరు చెప్పారని కాదుగాని — ఇక్కడి వాతావరణం నన్ను బాగా ఆకర్షించింది. ఇంత మంచిమనుషుల మధ్య చోటు చేసుకోవడం నిజంగా నా అదృష్టం." అతను తెచ్చిన సామానులు సర్దుతూ అన్నాడు.

మళ్ళీ నవ్వింది సరస్వతి. ఉలిక్కి పడ్డాడు మధుమూర్తి.

"మీకు నవ్వటం చేతనౌనే."

"మీ పొగడ్తలు వింటూంటే — "

"ఇదేమిటండీ! ఉన్న మాటంటే పొగడ్తంటారు. నన్ను బెదరగొట్టేస్తున్నారే ! నిజం ఆలోచించండి .... ఆ ప్రసాదం నన్నిలా వదిలేసి బెజవాడ పరుగెత్తాడుకదా .... నన్నెవరు ఆదరిస్తారని వాడి ఉద్దేశ్యం ? "

"అల్లాగాండి. హైదరాబాద్‌లో వున్నవాళ్ళు మనుషులే సుమాండి."

"ఉత్త మనుషులే కాదు — మంచి మనుషులనండి. బావుంటుంది."

"సర్లెండి. మీకెలా తోస్తే అలా అనుకోండి. బాత్‌రూమ్ అదిగో ఆపక్కనే వుంది. స్నానం చేసిరండి. ఈలోగా కాఫీ కాస్తాను. తర్వాగా తెమలండి మరి."

సరస్వతి గబగబా మాటాడేసింది. మౌనంగా వున్న మధుమూర్తిని చూచి నవ్వుకుంటూ తన వాటాలోకి వెళ్ళిపోయింది.

మధుమూర్తి స్నానం ముగించుకు వచ్చాడు. సరస్వతి కాఫీ తీసు కొచ్చింది. కాఫీ తీసుకున్నాడు.

(43–వ పేజీ చూడండి)

(స్వప్నము తరువాయి)

ఇంతసేపు అంతఃపురంలోని రాజభటులు హంస తూలికాతల్పం చుట్టూ మౌనంగా నిలబడి కాచుకొని ఉన్నారు. రాజు కదలకుండ నిదురపోతున్నాడు.


రాజు నిద్రపోయి సరిగ్గా ఒక ఘడియ కావస్తోంది. దివాకరుడు పడమటి కొండను చేరాడు. అంతఃపురంలో కొద్ది కొద్దిగా చీకటి అవరిస్తోంది. అంతా నిశ్శబ్దంగా ఉంది. వృద్ధ వర్తకుడు కూర్చున్న చోటనే నిశ్చలంగా ఉన్నాడు. రాజులో ఉచ్ఛ్వాస నిశ్వాసాలన్నా ఉన్నవి వర్తకునిలో అది కూడా లేదు క్షణాలు గడిచిపోతున్నాయి. అలసటవల్ల రాజభటుల కళ్లలోకి నిదుర ప్రవేశించడం మొదలెట్టింది.

ఉన్నట్టుండి వేడి శూలం లాగ భటుల చెవులన్న పొడుస్తూ ఒక స్త్రీ అరుపు వినబడింది దిగ్భ్రమ చెంది భటులు రాజుదగ్గరకు పరుగెత్తారు. ఆ క్షణంలోనే రాజు కూడా బిగ్గరగా అరిచాడు. దెబ్బ తగిలిన పురుగులా వణుకుతూ, బాధతో శరీరాన్ని ముడుచుకొంటూ, అరుస్తూ పడకలోంచి లేచాడు. నిలబడలేక తూలుతూ శూన్యంలోకి చూశాడు. అతని ఒడలంతా స్వేద బిందువులతో నిండింది. భయంతో సేవకుల గుండెలు వేగంగా కొట్టుకున్నాయి.

పిచ్చివానిలా చూస్తున్న రాజు పసిపిల్లవానిలా ఏడవడం మొదలెట్టాడు. అతని దేహమంతా కంపించడం చూచి, చుట్టూ ఉన్నవాళ్ల కళ్లల్లోంచి నీళ్లు రాలాయి. కొంతసేపటికి ఏడుపు మానేసి దేనికో ప్రాధేయపడుతూన్నట్టు రాజు అందరివంక పరీక్షగా చూశాడు. భటులకు అతని కోరిక అవగాహన కాలేదు. రాజు ఉగ్రుడై తన పరిచారకుల నంతా కసిరి కొట్టాడు. వారిని వెళ్లిపొమ్మంటూ తన చేతిని విసిరేటప్పటికి, చేతులపైన ఆభరణాలు అతని కంట పడ్డాయి వెంటనే తన దేహంమీద ఉన్న నగలన్నిటినీ ఉద్రేకంతో ఊడబెరికి, చిందరవందరగా పారేస్తూంటే రత్నాలూ, ముత్యాలూ వడగండ్లలా నేలమీద పడి దొర్లాయి. దాంతో ఆగక ఆ ఆవేశంలో ఒంటిపైని వస్త్రాలను కూడా చించి పారేస్తూ, దేహంనుండి రక్తం కారుతూంటే మందిరం మధ్యలో నగ్నంగా నిలుచున్నాడు.

ఈ సమయంలో రాజు కంటికి నిశ్చలంగా కూర్చున్న వృద్ధవర్తకుడు కనిపించాడు. అతన్ని చూడగనే రాజు వికటంగా నవ్వి "వ్యాపారి ! నీ సొమ్ముకోసం కాచుకొని ఉన్నావా ? నీవు నాకు అమ్మిన స్వప్నం అయిపోయింది. ఇక నేనే నీకు బాకీ. నా రాజ్యాన్ని, నా సర్వస్వాన్ని నీకు ఇచ్చేస్తున్నాను. అయినమా నా బాకీ తీరదు. నీ విచ్చిన స్వప్నం అమూల్యమైనది ముల్లోకాల నిచ్చి కూడా ఇటువంటి స్వప్నాన్ని కొనలేము" అంటూ యజమానిని కోల్పోయిన శునకంలా విలపిస్తూ అక్కడ ఉండలేక మందిరం విడిచి వెళ్లిపోయాడు.

(38-వ పేజీ చూడండి)





వనితా వాణి

పుట్టింటి మమకారం

పుట్టింటివారికి ఏమీ లేనప్పటికి ఒక్కపూట అన్నా ఉండి రావాలని ఏ భారత స్త్రీకి వుండదు? మాకు తెలిసినవాళ్ళు ఒకరు వున్నారు. వాళ్ళ అబ్బాయి పెళ్ళిలో గలాటాలు జరిగినవని కోడలిని పుట్టింటికి పంపించకుండా వున్నారు. ఆమె యిప్పుడు ఐదు గురు పిల్లల తల్లి కూడా అయినది. ఆమె పుట్టింటి ముఖంచూచి సుమారు పది సంవత్సరాలు అయినది. ఆమె మనస్సు ఎలావుండునో ఆ భగవంతునికే ఎరుక! పోనీ ఉత్తరాలు అయిన వ్రాయవచ్చా అంటే అలా వ్రాయ డానికి వీలులేదు. ఆమె క్షేమ సమాచారాలు తెలిసి కొనుటకు అయినను పుట్టింటివాళ్ళు ఎవరు రాకూ డదు.

కె. అరుణాదేవి (బెంగుళూరు)

*   *   *

రచయిత్రి సహజంగా వనితలకు పుట్టింటి మీదఉండే మమకారానికన్న, మగవారిని ఎక్కువగా విమర్శించారు ఈ వ్యాసంలో.

కె. నిర్మలాదేవి (తుంగభద్రా డాం)

*   *   *

పుట్టింట మమక్కారమనేది ప్రతి స్త్రీకి సహజ లక్షణమే. పుట్టింట చిన్నప్పుడు యెన్ని కష్టాలు పడ్డా, తల్లి దండ్రులు, అన్న దమ్ములు, అక్క చెల్లెండ్ర చేత యెన్ని బాధలుపడ్డా, "నాభర్త, నా సంసారం" అనే కొత్త బాధ్యతలు కొన్ని యేర్పడ్డా, అత్తమామలు ఆడుబిడ్డలు పెట్టే కష్టాలు సహించి కూడా పుట్టింటవారిపై మమకారం అనేది స్త్రీకి ఎప్ప టికి నమసిపోదు. "పరస్పర అన్యోన్యత, అనురాగాల మధ్య ఇరుకుబాటల్లా ఇలాంటి చిన్న చిన్న విషయాలే ఎన్నటికీ మానని గాయాలుగా, మనస్సు మరుగువ అలవోకగా ఎప్పటికీ నిల్చిపోతవి" అన్నది ముమ్మా టికి నిజం.

బోయిన కనకదుర్గగారు వ్రాసిన వ్యాసం మగవారి మనస్తత్వాలలో మార్పు తెస్తుందని నా విశ్వాసం.

కె. పి. లక్ష్మి (హైదరాబాదు)

*   *   *

కనకదుర్గగారు వ్రాసిన 'పుట్టింటి మమకారం' అనే వ్యాసం చదివాను. నాకు బాగా నచ్చింది. ఈకాలంలో చదువుకున్న భర్తలే ఎక్కువ సాధిస్తూ ఉంటారు. స్త్రీలకు పుట్టింటిమీద మమ కారం సహజము.

ఆర్. స్నేహలతాదేశాయ్ (హైదరాబాదు)

*   *   *

బోయిన కనకదుర్గగారు వ్రాసిన "పుట్టింటి మమకారం" చాలా బాగుంది. వారు ఇకముందు కూడా ఇలాంటి వ్యాసాలే వ్రాస్తారని ఆశిస్తున్నాను. వారికి నా ధన్యవాదాలు.

కె. నిర్మలాదేవి (మానికొండ)

*   *   *

వ్యాసం చదువుతుంటె నేను చూచిన సంఘ టన గుర్తుకు వచ్చింది. ప్రతి స్త్రీకి కన్నవారిల్లు అంటే ఆశ వుండకపోదని గ్రహించి, ఈ వ్యాసం చది విన తర్వాతనైనా కొందరు మగవారు తమ అభి ప్రాయం మార్చుకొంటారని ఆశిస్తున్నాను. మనుష్యుల మనస్తత్వాలను మార్చగలిగే ఇటువంటి వ్యాసాలు యింకా వ్రాయాలని కోరుచున్నాను.

నాపున ధనలక్ష్మి (పాయకరావుపేట)

*   *   *

బోయిన కనకదుర్గగారు వ్రాసిన "పుట్టింటి మమకారం" వ్యాసం చదువుతుంటే మొన్న జరిగిన సంఘటన ఒకటి జ్ఞాపకం వస్తోంది మాకు తెలిసిన ఒకాయన వున్నాడు లెండి. ఒకసారి ఆయన బావ మరిదికి చాలా సీరియస్‌గా వున్నదని ఉత్తరం వచ్చింది. ఆయన ఆ విషయం చాలా నిర్లక్ష్యంగా తీసుకుని కనీసం ఆ సంగతి భార్యతో చెప్పనైనాలేదు. తరువాత రెండు రోజులకు ఆవిడ అమ్మగారి ఊళ్లోనేవుంటున్న దూరపు బంధువు ఒకాయనవచ్చి, తమ్ముడి గురించి చెప్పేదాకా ఆ విషయం ఆమెకు తెలియనేలేదు పాపం ఆవిడ అప్పటికే పుట్టింటికివెళ్ళి రెండు సంవత్సరాలు అయింది. భర్త రాగానే ఆమె ఎంతో దీనంగా ఏమండీ మా తమ్ముడికి చాలా ఎక్కువగా వుందిట, అమ్మా, నాన్న రమ్మని కబురు చేశారు. ఒక్కసారి చూసి వెంటనే వచ్చేస్తా పంపమని కాళ్ళా, వేళ్లా పడి ఎంతగానో ప్రాధేయపడింది కాని ఆయన గుండె వజ్రంకంటె కూడా గట్టిదిలావుంది. వెళ్ళ డానికి వీల్లేదని, ఆ వచ్చిన పెద్ద మనిషిని కూడా నానా మాటలూ అని పంపించాడు. పైగా భార్యతో ఏడుస్తావెందుకు అంతకీ కావాలంటే నే వెళ్లొస్తాలే అని ఎగతాళి చెయ్యడం మొదలు పెట్టాడు. ఇటు వంటివారందరికీ బుద్ధివచ్చేలావుంది ఈ వ్యాసం. ముఖ్యంగా రచయిత్రి చెప్పిన మాస్టరుగారి ఉదా హరణ బాగుంది.

శ్రీమతి అవసరాల లక్ష్మీరాజ్యం (బెంగుళూరు)

*   *   *

వ్యాసం చదువుతూ ముగింపుచూచి చాలా విస్మృహ చెందాను. కొందరు స్త్రీ పురుషుల కాఠి న్యం ఎంతో చక్కగా వర్ణించారు

వుద్దవోలుమనోహరం (గరివిడి)

*   *   *

చదువుతుంటే మా యింటిప్రక్క కుటుం బము జ్ఞాపకము వచ్చినది ఆయనకు ఎప్పుడు భార్య తరఫువారిని దూషించటమే. పైగా ఆయని తెలివి తక్కువవాడుకాదు. పెద్ద ఆఫీసరు ఆవిడ ఆయనకు ఎదురుచెప్పలేక తనలో తనే దుఃఖిస్తుంటుంది. స్త్రీకి సహజముగా పుట్టింటిపై మమకారముం టుంది అది గుర్తించని పెద్దమనుషులకు ఈ వ్యాసము జ్ఞానోదయం కలిగిస్తుంది.

గొల్లపూడి రాజేశ్వరి (తెనాలి)

సాధింపులు - బెదరింపులు

డి. విమలగారు చాల అనుభవంతో వ్రాసినట్లు న్నారు. ఆమె వివాహితులా? లేక అవివాహితులా? అన్నదే సమస్యగావుంది. ఏమైనా పరవాలేదు వ్యాసం చాల బాగుంది. నేటి సంఘంలో స్త్రీపురుషుల, జీవిత సమస్యను (బెదిరింపుల) గురించి చక్కగ విమర్శించి వ్రాశారు

శ్రీమతి సిహెచ్. తులసీబాయి (వింజమూరు)

*   *   *

సాధింపులు—బెదరింపులు అన్న వ్యాసం చది వాను. కొంతమంది స్త్రీలు భర్తలను సాధించి తమ కోర్కెలు తీర్చుకుంటారు. సాధింపు గుణం స్త్రీపురుషు లిరువురిలోను వుంటుంది. బెదిరిం పులద్వారా ఒకరికొకరు లోకువ అయిపోతారేగాని కోర్కెలు తీరవు. ఇది గుర్తించి స్త్రీ పురుషులు నడచుకుంటే మంచిది. మనం మంచితనంతో ఎదుటి వారిని లొంగదియ్యాలిగాని, సాధించి, బెదరించి ప్రయోజనంలేదు. చూచేవారికి లోకువగా వుంటుంది. భార్యల బెదరింపుకి లొంగిన పురుషులు, భర్తల సాధింపు బాధ పడుచున్న స్త్రీలు కూడ మనకు అక్క డక్కడ కనిపిస్తుంటారు.

శ్రీమతి పరిమి సీతాతిలకం (వాల్తేరు)

*   *   *

నిజముగా "బెదరింపులు" చాలామంది మంచి సాధించుటకంటే, చెడును సాధించుటకే ఉపయో గిస్తారు. సంఘములోనున్న పరిస్థితులను అందరికీ తెలియ జేశారు.

రాజమణి (కర్నూలు)

*   *   *

డి. విమలగారు వ్రాసిన సాధింపులు, బెదరింపులు అన్న వ్యాసం చదివాను ఇటువంటివారిని చాలమందిని చూశా. మా పక్కింటివారి అమ్మాయి ఇంట్లో వారందరిని కొద్ది తేడా వస్తే "నూతిలో పడి చస్తా ఎలుకలమందు తింటా" అని బెదిరిస్తూ వుంటుంది. ఈ వ్యాసం చదివిఅయినను సాధింపులు బెదిరింపులు వదులుతారని ఆసిస్తున్నా.

సత్యవాయి సూర్యప్రభ (దేవరపల్లి)

* * *

పై చదువులు వద్దన్న తలి తండ్రులతో స్కూల్ ఫైనల్ పాసయిన 18 యేళ్ళ బాలకుమారి మరొక సందర్భంలో "నా ఆశయాలకు సరిపోయిన ఫలానారావునిచ్చి పెళ్ళి చేస్తేనే పెళ్ళి చేసుకుంటా లేకపోతే యిలాగే కన్యగావుండి లెక్చరర్‌గా ఉద్యోగం చేసుకు బతుకుతా" అంటుంది ఒక్కగా నొక్క అమ్మాయి—ఇలా ఆడపిల్లలు బెదరిస్తేనే వాళ్ళకి కార్యసిద్ధి అవుతుంది.

కాని యిది మగవాళ్ళలో వీలుపడదు అందుకే బెదిరింపులు ఆడవారికే చెల్లాయి.

విమలగారు చివర్న బెదరింపులు అసమర్ధతను తెలియజేస్తాయి అని లన్నారు కాని అది అంత సమంజసంకాదేమో! సాధించవలసిన కార్యం అంత గొప్పదైతే బెదిరించైనా సాధించి తీరవలసిందే అని నా వుద్దేశ్యం.

రత్నం, (వాల్తేరు)

* * *

నేడు సమాజములో జరిగే విషయాన్ని చక్కగా వివరించారు నాకు తెలిసిన విషయము వ్రాస్తున్నాను ఒక అత్తగారు, కోడలు వున్నారు వారిద్దరికి ఒక్క నిముషంకూడ పడదు సాయంత్రము యింటికి భర్త వచ్చేసరికి "మీ అమ్మగారితో నేను పడలేను. మావాళ్ళయింటికి వెళ్ళిపోతాను" అనిభార్య, 'నీభార్యతో నేను వేగలేనురా నాయనా ఎక్కడికయినా పోతాను అని తల్లి" ఇద్దరు ఆయనను బెదిరించేవారు తల్లిని అనలేక, భార్యను అనలేక అతనే ఒకరోజు చెప్పకుండా వెళ్ళిపోయాడు. సాధింపులు—బెదరింపులు ప్రస్తుత లాభముగా కనిపించినా చివరకు నష్టపోయేది మనమే అన్న సంగతి ఈ వ్యాసం చదివిన తరువాత సోదరిమణులు గ్రహిస్తారని తలుస్తాను.

కె యల్. రమాబాయి (తాడేపల్లి)

* * *

విమలగారు తమ వ్యాసంలో 'సాధించటం అనే విద్యలో మగవారికి తగు ప్రావీణ్యం లేదటంటే అతిశయోక్తి కాదేమో' అని బహు ఉదారంగా సెలవిచ్చారు. అలాంటి మగవారిని వారు చూచివుండక పోవచ్చు! నిజానికి కొందరుపురుషులు సాధించటంలో స్త్రీలకేమాత్రం తీసిపోరుసరికదా, వారికా విద్యలో పాఠాలు నేర్పగల సమర్ధులు కూడాను. మా పొరుగింటాయన ఒకరు ఉండేవాడు. ఆయన పెద్ద చదువులు చదివి అదేదో ఆఫీసులో మంచి ఉద్యోగం చేస్తున్నాడు. ఆఫీసునుంచి ఇంటికి వచ్చింది లగాయతూ రాత్రి పొద్దుపోయేవరకు ఏదో వంకపెట్టుకుని భార్యను సాధిస్తూనే ఉంటాడు మీవాళ్ళు అమర్యాదలు చెయ్యలేదనీ, ఈ మర్యాదలు చెయ్యలేదనీ చెప్పుతూఉంటాడు. పాపమా ఇల్లాలు కుక్కిన పేనల్లే ఆసాధింపులన్నీ సహించి సంసారం నిర్వహించుకుంటోంది ఇలాంటి మగవారు ఇంకా ఎందరో కనిపిస్తారు. ఆ చెంబు అక్కడెందుకు పెట్టావనో, ఈ గుడ్డలు ఇక్కడెందుకు ఉంచావనో ఇలా ఉంటుంది. వీరి తంతు. వినీ విననట్టుగా వూరుకుంటే సరిపోతుందిగాని, లేకపోతే ఆ సంసారాలలో రగడేగా!

టి. మాణిక్యాంబ (సింగరాయకొండ)

* * *

రైలు ప్రయాణాలు

నిజంగా రైలులో, అందులో మెయిలులో సీటు దొరకడం ఉద్యోగం సంపాదించినంత ఆనందం కలుగుతుంది.

వే. బాలనాగి (వై. టి. చెర్వు)

* * *


ప్రభావతి వ్రాసిన 'రైలు ప్రయాణాలు అన్న శీర్షిక బాగున్నది. ఈ రోజుల్లో రైళ్లలో జరిగే విషయాలను విపులంగా విశదీకరించారు. అయితే స్త్రీల కంపార్టుమెంటులోని విషయాలనే రచించారు. అసలు స్త్రీల కంపార్టుమెంటు కంటె పురుషుల కంపార్టుమెంటులో ఇంకా అసభ్యంగా వుంటుంది ఇక్కడ ఖాళీ వున్నప్పటికి పురుషులకు స్థలమివ్వరు. అయితే ఆడవారికి ఆప్యాయంగా ఆదరించి స్థలమివ్వడంలో కొందరు పురుషుల అర్ధముచేరు. కాస్త గమనించిచూస్తే అందమైన ఆడవారికి స్థలము దొరుకుతుంది. ఎంతసేపటి నుండి నిలుచున్న పేద, వృద్ధ స్త్రీలకు స్థలము దొరకదు. అందులో కూడా పేద, ధనిక, లేక అందము, వయస్సు చూసి ఆహ్వానిస్తారు మగవారు. అందరూ టిక్కెట్టు కొన్నారన్న సంగతి మరచిపోతారు. ఒకవేళ ముసలావిడ కూర్చోవాలన్నా మగవారు విసుక్కుంటూ, "స్త్రీలు తమ కంపార్టుమెంటులో ఎందుకు ఎక్కకూడదు?" అని అంటారు.

అయితే ఈ మాటలు చెప్పేవారు, వ్రాసేవారు కూడా పరిస్థితులనుబట్టి ఒకప్పుడు వీరు కూడా కొందరికి స్థలమిచ్చివుండరని మాత్రము నేను గట్టిగా చెప్పగలను. ప్రతివారు ఆప్యాయంగా మాట్లాడతారేగాని ఆచరణలో పెట్టలేరు. తమ వరకు వచ్చినప్పుడు తెలియనట్టుగా వుంటారు.

శ్రీమతి వసుంధరాదేవి (కర్నూలు) ★

ఎప్పుడూ ఇంతే—110

శంకర్





కవి సార్వభౌముడు

నోరి నరసింహ శాస్త్రి

జరిగిన కథ

సర్వజ్ఞ చక్రవర్తి బిరుదాంచితుడగు కొండవీటి ప్రభువు పెదకోమటి వేమారెడ్డి శ్రీనాథభట్టును కవిసార్వభౌమ బిరుదు పట్టముతో అలంకరించి, సర్వవిద్యానిలయమైన శ్రీ విద్యానగరమునకు విద్యావిజయ ప్రస్థానము చేయవలసిందని అర్థిస్తాడు. కార్యసిద్ధికై దైవజ్ఞులుసూచించిన పౌష్టిక క్రియలు ఆచరించి శ్రీనాథుడు యాత్రకు సంసిద్ధుడవుతాడు. సింగన ప్రధానితోను, వామనభట్ట బాణునితోను ముచ్చటించి, డిండిముని శాస్త్ర పాటవము, లోపాలు తెలుసుకుంటాడు. వేమభూపాలుడు ఆయనకు ఉచితమైన వీడ్కోలు ఇచ్చి పంపుతాడు. శ్రీనాధుడు దారిలో వినుకొండ వల్లభరాయని ఆతిథ్యాన్ని స్వీకరించి కొన్నాళ్ళకు విద్యానగరం చేరుకుంటాడు. అక్కడ శ్రీనాథుడు ముమ్మకవి ఇంటిలో ఆతిథ్యం స్వీకరిస్తాడు.

ముమ్మకవిని శ్రీనాథాదులు దర్శించి వచ్చిన మరునాటినుండియు నాలుగురోజుల వరకు వారి విడిదిలోనను తుంగభద్రాతీరమునను హోమములు క్షేత్రవిధులు తీర్థ విధులు వైదిక వైభవముతో సాగుచుండెను.

ఒకవంక నవి యిట్లు సాగుచుండగనే, శ్రీ విద్యానగరవీధులలో ఎవరో కొండవీటినుండి ఒక కవి మహారాజవేషము ధరించినవాడు, డిండిమభట్టారకులను జయించుటకై వచ్చినాడను వార్త వ్యాపింపసాగెను. రక్షకభటులు దాని కెక్కువ వ్యాప్తి కలిగించిరి. ఎవరా రాజకవి యని చూచుటకు జనములు వారి వీథిలో మూగుచు, ఇతడై యుండును ఇతడై యుండును అని ఎవరినో వ్రేలుపెట్టి చూపుచుండిరి. శ్రీనాథు డప్పుడు శ్రోత్రియవేషముతో నున్నందున, వారు కొండవీటికరణము మాచయ్యను నిర్దేశించి 'అడుగో రాజకవి, ఎంత దర్పముతో నున్నాడు!' అని పొగడుచుండిరి.


ముమ్మకవి యింటిలో జరిగిన గోష్ఠి చూచిన కవుల ప్రశంసలవలన విద్వత్కవిలోకములోగూడ నీ ప్రథ వ్యాపించెను. "మన అరుణగిరినాథులనే? — వారిని జయింపగలవారుకూడ నున్నారా?— కాకున్న ఆయనకు తన యతిశయముచే నితరులు కనబడకున్నారుకాని ఆయనను జయింపగలవా రెవరు? మొదట ఆయిన వాక్ప్రవాహము అవగాహనమొనర్చుకున్ననేకదా ఖండించుట!" ఇట్లొక వంక గౌరవము, అభిమానము ఇంకొకవంక అవహేళనము, శాస్త్రి కావలెనను వాంఛ వ్యక్తముచేయుచుండిరి.

డిండిముల శిష్యులకు వారి కిది తెలుపవలెనను తహతహ కలిగినది. ఐనను వారికి తెలుపు సాహసము లేదు. చివర కొకనాడు ప్రియశిష్యులు చెప్పి తీరవలెనని నిశ్చయించిరి. వారు గంగేశోపాధ్యాయులు రచించిన 'తత్త్వ చింతామణి" యను నపూర్వ న్యాయ శాస్త్రగ్రంథమును అధ్యయనము చేయుచుండిరి. (నేడు నవీన న్యాయమను పేరితో ముఖ్యముగా నవద్వీప విద్వాంసులచే ప్రచారముగన్న గ్రంథము లప్పటికి పుట్టలేదని తెలియవలెను. క్రీ. శ. 1380 లో పుట్టిన ఇది వానికి దారితీసిన మొదటి గ్రంథము.) పారమ్మైన పిమ్మట యదాపూర్వముగా వారు నమస్కరించి, ఆ సాయంకాలము సెలవుతీసికొనలేదు. ఏదో చెప్పదలచినారని డిండిములు గ్రహించి "ఏమైన విశేషమున్నదా?" అని ప్రశ్నించెను. సంభాషణమంతయు సంస్కృత భాషయందే జరిగెను

ఒకరు చేతులు నలుపుకొనుచు ధైర్యము

(41 వ పేజీ చూడండి)


*
గానలతవేల
కోమల సుశీల
మృదుగతి రీతి
నాజూకు నాతి
మంగళా గళాన
మంజుల పథాన
మధుర స్వరాల
వెద జల్లువేళ
ప్రేమరపు గొలుపు
సరిగమ పద నిషాలు –



జరిగినకథ

హాంబుర్గ్ నివాస పోఫ్రొసర్ లిడెన్‌బ్రోక్ ధాతు శాస్త్రంలో గొప్ప పండితుడు ఆయన తమ్ముడు కొడుకు ఆక్సెల్ ఆయన పరిశోధనా వ్యాసాంగంలో తోడ్పడేవాడు ఒకరోజున లిడెన్‌బ్రోక్‌కు ఐస్‌లాండిక్ భాషలో ఉన్న ప్రాచీన గ్రంథం లభిస్తుంది ఆ పుస్తకం చదువుతూండగా అందులో నుంచి ఒక త్వక్పత్రం జారి క్రింద పడుతుంది దానిమీద రూనిక్ లిపిలో ఏమో వ్రాసిఉంటుంది లిడెన్‌బ్రోక్ నిద్రాహారాలు మాని అందులో ఉన్న రహస్యాన్ని ఛేదించడానికి ప్రయత్నిస్తూ ఉంటాడు

"ఇది రూనిక్ సందేహంలేదు!" అంటున్నాడు ప్రొఫెసర్‌గారు బొమలు ముడివేసి, "కాని గూఢార్థం ఏదో ఉంది దాన్ని కనిపెట్టలేకపోతే . " అన్నాడు

విసురుగా చేసిన 'సంజ్ఞ' ఆయన ఉద్దేశ్యం పూర్తిగా తెలిపింది

"అలా కూర్చో!" అన్నాడు హఠాత్తుగా పిడికిలి బిగించి బల్లవైపు ఆడిస్తూ, "నే చెప్పింది రాయి "

క్షణంలో సిద్ధమయ్యాను

"ఈ ఐస్‌లాండిక్ అక్షరాలకు సరిపోయే మన అక్షరాలు చెప్తాను ఏమవుతుందో చూద్దాం కాని, సైంట్ మైకేల్ మీద దయఉంచి తప్పులు రాయక!"

అనువాదం మొదలయింది ఆయన చెప్పిన ఒక్కొక్క అక్షరం శ్రద్ధగా విని వ్రాస్తున్నాను

పూర్తి కాగానే మా పెదనాన్న కాగితం నా దగ్గర నుంచి తీసుకుని దీక్షగా కొంతసేపు చూశాడు.

"దాని అర్థం ఏమిటి?" అస్పష్టంగా మళ్లీ మళ్లీ అన్నాడు

నేను చస్తే చెప్పలేకపోయేవాడిని అంతే ఆయన నన్ను చెప్పమని అడుగుతున్నాడనకాదు. తనలో తాను మాట్లాడుకుంటూ ఉండిపోయాడు

"'క్రిప్టోగ్రామ్' అంటే ఇదే అక్షరాలు కలగాపులగంచేయడంవల్ల అర్థంవిగూఢమై పోతుంది కాని వాటిని మళ్లీ సక్రమంగా పెడితే అంతా స్పష్టమయి పూరుకుంటుంది ఏదో మహత్తర రహస్యం బయటపడేట్లుంది "

నేను చూడగలిగినంతమట్టుకు బయట పడ్డది సున్నా కాని నా అభిప్రాయం బయట పెట్టలేదు.

ప్రొఫెసర్‌గారు పుస్తకం, త్వక్పత్రం, వీటి రెండింటినీ పోల్చి చూశాడు

"దస్తూరి ఒకరిదే కాదు ఈ 'క్రిప్టోగ్రామ్' పుస్తకం తర్వాతదేనని చెప్పటానికి కావలసినంత ఆధారంవుంది మొదటి అక్షరంలోనే రెండు

(39-వ పేజీ చూడండి)

పట్టుదుప్పటి 3



కు. జానకిరామ్ పట్నాయక్

(గతసంచిక తరువాయి)

తాన్యా లీజే మాటలు విన్నది. సంతోషంతో ఆమె ముఖం విప్పారింది! గద్గదికతతో అన్నది - "నాయనా! నువు చిన్నవాడివని యీ విషయం నీతో చెప్పటానికి సందేహించాను. కాని నీకు నువ్వయి మాట్లాడావు! నీ పట్టుదల నాకు తెలుసు. నా పట్టుదుప్పటి తెచ్చి యిస్తావు! నాకు నమ్మకం ఉంది! నీ వొచ్చేవరకూ ధైర్యంగా ఉంటాను. నాకోసం విచారించకు. సుఖంగా పోయిరా బాబూ!"

లీజే ఇరుగుపొరుగువాళ్ళతో తల్లిగురించి బతిమిలాడి చెప్పాడు. వాళ్ళు హామీయిచ్చిన మీదట అతను బయల్దేరాడు.

విధీ విరామం లేకుండా ఏక దీక్షతో లీజె నడచుకుపోయేసరికి పదిహేనురోజులకే లోయలోని ముసలమ్మను కలుసుకున్నాడు. ముసలమ్మ లీమే-లీఓలకు చెప్పినట్టుగానే లీజేకుకూడా సూర్యపర్వతం గురించి చెప్పి చివరకు, "అబ్బాయీ! నువ్వింకా చాలా చిన్నవాడివి. అభమూ శుభమూ తెలీదు. నీ అన్నలే ఈ పని చెయ్యటానికి సాహసించలేక పోయారు! నువ్వనగా యెంత? ఎందుకొచ్చిన శుష్కప్రయాస? వాళ్ళకిచ్చినట్లే నీకూ బంగారం ఇస్తాను. దాన్ని తీసుకుపోయి హాయిగా బతుకు వెళ్ళబుచ్చుకో!" అన్నది.

లీజె ఆమెమాటలు పెడచెవిని పెట్టి "ఊఁహుఁ! నేను పట్టుదుప్పటి తెచ్చే తీర్తాను!" అని దిగువకు వంగి ఒకరాతిని తీశాడు. దాంతో తన ఎదటి దంతాల్ని రెండింటిని ఊడబెరుక్కున్నాడు! వాటిని ఆ రాతి గుఱ్ఱం నోట్లో వేశాడు. వెంటనే ఆ గుఱ్ఱానికి ప్రాణంవచ్చింది! దగ్గర్లో ఉన్న పచ్చికమీదకు దూకి గబ-గబ మేయనారంభించింది! ఆ గుఱ్ఱం తల తొమ్మిదిసార్లాడించి పదో సారి ఆడించబోయేసరికి లీజే 'ఛంగు'న దానిమీదకు ఎగిరి, రికాబుల్లో పాదాలుంచి మడమల్తో పక్కలమీద కొట్టాడు! గుఱ్ఱం ముందుకు మెడ సారించి తూర్పు దిశగా దాడుతీసింది!

మూడు పగళ్లూ మూడు రాత్రులూ అదేదాడుతో గుఱ్ఱం పోయింది! నాల్గోనాటి ఉదయానికి ఆకాశాన్నంటే మంటలు లీజేను, గుఱ్ఱాన్ని చుట్టుముట్టాయ్! లీజే శరీరం కమిలి పోయింది! ఐనప్పటికీ ఆ బాధను తట్టుకుంటూ గుఱ్ఱంమీద

చావచుట్టగా పరుండిపోయి, దంతాల్ని బిగబట్టి ఊపిరితియ్యకుండా ప్రయాణం సాగించాడు. అరగంట గడిచాక ఆజ్వాలలనుంచి బయటపడ్డాడు! తరవాత మామూలు మార్గం దొరికింది. ఆ మార్గంనుంచి పోగాపోగా మధ్యాహ్నానికి మంచు కొండలున్న సముద్రతీరం చేరుకున్నాడు!

ఆ మంచు కొండల సముద్రం నుంచి చల్లని మంచుగాలి తీవ్రంగా రాసాగింది. అది సూదులకు మల్లే అతని శరీరాన్ని చురుకు-చురుకుమని తగల నారంభించింది! చలి రక్తాన్ని కఱడుకట్టించివేస్తున్నది! ఆ బాధల్ని ఎంతోఓర్పుతో సహిస్తూ మూడుగంటల కాలం ప్రయాణం సాగించాడు. చివరకు ఆ సముద్రం ఆవలిగట్టు చేరుకున్నాడు! అక్కణ్ణే సూర్యపర్వతం ఉంది! సాయంత్రపు సూర్యకిరణాలు తగిలేసరికి అతనికి హాయి కలిగింది!

ఆ సూర్యపర్వతంమీద ఒక దివ్యభవనం ఉంది. అందులోనుంచి అప్సరసల మాటలూ, నవ్వులూ, పాటలూ లీజేకు వినవస్తున్నాయ్! గుఱ్ఱాన్ని మెల్లిగా నడిపించుకుంటూ ఆ భవనం సమీపించాడు. బయట గుఱ్ఱాన్నికట్టి, తడ్కుతూ, తారుతూ భవనంలో ప్రవేశించ్చాడు. రెండు ద్వారాలు దాటాక అతనికొక పెద్ద హాలు కనిపించింది. ఆ హాలుమధ్య బంగారంతో చేసిన మేజా, దాని చుట్టూ వెండికుర్చీలూ ఉన్నాయ్! ఆకుర్చీల్లో అప్సరసలు కూచున్నారు. ఒకొక్కరి దగ్గరా ఒకొక్క పట్టుదుప్పటి ఉన్నది. వాళ్ళమధ్య మేజామీద తాన్పూ అల్లిన పట్టుదుప్పటి పరవబడి ఉంది. దాన్ని చూస్తూ అందరూ తమతమ దుప్పట్ల మీద అల్లికా, కుట్టూ సాగిస్తున్నారు.

లీజే చప్పనవెళ్ళి వాళ్ళఎదట నిల్చున్నాడు! అప్సరసలు త్రుళ్లిపడి లీజేవేపు చూశారు! లీజే వినయంగా తనువచ్చిన కారణం విస్తరించాడు. అప్సరసలు లీజే పడిన కష్టాలకు విచారించి సానుభూతి కనబర్చారు.

తరవాత "అయ్యా, ఈ దుప్పటి అపహరించే దురుద్దేశంలేదు. దీని పనితనానికీ, అందానికీ ముగ్ధులమై యిలాంటిది తయారు చేసుకోవాలని తెచ్చాం!... ఈ ఒక్క రాత్రి మాత్రం గడువివ్వండి! రేపు ఉదయం మీ పట్టుదుప్పటి మీరు తీసుకుపోదురుగాని-" అన్నారు.

లీజే వాళ్ళకోరిక మన్నించాడు. ఆరాత్రి అప్సరసలు లీజేకు తగిన మర్యాదలు జరిపి ఆతిథ్య మిచ్చారు! లీజే బాగా అలిసిపోయినందున భోజనమైన వెంటనే ఒక కుర్చీలో వాలిపోయి గాఢనిద్రలో మునిగిపోయాడు!

అప్సరసలు తమపనిలో లీనమయారు. వాళ్ళందరిలో చిన్నది చాల చురుకైంది! తెలివైంది తక్కిన వాళ్ళకన్నా ముందుగా తన దుప్పటి పూర్తిచేసింది! తాన్పూ కుట్టిన దుప్పటితో తన దుప్పటి పరకాయించి చూసుకుంది. దానికీ, దీనికీ ఏమీ భేదం కనిపించలేదు. అంతలో ఆమెకు ఒక ఆలోచన కలిగింది- 'తాన్పూ అల్లి, కుట్టిన దుప్పట్లో ఎక్కడా మానావాకారంలేదు! కనుక ఆ సరస్సు సమీపంలో ఆ పూలవనంమధ్య తన రూపం కుట్టి తయారుచేస్తే-' వెంటనే రంగు రంగు దారాలు తీసుకొని తన ఆకారాన్ని—అచ్చంగా ప్రాణం ఉన్నట్టు—ఆ రెండు దుప్పట్లమీదా కుట్టింది. వాటిదిగువ 'కో ఊ'అని తన పేరు అల్లింది!

రాత్రి చాల గడిచిపోయింది. లీజేకు చప్పన తెలివొచ్చింది. త్రుళ్లిపడిలేచాడు. నాల్గువేపులాచూశాడు. అప్సరసలు లేరు. వాళ్ళవాళ్ళ గదుల్లో నిద్రపోతున్నారు. తన తల్లి పట్టుదుప్పటి మాత్రం మేజామీద ఉంది!


లీజే లేచి నిల్చున్నాడు. ఆలోచించాడు—"ఈ అప్సరసల్ని ఎవరు నమ్మమన్నారు? రేపటిరోజు నన్ను మాయచేసి యీ దుప్పటి యివ్వకపోతే ఏంచేస్తాను? మా అమ్మ దీని కోసం ప్రాణాలు బిగబట్టుకు కూచుంది. దీన్నితప్పక తెచ్చియిస్తానని వాగ్దానం చేశాను! తల్లికోరిక తీర్చలేకపోతే ఎందుకీ బతుకు?-" అనుకుంటూ మేజామీది దుప్పటి తీసి, మడిచి, అంగీదిగువ గుండెల మీద ఉంచుకొని, తాళ్లతో గట్టిగా కట్టి, బయటపడ్డాడు. గుఱ్ఱాన్నిసమీపించి ఛంగున దానిమీదకు ఎగిరి, కళ్లెం పట్టుకొని మడమలు తాడిం

(38-వ పేజీ చూడండి)

ప్లీడరు:-ఏమోయ్! నీవు 20 దొంగతనాలు చేసి యాభై వేలు సంపాదించావు. ఈ డబ్బంతా యెలా ఖర్చు పెట్టావు?

దొంగ:-వానిలో దాదాపు నాల్గింట మూడువంతులు ప్లీడర్ల పాలే అయింది. మిగిలింది మాత్రం నేను అనుభవించాను.

స్వామి శ్రీ (అనంతపురం)



దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

8-12-1961 శుక్రవారము మొదలు
14-12-1961 గురువారము వరకు

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ఈవారం సాధారణంగా ముళ్లమీద వేసిన గుడ్డను తీసుకొన్నట్లుగా వ్యవహరించవలసిఉంటుంది. వృత్తిలో తోటివారు సహకరించకపోవటంవల్ల ఖర్చులు పెరుగుతవి సంఘంలో గౌరవం బాగుంటుంది. పెద్ద మనుష్యులతో లభించిన స్నేహంవల్ల ముందు ముందు లాభం ఉంటుంది. కాని, ప్రస్తుతం శ్రమ, ధన వ్యయము తప్పవు. ధనాదాయంలో పెద్ద మార్పు ఏమీఉండదు. కుటుంబంలో అనారోగ్యాలవల్ల ఖర్చులు పెరుగుతవి. శుభ పుణ్య కార్యాలు సులభంగా అనుకూలించవు. ఇతరులవద్దనుంచి రావలసిన ధనం నిమిత్తం పేచీలు వస్తవి. 13, 14 తేదీలలో అనుకూల వార్తలు, అధికారుల సహాయం.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

మీకు కావలసినవారే ఈ సమయంలో మీ మాటను వ్యతిరేకించటానికి ప్రయత్నిస్తారు. అయితే ఈశ్వరానుగ్రహంవల్ల ఏ పనీ ఆగదు. ప్రయాణ సమయాలలో శ్రమఉన్నా, పనులు చక్కగా జరుగుతవి. కోర్టు కచేరీలలో మీ యోచనలు అనుకూలిస్తవి. తలవనితలంపుగా నిరుపయోగమైన వస్తువుల యందు డబ్బును వినియోగిస్తారు. స్వార్థపరులైనవారు మిమ్ములను స్తోత్రంచేస్తూ, మీ చుట్టు తిరుగూతు ఉంటారు. జాగ్రత్తగా ఉండండి. ఎన్ని బాధలు కన్పిస్తున్నా, ఉత్సాహమూ, ధైర్యము తగ్గవు కీర్తి ప్రతిష లు బాగుంటవి. 11, 12 తేదులలో స్వశక్తితో కార్యసిద్ధి, ఇతరులకు ఉపకారము చేయుట ధన గౌరవప్రాప్తి.

* * *

గ్రహస్థితి

కర్కాటకంలో రాహువు, వృశ్చికంలో సూర్య అంగారక, బుధ, శుక్రులు, మకరంలో గురు, శని, కేతువులు, వృశ్చిక, ధనుర్మకర కుంభాలలో చంద్రుడు.

మిథునం :

(మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ఏ విషయంలోనూ ముందుగా ఆలోచించతగిన సమయంకాదు. అందుకు అవకాశం కూడా లభించదు. వృత్తి, వ్యాపారాలలో మిత్రుల సలహాతో చిక్కులను తొలగించుకోగలుగుతారు. ఉత్తరదిక్కునుంచి శుభవార్తలు తెలుస్తవి విలువగల వస్తువులు కొంటారు. విద్యా, వినోద కార్యక్రమాలలో మనశ్శాంతి లభిస్తుంది. అధికారులవల్ల జరుగవలసిన పనులకై తొందరపడతగిన సమయంకాదు ఉష్ణ, పైత్య ప్రకోపాలవల్ల అనారోగ్యం చేస్తుంది. బంధుమిత్రులకు సహాయం చేయవలసి వస్తుంది. కాని, అందుకు అవకాశం లభించకపోవచ్చు. 9, 10 తేదులలో కుటుంబంలో శుభ సంతోషాలు, గౌరవం.

* * *

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

ఈవారం ధన గౌరవాలకు లోటు ఉండదు. విశ్రాంతి మాత్రం తక్కువ. ఒకరి నిమిత్తం మరొకరితో పేచీ పడవలసి వస్తుంది. ఏ వ్యవహారంలో ప్రవేశించినా పదిమందినీ సంతృప్తిపరచగలుగుతారు వారం ఆరంభంలో కుటుంబంలో కలహ ప్రసంగాలు వస్తవి. మీ బుద్ధిబలంతో సర్దుబాటు చేయగలుగుతారు. ఖర్చులు అధికం అవుతవి కాని, తగినంత ప్రయోజనము, సంతృప్తి లభిస్తవి వారం రెండవభాగంలో క్రొత్తవారితో పరిచయం లభిస్తుంది. నూతన మార్గాలలో ధనాదాయం లభిస్తుంది. పనుల వత్తిడిలో పొరపాట్లు చేస్తారు. మీకు యిబ్బంది కలిగించటానికి ప్రయత్నించినవారే చిక్కులలో పడతారు. 11, 12 తేదులలో ఇష్టంలేని పనులు, స్వల్ప ఫలితం, శ్రమవల్ల కార్యసిద్ధి.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

అన్నివిధాలా హోదా పెరుగుతుంది. మీ మాట నేర్పు, కార్యదీక్ష బాగుంటవి. మీ సలహానుకోరేవారు అధికంగా ఉంటారు. మీక్రింద పని చేసే వారు అజాగ్రత్తగా ప్రవర్తిస్తూ ఉండటంవల్ల మీ బాధ్యత ఎక్కువ అవుతుంది. పిల్లలమూలంగా సంతోష సుఖాలు లభిస్తవి ఇతరులకు యిచ్చిన వస్తువులు సకాలంలో చేరకపోవటంవల్ల మీ కార్యక్రమాలలో జాగు ఏర్పడుతుంది. దుబారా ఖర్చులు తగ్గటంవల్ల మనశ్శాంతి లభిస్తుంది మీ ముందు జాగ్రత్తవల్ల మీ విరోధుల ఆలోచనలు మీమీద పనిచేయజాలవు. బంధువులవద్దనుంచి ఆందోళనకరమైన వార్తలు వస్తవి. కాని, ఏవిధంగాను చిక్కు ఉండదు. 8, 9, 10 తేదులలో వృత్తిలో గొప్పదనం, ప్రయాణము.

* * *

కన్య:

(ఉత్తర 2, 3, 4 పా., హస్త, చిత్త 1, 2 పా.)

ఎదటివారు ఎలా భావించినా మీ అంతస్తును కాపాడుకొంటారు. ధనాదాయం కూడా పెరుగుతుంది. బాహ్య ఆడంబర విషయాలలో విసుగుదల తోస్తుంది. తలవనితలంపుగా పాత స్నేహితులతో విరోధం వస్తుంది. కొన్ని సమయాలలో ఖర్చులు అధికంగాఉన్నా పరోపకారం చేయుగలిగామనే సంతృప్తి లభిస్తుంది. మీచేత పని చేయించి పదిమందిలో తాము గౌరవంపొందుదామని తిరిగేవారుంటారు. ఏ వ్యక్తినీ తొందరపడి నమ్మవద్దు. కుటుంబంలో ప్రత్యేకంగా అశాంతి కనుపించదు కాని, ఏ పని అనుకున్నా, అంత చురుకుగా జరుగదు. అనేక ఆందోళనకరమైన వార్తలు తెలుస్తూ ఉంటవి. అంత మాత్రాన అవి నిజమేనని నమ్మి మీ కార్యక్రమాలను చెడకొట్టుకొనవద్దు.

* * *

తుల:

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

వృత్తిలో గౌరవ లాభాలు పెరుగుతుఉంటవి. "అడిగేవారికి చెప్పేవారు లోకువ" అన్నట్లుగా కొన్ని బాధ్యతలు మీపైన ఉన్నవనే విషయం మరచిపోవద్దు. తీర్థయాత్రలు చేస్తారు. కుటుంబంలో ముఖ్యమైన కార్యక్రమాలు సకాలంలో నెరవేరుతవి. ఆదాయానికి మధ్యమధ్య ఆటంకాలు వచ్చినట్లు ఉంటుంది. కాని, మొత్తంమీద లోగడకన్నా చాలా బాగుంటుంది. సాహిత్యరంగంలో మీ పరిశ్రమ అనుకూలించగల సమయం అనుభవంలేని విషయాలలో డబ్బు పెట్టుబడిపెట్టే ఆలోచనలు చేస్తారు. ప్రస్తుతం కొనసాగే అవకాశాలు తక్కువ. మిమ్ములను బెదిరించి పని జరుపుకొనటానికి ప్రయత్నించేవారుంటారు. దైవబలం బాగున్నది. అధైర్యపడవద్దు.

* * *

వృశ్చికం:

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ.)

గ్రహస్థితి అనుకూలంగా యున్నది. బాహ్య గౌరవ ప్రతిపత్తులు మాత్రమే కాకుండా, దేహ మానసిక సుఖ శాంతులు లభిస్తవి. వ్యవహారభయం తొలగుతుంది. మీ క్రింద పనిచేసే వ్యక్తులవల్ల కార్యభంగము, ధన వ్యయము జరిగే పరిస్థితి రావచ్చు. మీ జాగ్రత్తలో మీరు ఉండండి. కోర్టు కచేరీలలో మీ మాట నెగ్గుతుంది. కుటుంబ విషయాలలో ఇంతకుముందున్న అసంతృప్తి తొలిగిపోతుంది. మీకు సంబంధం అంతగా లేకపోయినా, న్యాయం నిమిత్తం ఇతరుల వ్యవహారాలలో ప్రవేశించవలసి వస్తుంది. విలువగల వస్తువులు కొనే ప్రయత్నాలు ప్రస్తుతానికి నిలుపుకొనటం జరుగుతుంది. వారాంతంలో బంధు విరోధం వస్తుంది 9, 10 తేదులలో అకస్మాత్తుగా లాభం, దైవకార్యాలు.

* * *

ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఖర్చులు ఎక్కువ అవుతవి పరస్పర సహాయంతో పనులు జరుపుకుందామని చెప్పినవారు చల్లగా జారుకొంటారు వృత్తిలో స్వశక్తితో డబ్బు ఇబ్బందిని తొలగించుకొనగలుగుతారు. అయితే మానసికంగా చికాకు పడవలసి వస్తుంది. కుటుంబంలోని వాతావరణం సౌఖ్యదాయకంగా ఉంటుంది బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువ చట్టా వ్యాపారం వంటి సాహస కార్యాలలో చేయిపెట్టతగిన సమయం కాదు వాహనాలు మొదలయినవి ఉపయోగించటంలో జాగ్రత్తగా ఉండటం అవసరం. వ్యవహారాలలో జయం సాధిస్తారు. అయితే ఫలితం చెప్పుకోతగినంతగా ఉండకపోవచ్చు మీరు లోగడ ఒప్పుకున్న బాధ్యతలను శ్రమపడి సంతృప్తికరంగా నిర్వహించగలుగుతారు. 12, 13 తేదులలో సందేహాలు కార్యవిఘ్నం.

* * *

మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా., శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.)

మీ ఓర్పుకు తగిన ఫలితం పొందగలుగుతారు. బంధువులవద్దనుంచి ఆదరణతో కూడిన వార్తలు వస్తవి. ఎదురు చూస్తున్న ధనం చేతికి వస్తుంది. ఈ సమయంలో తక్కువ శ్రమతో వృత్తి వ్యాపారాలలో ఘనత లభిస్తుంది క్రొత్త మనుష్యులతో లావాదేవీలు ఆరంభం అయ్యే అవకాశాలున్నవి. ప్రయాణాలు చేయవలసి వస్తుంది. ప్రస్తుతం మీ ఆరోగ్యాన్ని గురించి తగు జాగ్రత్తలో ఉండండి. కోర్టు కచేరీలలో అనుకూలంగా ఉంటుంది. వృత్తిలో క్రమక్రమంగా ఆదాయము, గౌరవము పెరుగుతవి. ఇతరుల విషయంలో సాధ్యమైనంతవరకు జోక్యం కలిగించుకోనకుండా ఉండటం అన్ని విధాలా మంచిది. మనశ్శాంతి లభిస్తుంది . 9, 10 తేదులలో సంచారము, ధనలాభం, ఇతరులవల్ల అనవసరంగా మాట రాగల సూచనలు.

* * *

కుంభం:

(ధనిష్ఠ 3, 4 పా., శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

గ్రహబలం బాగున్నది. అధికారము, ఆదాయము బాగా పెరగగల అవకాశాలున్నవి. ధర్మకార్యాలు చేస్తారు. మీ శక్తిని తెలుసుకుని వ్యవహరించటంవల్ల రాజకీయాలలో మీ స్థానంబలపడే అవకాశాలున్నవి. కోర్టు కచేరీలలో మీకే జయం లభిస్తుంది. పాత చిక్కులను సరిచేసుకొనే సమయంలో. క్రొత్త సమస్యలు ఎదురు అవుతవి. తలవని తలంపుగా కలహాలు వస్తవి. కుటుంబంలో కొంతవరకు ప్రశాంతత లభిస్తుంది. దండుగ ఖర్చులు మాత్రం అధికంగానే ఉంటవి. డబ్బు విషయంలో తగాదాలు రాకుండా చూచుకొనండి. వృథా సంచారం ఉంటుంది. 8, 9, 10 తేదులలో క్రొత్తవారి స్నేహము, విలాస, వినోదాలు, ఖర్చులు.

* * *

మీనం:

(పూ. భాద్ర 4 పా., ఉ. భాద్ర, రేవతి.)

ఎటువంటివారితోనైనా స్నేహం సంపాదించి కార్యసిద్ధి పొందగలుగుతారు. సాధారణ విషయాలలో మనస్సులో కలవరం బయలుదేరుతున్నా, నిబ్బరంతో వృత్తి, ఉద్యోగాలలో మీ ధర్మాన్ని జయప్రదంగా నిర్వహించగలుగుతారు. బంధు మిత్రులలో కొందరు మీమీద అసూయతో కూడిన మాటలను విసరవచ్చు. కాని, వాటిని మీరు లెక్కపెట్టుకోవద్దు. ధనాదాయం సాధారణంగా ఉంటుంది. అధికారుల వద్దనుంచి అనుకూల వార్తలు వింటారు. కొన్ని సమయాలలో పోటీ కనుపించినా మీకు ఏ విధంగానూ కష్టనష్టాలు ఉండవు. వారాంతంలో వస్తువులు పోయే సూచనలున్నవి. జాగ్రత్తగా ఉండండి. 8, 9 తేదులలో విలువగల వస్తువులు కొనటం, స్నేహితులవల్ల లాభం. ★

ఈ వారము ధరలు


బంగారుధర తేజీ అవుతుంది వెండిధర వారారంభంలో మందీ, క్రమంగా తేజీ అవుతుంది పసుపుధర నిలకడగా ఉంటుంది. మిరపధర గతవారంకన్నా పెరుగుతుంది గోధుమలు కందులు వీటి ధరలలో పెద్దమార్పు ఏమీ ఉండదు. నూవులధర తేజీ అయ్యే అవకాశాలు లేవు. నూవులనూనెధర కొద్దిగా పెరుగుతుంది. వేరుశనగపప్పుధర తేజీ వచ్చి తగ్గుతుంది. ప్రత్తి, నూలుధరలలో మందీలక్షణం కనుపిస్తుంది.

డాక్టర్ రాజు

బొమ్మల కథ

దేవిక 2





ఆడమార్కు

నస్యం శ్రేష్ఠం రేజరు బ్లేళ్ళు నాణ్య
అందాలతార చెబితేనే చెల్లును
కాండోబనియన్ల ఉపయోగం
ఎక్స్ట్రాతార అంటేనే బాగుంటును.
అన్నిరకాల జాడీలకు భీడీలకు
కన్నెమార్కు తిరుగులేని రిమార్కు
అత్తిర్లుమొదలు అగరొత్తుల వరకు
ఆడమార్కు అందాల శ్రేష్ఠమార్కు
ఒక్క ఎన్నికలకుమాత్రం
ఎందుకు వెలి?
అందాల భామసుద్రు
ఎన్నికలకు కొత్తయెత్తు!

—పీంజీ.

నిర్వచనాలు

ఎండమావులంటే
ఉద్యోగం.
పండు కేలలంటే
కళ్యాణం.
పాట విన్నట్టుంటే
కాపీరైటు.
మాట తిన్నట్టుంటే
'ఓటు'కై ప్లేటు.
బాకా అంటే
ఎలక్షన్ కాకా.
ధోకా అంటే
ఎలక్షన్ అయ్యేకా.

—పీంజీ.

కలియుగ వింతలు

పవమాని బ్రహ్మచారివి
అవనిన్ నీకేమి తెలుసు అతివల మహిమల్
కవనమ్ము నిమ్ము నేనిదె
వివరించెద కలియుగంపు వింతలు హనుమా.

నైలాను లేదు గాని
కాలంబున కట్టుకొనగ కపి కాంతలకున్
లీలావతు లిట కట్టిన
ఆలాపించెదవు నీవు అరసిన హనుమా.

ప్రసిడెంటులు ఛైర్మనులు
ముసురుదురు మంత్రి అనువులు బాయన్
నసుగుచు పరుగిడిపోదురు
పసరముకై పసువు పగిది పదవికి హనుమా.

పి. శారద (విశాఖపట్నం)

ఉపాధ్యాయుని భార్య :- ఏమండీ! కుంపటి అంటించుకోవడానికి కాగితాలు అయిపోయాయండి!

ఉపాధ్యాయుడు :- అయితే ఉండు. ఇవ్వాళ పిల్లలకు పరీక్ష పెడ్తా!


సి. కిష్టారెడ్డి (గుండ్లపల్లి)

* * *

ఒకడు :- ఏమండీ మీరు గడియారాలు ఇంత తక్కువ ధరకు అమ్ముతున్నారు కదా మీకు లాభం ఎలా వస్తుంది.

రెండవవాడు :- ఆ గడియారాల మరమ్మతులో!

కె. తిమ్మాజీరావు (పోలిసెట్టిపాడు)





డా

గారవ
దానికి
డాక్ట
మాట
జీవితం
చెప్పా
కొన్ని
శ్రీ
చెప్పిన
"శ్రీహ
కలుసు!
రాముా
పెట్టు!
ఆయన
వున్నాం
విన్నాను
అప్పా

్టర్ సీతాపతిగారితో పరిచయమై చాలా కొద్దిరోజులే అయినా, ఆయనంటే ఎక్కడలేని ం, భక్తి కలిగాయి యువకుడైన శ్రీహరికి. అనేక కారణాలున్నాయి. వయోవృద్ధుడైన చాలా వుత్సాహంగానూ సరదాగానూ ్డడమే కాక, ఎనభై యేళ్లు గడిచిన తన లోని ఘట్టా లనేకం శ్రీహరికి కథల్లా ండడం, ఎన్నో సలహాల నిస్తూండడం లాంటివి కారణాలు.

హరికి, తన తండ్రి సీతాపతిగారి గురించి మాటలు ఎంతో అర్థవంతంగా తోచసాగాయి. రీ, నువ్వు విశాఖపట్నంలో ముఖ్యంగా ోవలసిన వ్యక్తి, డాక్టర్ సీతాపతిగారు. ూర్తి కొడుకునని చెప్తే, నిన్ను నెత్తిమీద ంటారు ఆయన. చాలా మంచి మనిషి. దగ్గర నేర్చుకోవలసిన విషయా లెన్నో ు. ఇప్పుడు ఆయన చాలా చితికిపోయాడని కాని ఒకప్పుడు ఆయనకున్న రాబడి ఎవరికీ వుండేది కాదు. దాతృత్వంలో ఆయన్ని మించిన చెయ్యిలేదు. పరోపకారమంటే ఏమిటో ఆయన దగ్గరే నేర్చుకోవాలి అని కొడుకైన శ్రీహరి విశాఖపట్నంలో కాలేజి లెక్చరరుగా వెళ్తున్నప్పుడు చెప్పారు, రామ్మూర్తిగారు.


ఎం. ఎ. పాసయి, అలహాబాదునుంచి ఏలూరు వచ్చిన నాలుగు నెలల్లోనే విశాఖపట్నంలో వుద్యోగం దొరికింది శ్రీహరికి. కాలేజిలో చేరిన రెండు రోజుల తరువాత అల్లిపురంలో వున్న సీతాపతి గారిని కలుసుకోవడానికి వెళ్లాడు శ్రీహరి.

చిన్న డాబాయింట్లో, హాలులో పడక కుర్చీలో కూర్చొని పేపరు చదువుకుంటున్న వ్యక్తిని చూసి శ్రీహరి, ఆ య నే సీతాపతిగారని పోల్చి తనను పరిచయం చేసుకున్నాడు.

నెరిసిన జుట్టు, తెల్లటి మనిషి, పరిశుభ్రమైన నిరాడంబర వాతావరణంలో, తెల్లటి బట్టల్లో ఏదో శాంతిని అందరికీ పంచివ్వడానికి వచ్చిన దేవదూతలా కన్పించాడాయన శ్రీహరికి. గది చాలా శుభ్రంగా వుంది. ఒక టేబిలూ, దానిమీద కొన్ని మందులూ, దాని కటువైపు ఒక స్క్రీనూ ఇటు కొన్నికుర్చీలూ ఒక బెంచీ ఇవే ఆగదిలో వున్నాయి. తెల్లని, ఫోటోలతో మలినం కాని, గోడలూ, దుమ్మూ, బూజూ, చెత్తా వగైరాలు ఏమాత్రం కనిపించని ఆగదిలో సీతాపతిగారిని చూస్తూంటేనే వచ్చిన రోగికి కొంత భాధ తగ్గుతుంది.

"నువ్వు, రామ్మూర్తి కొడుకువా ? మీనాన్నని చూసి చా లా కా ల మై ం ది సుమా ! చాలా తెలివైనవాడులే. మీ అమ్మ ఎర్రగా లేదని, పిల్లని పెళ్లి చేసుకోనని' పట్టు పట్టేవాడు. ఒక రాత్రంతా కూర్చొని, మీనాన్నకు బోధపర్చాను. చివరికెలాగో ఒప్పించానులే. పెళ్ళిలో మాత్రం నవ్యంగా ఉన్నాడా ? ఉరేగింపు వద్దని పేచీ, పసుపు బట్టలు కట్టుకోనని పేచీ, ఆ పెళ్లికూతురు తండ్రి (అంటే మీతాత) నాదగ్గరికివచ్చి గోల పెట్టేవాడు. నేను చెప్తే మీ నాన్న వింటాడని వాళ్లందరి వుద్దేశం. అన్నిటికీ ఎలాగో ఒప్పించేవాణ్ణి. మొత్తం మీద పెళ్లి అయిందనిపించేసరికి తాతలు దిగొచ్చారు. పెళ్లయిం తరువాత ఏలూరులో ప్రాక్టీసుపెట్టేడు. మీ అమ్మా, నాన్న ఏడాది కొకసారైనా మాయింటికి వస్తూండేవారు" అని ఆయన పాత విషయాల్ని నిన్న మొన్న జరిగిన విషయాల్లాగ చెప్పనారంభించారు. ఆయన ఆవిషయాలు చెప్తూంటే శ్రీహరి ఎంతో సరదాగా విన్నాడు. ముఖ్యంగా శ్రీహరి నాకర్షించిన దేమిటంటే, ఆయన అంతపాతకాలపు విషయాలు చెప్తూ, చివరికి కొందరు వృద్ధుల్లాగ, 'ఏమిటో నాయనా ! ఆ రోజులన్నీ పోయాయి. ఇప్పుడు మీరంతా పెద్దవాళ్లయిపోయారు. మాతరం గతించింది' అనే నిస్పృహతో కూడిన మాటలు అనకుండా ఆ విషయాలు ఇంకా జరుగుతున్నట్లూ, తనింకా యౌవనంలో ఉన్నట్లూ మాట్లాడేవారు. పొరపాటునైనా, విషాదంగాని, నిరాశగాని ఆయన మాటల్లో తొంగిచూసేదికాదు.

అంతేకాకుండా ఎదుటి వ్యక్తి ఎలాటివాడైనా, తగిన గౌరవం ఇచ్చి మాట్లాడుతారు సీతాపతిగారు. రామ్మూర్తిగారి నెలా చూసేవాడో శ్రీహరినీ అలాగే చూసేవాడు ఆయన. శ్రీహరి విశాఖపట్నం ఎందుకొచ్చిందీ, ఎక్కడుంటున్నదీ కనుక్కున్న తరువాత, శ్రీహరిని రోజూ తన యింటికి రమ్మని



తానొకటి తలుస్తే

'రారు సీతాపతిగారు. శ్రీహరి కూడా ఆయనొక శిష్టవ్యక్తి అనీ, ప్రపంచానుభవం కలవాడనీ, తన ంటి యువకులకు ఆయనవద్ద నేర్చుకోవలసిన షయాలెన్నో ఉంటాయనీ గ్రహించి, పిలైనప్పు ల్లా వస్తూంటానని చెప్పాడు.

కొద్ది రోజులు, కాలేజీలో పని అయిపోయిం తరువాత సాయంకాలాలపూట వస్తూండేవాడు సీతాపతిగారి వద్దకు శ్రీహరి. ఆ కొద్ది రోజుల్లోనూ, సీతాపతిగారి యింటి విషయాల్ని కొన్ని తెలుసుకొన్నాడు ఆ యింట్లో సీతాపతిగారూ, మణి అనే వంటకుర్రాడూ తప్ప ఇంకెవరూ లేరు ఆయన భార్య పోయి చాలాకాలమైంది కూతుళ్ళుగాని, కొడుకులుగాని ఎవ్వరూ ఆయన దగ్గర లేరు. ఒక కొడుకు ఇంగ్లాండులో భార్యాసమేతంగా ఉన్నాడు. రెండో కొడుకు ఢిల్లీలో ఉన్నాడు ఒక కూతురు మద్రాసులో ఉంది ఆమె భర్త కాపూరిలో పని డాక్టరుగారు వీ రెవ్వరి వద్దకూ వెళ్ళరు మాటల్లో కూడా వాళ్ళ గురించి ఎప్పుడూ ఏమీ చెప్పరు. ఇంచుమించు పదేళ్ళయి ఆయన వంటరిజీవితాన్నే గడుపుతున్నారు. ఆయనవద్దకు చాలా కొద్ది మంది రోగులు వస్తారు.

డాక్టరుగారి ప్రశాంత జీవితం శ్రీహరి నెంతో ఆకర్షించింది. ఆయన ఇంట్లో ఉన్న తోటలో అనేక రకాల పువ్వులు పూస్తాయి. డాక్టరుగారు అప్పుడప్పుడు ఆ పూలమొక్కలకు స్వయంగా నీళ్ళు పోసేవారు. హాలు కిటికీలోంచి ఆ పూలమొక్కల్ని చూస్తూంటే శ్రీహరి కెంతో సరదాగా ఉండేది.

ఒకరోజు కాలేజీకి సెలవవటంవల్ల శ్రీహరి ప్రొద్దున్న పది గంటలకల్లా భోంచేసి, డాక్టరుగారి వద్దకు వెళ్ళేడు. డాక్టరుగారింటికి దగ్గరగా వెళ్ళేటప్పటికి, అప్పుడే ఆ యింట్లోంచి బయటకు వస్తున్న పద్దెనిమిదేళ్ల అమ్మాయి మెట్లు దిగుతూ కన్పించింది. ఆమె శ్రీహరివైపు 'ఎవరా?' అన్నట్లు చూసి తల తిప్పేసుకుంది. ఆ సమయంలోనే శ్రీహరి కళ్ళు ఆమెవైపు చూస్తున్నవల్లా 'ఎవరీ అమ్మాయి ?' అనుకుంటూ ప్రక్కకి తిరిగాయి. ఆ అమ్మాయి శ్రీహరిని దాటి వెళ్లిపోయింది కాని, ఆ అమ్మాయి రూపం శ్రీహరి మనస్సులో గట్టిగా హత్తుకుపోయింది. గుండ్రని మొహం, ఎదుటి వ్యక్తిని తమాషాగా చూసే కళ్ళూ, సన్నని పొడుగాటి శరీరం, శరీరంమీద నగలేమీ లేకపోయినా, కట్టుకున్న బట్టలు అతి సామాన్యంగా ఉన్నా, ఠీవిగా నడిచే నడక తీరులో ప్రత్యేక ఆకర్షణా—ఇవి అమ్మాయిపై శ్రీహరి ఏర్పరచుకున్న భావాలు.

డాక్టరుగారి వద్దకు వెళ్ళగానే, ఆయన శ్రీహరిని చూసి, "రావోయ్, శ్రీహరీ. ఇవాళ నీకు సెలవనుకుంటాను" అన్నారు.

"అవునండీ. ఇవాళ కృష్ణాష్టమి."

"అందుకేలే గిరిజ మనకోసం ఏవో పిండివంటలు చేసి తెచ్చింది. నేను ఎంత వద్దంటున్నా ఏవో తెస్తూనే ఉంటుంది. అన్నట్టు కృష్ణుడి పటానికి నాలుగు పువ్వులైనా పెట్టాలి" అంటూ లేచి లోపలికి వెళ్ళారు. అప్పటి కింకా ఆయన భోజనం కాలేదని తెలుసుకున్నాడు. లోపల్నించి డాక్టరుగారు శ్రీహరిని భోజనానికి రమ్మని పిలిచారు. అతను భోజనంచేసి వచ్చానని చెప్పాక, ఆయన భోజనం ముగించుకొని వచ్చారు.

శ్రీహరికి, భగవంతుడిమీద సీతాపతిగారికి ఉన్న అభిప్రాయాలు తెలుసుకోవా లనిపించింది.

"అంతా భగవదేచ్ఛ అని వదిలేసేవాళ్ళని చూస్తే నాకు చాలా మంటగా ఉంటుంది" అన్నాడు శ్రీహరి.

"అది నిజమేలే ! కాని, అన్నీ మన చేతుల్లో ఉన్నాయనుకోవడం కూడా ఒక్కొక్కప్పుడు మనిషిని తప్పుదార్లోకి తీసుకువెడుతుంది. నీకు ఒక విషయం చెప్తా విను..."

శ్రీహరికి, డాక్టరుగారొక చక్కని సంఘటన చెప్పబోతున్నారని తెలుసు. కుతూహలంగా ఆయన వైపు చూశాడు.

"నాకు సుందర్రావు అని ఒక చాలా ధనికుడైన స్నేహితు డుండేవాడు. అతని తండ్రి చనిపోతూ అతనికి పది లక్షల రూపాయల ఆస్తినిచ్చాడు అతని బంధువుల్లో అందరికీ సుందర్రావంటే ఒక మహారాజులాగ ఉండేది. అత నెప్పుడూ ఖరీదైన బట్టలూ, జోళ్ళూ వేసేవాడు. మా యిద్దరికీ ప్రాణస్నేహం. ఎప్పుడూ బొంబాయి, ఢిల్లీ, కలకత్తా తిరగడం, బుక్కీలకూ, వారకాంతలకూ ఖర్చుపెట్టడం అతనికి అలవాటయిపోయింది. నా దగ్గర ఎంతో పెద్దమనిషితరహాగా వుండేవాడు. అతని వ్యసనాల సంగతి నాకు తెలిసినా, నేను తెలియనట్టే నటించేవాణ్ణి. ఎందుచేతో మా యిద్దరికీ ఒకరిమీద ఒకరికి చెప్పలేనంత అభిమానం వుండేది"

"సుందర్రావు ఇంట్లో వ్రతాలూ, నోములూ పూజలూ మొదలైనవేవీ చెయ్యనిచ్చేవాడు కాదు. అవన్నీ వట్టి మూఢనమ్మకా లనేవాడు. తద్దినాలు కూడా పెట్టేవాడుకాదు. ఎంతసేపూ బట్టలకూ, విలాసాలకూ, భోగాలకూ ఖర్చుపెట్టేవాడు."

"నారాయణరావని మరొక స్నేహితుడుండేవాడు. అతను పరమ వేదాంతి. అతని స్థితి చాలా హీనంగా వుండేది ఒకప్పుడు చాలా సంపద కలిగినవాడే కాని అతని ఆస్తిని దాయాదులు అక్రమంగా స్వాధీనపర్చుకొని స్వంతవూరులోంచి వెళ్ళగొట్టేశారు. నలుగురు బిడ్డలూ, భార్యా అతనూ పైపీద బట్టతో ఈవూరొచ్చారు. ఆయన అక్కడా అక్కడా కోర్టు కాగితాలూ, దస్తావేజులూ వ్రాసి రోజుకి రెండో మూడో దొరికగానే ఇంటికిచ్చేసేవాడు"

"అంత దరిద్రం అనుభవిస్తున్నా, నారాయణరావు ఏనాడూ 'దేహి' అని ఎవరి ఎదుటా చెయ్యి చాచలేదు. రోజూ సాయంకాలం నా వద్దకువచ్చి వేదాంత విషయాలు చర్చిస్తూండేవాడు. సుందర్రావు కూడా అదేసమయానికి నా దగ్గరికి వచ్చేవాడు నారాయణరావు అన్న మాటలన్నీ సుందర్రావు ఖండిస్తూండేవాడు. సుందర్రావు దేవుడిమీద నమ్మకంపెట్టుకోవడం శుద్ధ మూర్ఖత్వమే ననేవాడు. నారాయణరావు అతని మాటల కొక చిరునవ్వు నవ్వి, 'దేవుడు లేనిదే ఈ ప్రపంచమే లే'దని అంటూండేవాడు."

'వీళ్ళిద్దరూ రోజూ ఈ విషయం గురించే వాదించుకొనేవారు నేను వాళ్ళిద్దరితో ఎవరి నమ్మకాలు వారివి, దీనికీ వాగ్వాద మెందుకని సర్దేస్తూండేవాడిని అయినా కర్మంజాలక వాళ్లిద్దరూ కలిసేరో విధిగా వాదనకు దిగేవారు"

"సుందర్రావు పేపరు చూస్తూ, "చూశారా! అమెరికావాళ్ళు ఆటంబాంబు కనిపెట్టారు అణువును భేదించగలిగాడంటే మానవుడు సర్వశక్తిమంతుడైనట్లేకదా ! ఇంక వేరే దేవుడు చేసే దేముంది?" అనేవాడు. అందుకు నారాయణరావు "అణుబాంబే భగవంతుడి గొప్పతనాన్ని చాటుతోంది అణువులో అంత శక్తివుందంటే, అది కేవలం భగద్విలాసమే! అందుకే 'అణోరణీయాన్, మహతో మహీయాన్' అన్నారు పరమాత్మని" అనేవాడు. అక్కడనుంచీ ప్రారంభమయ్యేది ఇద్దరిమధ్యా వాగ్వాదము. సుందర్రావు దృష్టిలో నారాయణరావు వట్టి అసమర్థుడని నిరసనగావుండేది. నారాయణరావు కటువంటి దృష్టే లేదు"

"వీరిద్దరూ సుమారు పదేళ్ళ ఈ వూళ్ళో వున్నారు. ఈ పదేళ్ళలోనూ ఇద్దరి అభిప్రాయాలూ అలాగేవున్నాయి. కాని మారలేదు" అని డాక్టరుగారు ఆగారు.

శ్రీహరి ఆత్రుతగా, "ఆ తరవాతేముయింది?" అని అడిగాడు. శ్రీహరికి వాళ్ళద్దరి జీవితాలూ ఎలా నడిచాయో తెల్సుకోవాలనుంది.

"నారాయణరావుకి ఒక స్నేహితుడి సహాయంవల్ల అతను ఆస్తి గురించి కోర్టులో పిటీషన్ పెట్టడం అనేకమంది అతని తరఫున పని చెయ్యడంవల్ల, పోయిన ఆస్తంతా తిరిగి వచ్చేసింది. పదేళ్ళనుభవించిన దరిద్రం అతన్ని హఠాత్తుగా వదిలేసింది. నారాయణరావు కుటుంబంతోసహా వాళ్ళ ఊరెళ్ళిపోయాడు. అయినా వారానికొకసారి నా దగ్గరికి వస్తూండేవాడు. అతనిలో, ఆకస్మికంగా తిరిగి వచ్చిన ఐశ్వర్యం ఏమాత్రం అహంభావం కలిగించకపోగా అతనిలోని వేదాంతాన్నింకా ఎక్కువ చేసింది"

"సుందర్రావు ఆస్తంతా హరించిపోతోందని అంతకుముందే వింటూ వచ్చాను. నేను అతనికెన్నో

ఒకడు:-[రైలు పట్టాలపై అడ్డుగా పడుకొని] ఇవాళ మెయిలు వింత ఆలస్యంగా వస్తున్నదండీ!

రెండోవాడు:-నీవు ఇక్కడ ఉన్నావా మహానుభావా! మెయిలు వచ్చేలోపల నీవు ఇంటికి వచ్చి నాకివ్వాల్సిన పైకం ఇచ్చి వెళ్ళొచ్చు! లేచి రా!

వి. కన్నయ్యశెట్టి (కోటనందూరు)

పారులు జాగ్రత్తగా వుండమనీ, చెడుతిరుగుళ్లు తిరగొద్దని చెప్తూవచ్చాను. అయినా అతను దుర్మార్గుల చేతిలో కీలుబొమ్మై ఆస్తంతా పోగొట్టుకున్నాడు. చివరికి వాళ్లున్న ఇల్లు కాళీజేసి, నిల్చున్న పాటున తనూ భార్యా, బిడ్డా తలదాచుకోవడానికి ఒక పూరింట్లో చేరవలసి వచ్చింది. అతనీ దుస్సంఘటనకు తట్టుకోలేకపోయాడు"

"ఒకనాడు నాకు హఠాత్తుగా కబురొచ్చింది' సుందర్రావు మరణవేదన పడుతున్నాడు, రమ్మని. నేను వాళ్ళింటికి వెళ్లేసరికి అతను విపరీతమైన బాధ పడుతున్నాడు. వెంటనే, అతన్ని చూస్తూనే ఏదో మింగాడని పసికట్టి, 'ఏం మింగావని?' అడిగాను. దూరంగా క్రింద విసిరివేయబడ్డ కాళీసీసా చూపించాడు. దాని వాసన చూడగానే అతను 'యాసిడ్' త్రాగాడని తెలిసింది అతన్నెవరూ రక్షించలేరు సరి కదా, అతని వేదన తీర్చడానికి మరొక ఘాటైన విషం ఇవ్వవలసి వుంటుందేమో?నని భయపడ్డాను. కాని, అదృష్టవశాత్తూ వెంటనే ప్రాణం వదిలేశాడు.

"అతనిస్థితి నాకు తెలుసు కాబట్టి, అంత్య క్రియలవీ నేనే జరిపించాను. నాచేత సహాయం పొందడానికి అతని భార్య ఇష్టపడలేదుగాని, ఒక చిన్న అబద్ధమాడి ఆమెను ఒప్పించాను."

"ఏమని అబద్ధమాడారు?" అని అడిగాడు శ్రీహరి.

"ఆ! ఏమీలేదూ. ఒకప్పుడు సుందర్రావు నాకు కొంత డబ్బిచ్చాడనీ,అది అతనికి తిరిగి ఇద్దామనుకుంటూనే అశ్రద్ధ చేశాననీ, కాబట్టి ఆడబ్బే ఖర్చు పెట్టాననీ చెప్పాను. సుందర్రావు భార్య ఎంతో అయిష్టంతో నాసహాయాన్ని పొందడానికి అంగీకరించింది. మొత్తంమీద ఆమెకు కొంతవరకూ సాయంచేసి నా స్నేహఋణం తీర్చుకున్నాను. ఇంతకీ చెప్పవచ్చినదేమిటంటే, సుందర్రావు తన జీవితంలో కొంతవరకూ భగవంతుడిమీద నమ్మకం అలవర్చుకొనివుంటే, కష్టకాలం వచ్చినప్పుడు ఇంత దిగజారిపోయేవాడుకాదు. మానవుడికి జీవితంలో ముఖ్యమైనది మనోబలం. అది కోల్పోయి నట్లైతే మానవుడు ఎందుకూ పనికిరాడు. వేదాంతం యొక్క ప్రయోజనం' మానవుడికి జీవితాన్నెదుర్కొనగలిగేటట్లు చెయ్యడం, తరువాత జీవిత పరమావధిని సాధించడానికి దారిచూపడం."

శ్రీహరి, "కాని, అంతా వేదాంతులే అయితే, ఇక కష్టపడి పనిచేసేవాడే వుండడు." అన్నాడు

సీతాపతిగారు, "వేదాంతం అంటే అది కాదోయ్ గీతలో చెప్పినట్లు, నువ్వు చెయ్యగలిగినది పూర్తిగా చెయ్యి. నీ స్వధర్మాన్ని నువ్వు నెరవేర్చు. ఫలితం మట్టుకు ఎలాటిది వచ్చినా అది భగవత్ప్రసాదమనుకో. ఈ సంగతిని గ్రహించినవాడెవడూ వేదాంతాన్ని కొట్టి పారెయ్యడు" అన్నారు.

సీతాపతిగారిమాటలు శ్రీహరి బుర్రలో ఒక 'చైన్ రియాక్షన్' ప్రారంభింపచేశాయి. సీతాపతి గారి అనుభవం, విజ్ఞానం, బైటకు తెలియని సాధనా, అన్నీ శ్రీహరికి ఆ మాటల్లో ద్యోతకమయ్యాయి.

వారం రోజుల్లో శ్రీహరికి సీతాపతిగారు గొప్ప వేదాంతిఅనీ, భారతీయ సంస్కృతేకాక, పాశ్చాత్య సంస్కృతికూడా బాగా తెలిసిన వ్యక్తిఅనీ, తెలిసింది. ఆదివారాల్లో శ్రీహరి భోజనమయ్యాక సీతాపతిగారింటికి వెళ్తుండేవాడు. ఒకటి రెండుసార్లు శ్రీహరికి కృష్ణాష్టమిరోజున కన్పించిన అమ్మాయి తారసపడింది. ఆ అమ్మాయిపేరు గిరిజ అని మాత్రం సీతాపతిగారిమాటలవల్ల తెలిసింది గిరిజ ఎవరో, సీతాపతి గారింటికి ఎందుకు వస్తూంటుందో శ్రీహరికి తెలుసుకోవాలనుంది. కాని, ధైర్యంచేసి సీతాపతిగారి నడగలేకపోయాడు.

ఒక ఆదివారం మామూలుగా భోంచేసి సీతాపతిగారివద్దకు బయల్దేరాడు శ్రీహరి. దారిలో అవాళ ఎలాగైనా గిరిజ గురించి డాక్టరుగారి నడిగి తెలుసుకోవాలనుకున్నాడు. ఆమె అవివాహిత అని తెలుస్తోంది. ఆమె రూపం శ్రీహరి మనస్సులో అనేక సారులు వూహించుకున్న తన 'ప్రణయసుందరి' రూపాన్ని పోలివుంది. ఆమె బహుశా సీతాపతిగారి వద్దకు వచ్చే రోగుల తాలూకు బంధువై వుండ వచ్చును. కాని ఆమె చేతిలో అతని కెప్పుడూ మందు సీసా కన్పించలేదు. లేక సీతాపతిగారి స్నేహితుల అమ్మాయికావచ్చును ఏమైనా ఆమెనుగురించి వివరాలు తెలుసుకొనండే శ్రీహరికి తోచేటట్లులేదు. తను పర స్త్రీ గురించి అనవసర కుతూహలత చూపిస్తున్నానని ఆయన అనుకోవచ్చు. కాని సీతాపతిగారికి తనమీద ఎంతో వాత్సల్యం వుందని శ్రీహరికి తెలుసు. కాబట్టి ఆయన తన నపార్థం చేసుకోరు.

సీతాపతిగారింటికి వెళ్లేసరికి శ్రీహరికి తను వూహించని దృశ్యం కన్పించింది. డాక్టరుగారు మంచం మీద పడుకొని వున్నారు. తల దగ్గర గిరిజ కూర్చొని తడిగుడ్డమీద ఉడుకులోన్ వేస్తోంది. మణి దిగాలుగా నిల్చున్నాడు. శ్రీహరిని చూసి గిరిజ లేచినుల్చుంది. డాక్టరుగారు కళ్లు తెరవలేదు.

"తాతయ్యకి బాగా జ్వరం వచ్చింది నూట నాలుగుంది. మందేమీ పుచ్చుకోకుండా పడుకొన్నారు" అంది గిరిజ.

శ్రీహరి కొంచెం గాభరా పడ్డాడు. తను ఏం జెయ్యాలో కూడా అతనికి తెలియలేదు. సీతాపతిగారి నంటిమీద చెయ్యివేసిచూశాడు. బాగా వేడిగావుంది. గిరిజవైపు చూశాడు. ఆమె సీతాపతిగారివైపు చూస్తోంది. శ్రీహరి, "ఎవరినైనా డాక్టర్ని తీసుకు వస్తాను" అన్నాడు.

ఇంతలో సీతాపతిగారు కళ్లు తెరిచి, "ఎవరు? నువ్వా శ్రీహరీ!" అని మళ్ళీ కళ్లు మూసుకొన్నారు. రెండు నిముషాలున్న తరువాత మళ్ళీ కళ్ళు తెరిచి, "ఇలా రా! శ్రీహరీ!" అని దగ్గరికి రమ్మని మెల్లిగా పిల్చారు.


శ్రీహరి ఆయనవద్దకు వెళ్తూ, "ఎవర్నైనా డాక్టర్ని పిల్చుకువస్తానండీ" అన్నాడు.

"అబ్బే! అక్కర్లేదోయ్, నాదగ్గరా మందు లున్నాయి. మరేం పరవాలేదు" అన్నారు అని మాట్లాడడానికి వోపికలేక మూలుగుతూ కళ్ళు మూసుకొన్నారు. శ్రీహరికి చాలా బాధ కలిగింది.

"అసలెప్పటినుంచి వచ్చింది జ్వరం?" అని అడిగాడు గిరిజ నుద్దేశించి శ్రీహరి.

"బహుశా రాత్రినుంచీ వుండివుంటుంది ప్రొద్దున నేను వచ్చేటప్పటికి వంటిమీద స్పృహలేదు. మణి నడిగితే 'బాబుగారికి జ్వరమొచ్చింది' అన్నాడు. టెంపరేచరు చాలా ఎక్కువగా వుందని, తలమీద తడిగుడ్డ వేస్తున్నా"నంది గిరిజ.

శ్రీహరికి ఎవరినైనా డాక్టర్ని పిలుచుకువద్దామనివుంది. కాని సీతాపతిగారందు కిష్టపడటంలేదని వూరుకున్నాడు. గిరిజ బార్లీ, గ్లూకోజు ఆయనచేత బలవంతంగా తాగిస్తోంది. శ్రీహరి అవాళంతా డాక్టరుగారివద్దనే గడిపాడు. గిరిజ ఆయనకెంతో సేవ చెయ్యడం చూసి శ్రీహరి కామెయందు చాలా గౌరవ భావం ఏర్పడింది. మధ్యాహ్నం శ్రీహరికీ కాఫీ ఇచ్చింది. డాక్టరుగారు,మధ్య మధ్య కళ్ళు తెరవడం ఏవో రెండు



"వాకొద్దు నాన్నా...మాష్టారు కాఫీకొత్తే చంపేస్తానన్నారు!..."

తానొకటి తలుస్తే

మాటలు మాట్లాడి, మళ్ళీ నీరసంగా కళ్ళు మూసుకోడం తప్ప మరేమీ చేయ్యలేకపోయారు.

"నువ్వు భోంచేశావా, అమ్మా?" అని నీరసంగా సీతాపతిగా రడగడంతో శ్రీహరికి తను వచ్చిన తరువాత ఆమె ఏమీ తీసుకోవడం తను చూడలేదు అన్న విషయం జ్ఞాపకమొచ్చింది.

"చేస్తాలే, తాతయ్యా! నాకాకలిగాలేదు" అంది.

శ్రీహరి గిరిజవైపు చూసి ఆశ్చర్యపోయాడు. పొద్దుటి నుంచి భోజనమైనా చెయ్యకుండా ఆమె ఆయనకు సేవ చేస్తోంది. ఆ అమ్మాయి ఆయనకేమీ చుట్టమైనట్లు లేదు. అయినా ఆమెకు ఆయన యందు ఎంతో అభిమానమున్నట్లుంది ఆమె భోజనం లేకుండా వుండడం శ్రీహరి సహించలేకపోయాడు తను పొద్దుటినుంచి కూచున్నా ఉన్న మాటేగాని, సీతాపతి గారి కేమీ చెయ్యలకపోయాడు. ఎలాగైనా ఆమెను భోంచెయ్యమనాలను కున్నాడు

"మీరు భోంచెయ్యండి నేను కాసేపు ఆయన దగ్గర కూచుంటాను" అన్నాడు శ్రీహరి

"అవసరం లేదండీ. నేను సాయంకాలం ఏదో తీసుకుంటాను. తాతయ్య ఏదైనా మందు తీసుకుంటే బాగుణ్ను" అంది గిరిజ, తన భోజన ప్రసంగాన్ని మారుస్తూ

"నాకు తెలిసిన డాక్టరొకతను వున్నాడు. పిల్చుకు రానా?" అని అడిగాడు. గిరిజ తలవూపింది.

శ్రీహరి డాక్టర్ని తీసుకు వచ్చి చూపించాడు. డాక్టరు ఫరవాలేదని, రెండు రోజుల్లో తగ్గిపోతుందని చెప్పాక, డాక్టరిచ్చిన మందు గిరిజ కిచ్చి శ్రీహరి రూముకి వెళ్లిపోయాడు

మర్నాడు పొద్దున్న కాలేజీలో కొంత పని వుండడం వల్ల, సాయంకాలందాకా శ్రీహరి సీతాపతి గారింటికి వెళ్లలేకపోయాడు. సాయంకాలం శ్రీహరి డాక్టరుగారింటికి వెళ్లేసరికి జ్వరం కొంత వరకూ తగ్గిందని గిరిజ చెప్పింది. ఆమె ఆ క్రితం రోజు పొద్దుటినుంచీ తన యింటికి వెళ్లినట్లు లేదు ఆమెను చూస్తున్నకొద్దీ శ్రీహరికి ఆమె మీద ఎంతో గౌరవం కలగ నారంభించింది.

శ్రీహరి రావడం చూసి డాక్టరుగారు, "ఎందు కోయ్, ఈమాత్రందానికింత ఖంగారు పడిపోయారు మీరిద్దరూ. గిరిజ చెప్పింది నువ్వు డాక్టర్ని పిల్చుకు వచ్చావట! మీకిద్దరికీ శ్రమ యిచ్చాను" అన్నారు.

"నాకేం శ్రమలేదు ఆమె మాత్రం మీగురించి ఎంతో శ్రమపడింది" అన్నాడు, శ్రీహరి గిరిజను చూపిస్తూ

"పిచ్చిపిల్ల. నామీద, వాళ్లనాన్నకుమల్లేనే ఎంతో అభిమానం గిరిజకి" అన్నాడు డాక్టరుగారు. ఇంతలో గిరిజ లోపలికి వెళ్లింది ఇదే సమయమని శ్రీహరి, "ఈమె, మీకేమీ కాదా?" అన్నాడు.

"అవ్వే! నాస్నేహితుని కుమార్తె. వాళ్లకు ఏదో అవసరానికి అడ్డుపడ్డానని . . . వాళ్లకు నేనంటే ఎంతో అభిమానం. నే చేసిందేమీ లేదు." అన్నారు డాక్టరుగారు నీరసంగా.

గిరిజ కాఫీతెచ్చి శ్రీహరికీ, డాక్టరుగారికీ ఇచ్చింది శ్రీహరికి, డాక్టరుగారి మాటలు విన్నదగ్గర్నుంచీ బుర్రలో అనేక ఆలోచనలు పరిగెత్త నారంభించాయి డాక్టరుగారు సహాయం చేసిన సుందర్రావుగారి కుమార్తె అయివుంటుంది గిరిజ అయితే వాళ్లు చాలా బీదస్థితిలో వున్నారన్నమాట! గిరిజను చూసి శ్రీహరి ఎంతో జాలిపడ్డాడు మనస్సులో

డాక్టరుగారు మాట్లాడుతూనే నిద్రపోయారు శ్రీహరి మర్నాడు వస్తానని చెప్పి గిరిజ దగ్గర సెలవు తీస్కొని తన రూమ్‌కి వెళ్ళిపోయాడు రూముకి వెళ్ళిన దగ్గర్నుంచీ శ్రీహరి మనస్సులో గిరిజరూపం ప్రత్యక్షమైంది పాపం! తండ్రి ఆత్మహత్య చేసుకొన్నాడు నిరాధార పరిస్థితి డాక్టరుగారి సహాయంతో నెగ్గుకొస్తున్నారు బొత్తిగా డబ్బులేని, ఇటువంటి సంబంధానికి తన తలితండ్రులు ఇష్టపడరు కాని, ఆమె అందం, ఓర్పు, మంచితనం చూస్తుంటే తన కోరిన అర్ధాంగి, ఆమె ననిపిస్తోంది శ్రీహరి వెంటనే తలితండ్రులకొక ఉత్తరం రాశాడు అందులో తను, గిరిజ అనే అమ్మాయిని ప్రేమించాననీ, ఆమెను పెళ్ళిచేసుకోదల్చుకున్నాననీ, ఆమె చాలా బీదకుటుంబానికి చెందినదనీ, అయినా చాలా అందమైనదీ,సద్గుణవంతురాలూనని వ్రాశాడు ఏమైనాసరే తను గిరిజను వివాహమాడదల్చానని వారికి తెలియపర్చాడు

మర్నాడు డాక్టరుగారింటికి శ్రీహరి వెళ్ళేటప్పటికి డాక్టరుగారు మామూలుగా పడక కుర్చీలో కూచొని పేపరు చదువుకుంటున్నారు శ్రీహరిని చూసి నవ్వుతూ పలకరించారు

"ఏం శ్రీహరీ! నువ్వూ, గిరిజా ఈ ముసలాడి గురించి చాలా ఖంగారుపడిపోయారే! మీ యిద్దర్నీ చాలా శ్రమపెట్టాను" అన్నారు సీతాపతిగారు

"అబ్బే! కష్టమంతా గిరిజదే నేనేమీ చెయ్యలేదు" అన్నాడు శ్రీహరి అతని దృష్టి గిరిజవైపే వుంది గిరిజ లోపల్నుంచి రెండు కప్పులతో కాఫీ తెస్తూ, శ్రీహరి మాటలు వింది

"లేదు తాతయ్యా! నాకోసం డాక్టర్ని తీసుకొచ్చి ఆయనే నాకన్నా ఎక్కువ శ్రమపడ్డారు" అంది గిరిజ

గిరిజ అందిచ్చిన కాఫీ కప్పు తీసుకొని శ్రీహరి కాఫీ త్రాగుతూ, ఆమెవేపే చూడ నారంభించాడు గిరిజ కూడా అతనితో అప్పుడప్పుడు చూపులు కలిపి కొద్దిగా సిగ్గుపడుతోంది

"చూడమ్మా గిరిజా! శ్రీహరి నా దగ్గర కాసేపు కూచొంటాడుగాని, నువ్వు ఇంటికి వెళ్ళిరా అమ్మా" అన్నారు సీతాపతిగారు గిరిజతో గిరిజకు వెళ్ళడం ఇష్టంలేకపోయినా, ఇంటివద్ద అత్యవసరమైన పని వుండడంవల్ల వెళ్ళింది

గిరిజ వెళ్ళిన తరువాత, శ్రీహరి ఆమెను గురించే ఆలోచిస్తూ మౌనంగా వున్నాడు. డాక్టరుగారు శ్రీహరివైపు చూస్తూ, "గిరిజ చాలా మంచిపిల్ల సుమా!" అన్నారు

శ్రీహరికి తన మనస్సులోవున్న విషయం డాక్టరుగారితో చెప్పాలనిపించింది శ్రీహరి వుద్దేశంలో గిరిజయొక్క పరిస్థితినిబట్టి, ఆమెను తను వివాహం చేసుకుంటానంటే, ఆమె తల్లి చాలా సంతోషిస్తుందనేభావం వుంది కాని గిరిజ మనస్సు కనుక్కోవడం అవసరం. అందుకు డాక్టరుగారే తగినవారు.

"డాక్టరుగారూ, గిరిజను చూసిన దగ్గర్నుంచి నా మనస్సు ఏలాగో అయిపోయిందండి ఆమెవంటి పిల్లనే పెళ్ళిచేసుకుందామని చాలాకాలంబట్టి అనుకుంటున్నాను' అన్నాడు

శ్రీహరి మాట పూర్తి కానివ్వకుండా సీతాపతిగారు, "అయితే నువ్వు గిరిజను పెళ్ళిచేసుకోవాలనుకుంటున్నావన్నమాట" అన్నారు నవ్వుతూను శ్రీహరి కూడా చిరునవ్వు నవ్వాడు

"మా నాన్నగారికి కూడా ఈ విషయం రాశాను" అన్నాడు కాస్సేపాగి శ్రీహరి, "కాని ఆమె యిష్టపడుతుందో, లేదో?" అని డాక్టరుగారివైపు చూశాడు ఆయన చిరునవ్వు నవ్వారు

"ఆ విషయాలన్నీ నేను కనుక్కొంటానులే" అన్నారు శ్రీహరి హృదయభారం చాలావరకు తగ్గింది సీతాపతిగారు ఈ విషయంలో కలగజేసుకోడానికి ఇష్టపడగానే అతనికెంతో ధైర్యం వచ్చింది కొద్దిసేపు ఇతర విషయాలు మాట్లాడాక గిరిజ అభిప్రాయం కనుక్కోమని మరొకసారి డాక్టరుగార్ని ప్రార్థించి శ్రీహరి రూముకు వెళ్ళిపోయాడు

మరునాడు శ్రీహరిలేచి, కాలకృత్యాలు తీర్చుకొని కాలేజీకి వెళ్దామని డ్రెస్సు వేసుకుంటూంటే, అతని తండ్రి రామ్మూర్తిగారు వచ్చారు తండ్రీ, కొడుకులు పరస్పరం కుశలప్రశ్నలయ్యాక రామ్మూర్తిగారు కొడుకు వ్రాసిన ఉత్తరం గురించి ప్రస్తావించారు ఆ సంబంధం విషయమే కనుక్కుందామని వచ్చానన్నారు

శ్రీహరికి తన తండ్రి తన వుద్దేశాన్ని ఆమోదించడేమోనని భయం వేసింది "ఆమె చాలా అందమైనది చాలా గుణవంతురాలు నాన్నగారూ వాళ్ల నాన్నగారు చనిపోయారు వాళ్ళు చాలా బీదస్థితిలో వున్నారు అయినా ఆ అమ్మాయే నాకు నచ్చింది" అన్నాడు

"అలాగేరా! నీమాట నేను కాదనను కానీ, కాస్త సంప్రదాయం, స్థితిగతులూ చూడాలికదా" అన్నారు రామ్మూర్తిగారు

"అవన్నీ డాక్టరుగారి నడిగి తెలుసుకోండి" అన్నాడు శ్రీహరి తన కాలేజీ టైమయిందనీ, తను వెళ్ళివస్తాననీ, అంతవరకూ తన తండ్రిని రూములో వుండమనీ, రాత్రి అన్ని విషయాలూ మాట్లాడుకుందామనీ చెప్పి శ్రీహరి కాలేజీకి వెళ్ళిపోయాడు.

రామ్మూర్తిగారు తమ ఏకైకపుత్రుడైన శ్రీహరి మాట తోసేసి, అతన్ని నొప్పించడం మంచిదికాదని ఒకవైపూ, బొత్తిగా అంత తక్కువ స్థితిలోవున్న అమ్మాయిని చేసుకోవడమా అన్న సందేహం మరొకవైపూ, మనసు ఊగులాడుతూంటే, 'ఎందుకైనా మంచిదని' సీతాపతిగారి సలహా అడుగుదామని ఆయన ఇంటికి వెళ్ళారు

మధ్యాహ్నం ఒంటిగంటకు రూముకు తిరిగి వచ్చిన శ్రీహరికి, రూములో తన తండ్రీ, ఆయనతోబాటు మరొక పెద్దమనిషి వుండడం ఆశ్చర్యం కలిగించింది

"వీడేనండి మా అబ్బాయి శ్రీహరి. అలహాబాదులో ఎం ఏ పాసయ్యాడు ఇక్కడ కాలేజీలో లెక్చరరుగా పని చేస్తున్నాడు" అని ఆ కొత్తవ్యక్తికి శ్రీహరిని పరిచయంచేసి, రామ్మూర్తిగారు శ్రీహరితో, "వీరు నారాయణరావుగారని, మన సీతాపతిగారి మిత్రులు నువ్వు చెప్పిన అమ్మాయి తండ్రి" అని అన్నారు

"ఆ! గిరిజ . . . "

"అవును మా అమ్మాయే మీరు మా అమ్మాయిని వివాహం చేసుకొనడాని కిష్టపడ్డారని సీతాపతిగారు చెప్పారు అమ్మాయి కూడా ఇన్నాళ్లూ బి ఏ. పాసయితేగాని పెళ్ళి చేసుకోనంది మొన్ననే పాసయింది "

శ్రీహరి కిదంతా అయోమయంగావుంది గిరిజ, నారాయణరావుగారి పుత్రికెలా అయిందో అతనికి తెలియటంలేదు పైగా బి ఏ పాసవడం మరీ విచిత్రంగా వుంది తన తండ్రీ, ఈ పెద్దమనిషీ కలిసి తనను వెర్రివాడినిచేసి, ఇంకో సంబంధం అంటగట్టాలని చూస్తున్నారేమో? "మీరు పొరపాటు పడుతున్నారు నేను కోరిన గిరిజ మీ అమ్మాయికాదు" అన్నాడు శ్రీహరి గట్టిగా

అంతవరకు తన చేతిలో వుంచిన గిరిజ ఫోటోను శ్రీహరి చేతికిస్తూ, రామ్మూర్తిగారు, "ఈమె ఎవరు?" అని అడిగాడు

"ఈమే గిరిజ" అన్నాడు శ్రీహరి

"చంపావురా నీ ఉత్తరంచూసి సీతాపతిగారు కూడా విరగబడి నవ్వారు ఆయనన్న మాటల్ని నువ్వు అపార్థం చేసుకున్నావు సుందర్రావుగారి కుటుంబం ఎప్పుడో ఈవూరు వదిలేశారు గిరిజ ఈవూళ్లో బి ఏ దాక చదివింది ఆమెకోసం ప్రత్యేకం ఈవూళ్లో ఆమెపేర నొక మేడ కొన్నారు నారాయణరావుగారు ఆయన ఆస్తి సుమారు ఆరు లక్షల విలువగలది సీతాపతిగారి సాయంవల్లనే వాళ్ళకు తిరిగి లభించింది అందువల్ల ఇంటిల్లిపాదికీ ఆయనంటే చాలా అభిమానం ముఖ్యంగా గిరిజకు మరీనూ" అన్నారు రామ్మూర్తిగారు

శ్రీహరికి తనెంత పొరబడిందీ తెలిసింది బీద పిల్ల అనుకున్న గిరిజ, లక్షాధికారుల ముద్దుబిడ్డన్నమాట! నిరాడంబరంగా కన్పించే ఆ యువతి బి. ఏ. పాసయింది! తన నామె వివాహం చేసుకుంటుందా? "మరి గిరిజ కిష్టమేనా?" అన్నాడు నీరసంగా.

"ఆమె అంగీకరించబట్టే నారాయణరావుగారు నిన్ను చూడటానికి వచ్చారు" అన్నారు రామ్మూర్తిగారు. శ్రీహరి హృదయంలో సంతోషం పొంగింది.

★

బిచ్చగాడు :- అమ్మా! కవళం.

ఇంట్లో ఒంటరిగా కూర్చున్న పెద్దమనిషి :- మా ఆవిడ లేదు పో.

బిచ్చగాడు :- అయ్యా కవళం అండి!

మాదల నిత్యానందం, (పుదిపట్ల)

పట్టుదుప్పటి

(27-వ పేజీ తరువాయి)

చను. గుఱ్ఱం వెంటనే గెంతుకుంది!

ఈ సారి మంచుకొండల సముద్రం కాని, జ్వాలాముఖి పర్వతం కాని అతనికి ఇబ్బంది కలిగించలేదు. అందువల్ల వాటిని సునాయాసంగా దాటి, ముసలమ్మ ఉన్న లోయ చేరుకున్నాడు!

ముసలమ్మ ద్వారం దగ్గర నిల్చొని నవ్వుతూ—"శభాష్ బాబూ! దేశంపేరు నిలబెట్టావ్!" అని మెచ్చుకుంది.

లీజె గుఱ్ఱందిగి ముసలమ్మకు నమస్కరించాడు. ఆమె లీజేను ఆశీర్వదించి, గుఱ్ఱం నోట్లోని దంతాల్ని బయటకు తీసింది. వెంటనే ఆ గుఱ్ఱం రాయిగా మారిపోయింది! ఆ దంతాల్ని లీజే నోట్లో ఉంచేసరికి అవి యథాస్థానంలో అతుక్కుపోయాయ్! తరవాత ముసలమ్మ లేడిచర్మంతో చేసిన చెప్పులజత ఒకటి లీజేకు ఇచ్చి "బాబూ! వీటిని తొడుక్కున్నావంటే క్షణంలో నీ యింటికి చేరుకుంటావ్! నీ తల్లి చాల ప్రమాదంలో ఉంది. నిన్ను చూస్తే ఆమె ప్రాణం నిలబడుతుంది" అన్నది.

లీజే వెంటనే చెప్పులు తీసుకొని పాదాలకు వేసుకున్నాడు. కను తెరచే లోపల అతను తన యింటి ద్వారందగ్గర నిల్చున్నాడు. గబ గబ తల్లి మంచందగ్గరకు వెళ్లాడు. తాన్యా ఎండుకట్టెలా మంచంమీద పడిఉంది! లీజే గుండెల మధ్యనుంచి పట్టుదుప్పటి తీసి, విప్పి, తల్లి ఎదట పెట్టి "అమ్మా! అమ్మా!" అని పిల్చాడు. తాన్యా అతి కష్టంతో కండ్లు తెరచింది!

"ఇదిగోనమ్మా నీ పట్టుదుప్పటి! చూడు!" అన్నాడు లీజె.

తాన్యా దుప్పటివేపు చూసింది. ఆమెలో వెంటనే అద్భుతమైన కొత్తశక్తి వచ్చింది! ఎండుకట్టెలా ఉన్న శరీరం - రక్తమూ, మాంసమూ అస్థువుల్తో నిండుకున్నది! లోతుకుపోయిన ముఖం, కండ్లు, నిండరి కలకలలాడయ్!

పక్కమీదనుంచి ఒక్క ఉదుటున లేచి, కొడుకును గాఢంగా కావలించుకొని, నుదుటిమీద ముద్దు పెట్టి "నాతండ్రీ! నా వరాలమూట! వాగ్దానం ప్రకారం నా ప్రాణపదమైన పట్టుదుప్పటి తెచ్చియిచ్చావా!" అని ఆనందాశ్రువులు రాల్చింది! తరవాత — "బాబూ! బయటకు పద! సూర్యరశ్మిలో నా దుప్పటి అందాన్ని యింకా బాగా చూస్తాను!" అన్నది.

ఆ తల్లీ, కొడుకూ బయటకొచ్చారు. వాకిట్లో ఆ పట్టుదుప్పటి సాపుగా పర్చారు. దానిమీద సూర్యకిరణాలు పడీపడ్డంతో వింత వింత సువాసనలు నాలుగువేపులా అలుముకున్నాయ్! ... చూస్తూ చూస్తూండగా వాళ్లున్న ఆస్థలమూ ఇళ్లూ వాకిళ్లూ మాయమైపోయాయ్! వాటి జాగాలో-ముగ్ధ మనోహర ప్రదేశం తయారైంది! చలవరాళ్ళతో కట్టిన దివ్యభవనం లేచింది! నాలుగువేపులా పుష్పఫలాల్తో నిండిన చెట్లూ, చక్కని ఉద్యానవనమూ, స్వచ్ఛ జలాల్తో నిండిన సరస్సూ, దాంట్లో రంగురంగుల చేపలూ, హంసలూ అన్నీ ఆ పట్టుదుప్పట్లో ఉన్నట్టుగా సజీవంగా - ఉన్నాయ్! పైగా-ఆసరస్సు దగ్గర పూలవనంమధ్య చక్కని అమ్మాయి నిల్చుని ఉంది! ఆ అమ్మాయి మరెవరూ కాదు! సూర్యపర్వతంమీది అప్సరసల్లో చిన్నది - 'కోఊ'!

తాన్యా ఆనందానికి మేర లేకపోయింది! ఒక్క పరుగున వెళ్ళి ఆ అమ్మాయి చేతిని పట్టుకొని భవనంలోకి తీసుకుపోయింది!

లీజే తల్లివెంట వెళ్ళి కోఊను పలకరించాడు. కోఊ సిగ్గుతో నవ్వి లోపలి గదుల్లోకి పారిపోయింది! తరవాత లీజే తన అన్నల సంగతి తల్లికి విస్తరించి చెప్పాడు. తాన్యా అది విని "ఏం చేస్తాం బాబూ? పోనీ ఎక్కడో సుఖంగా, ఆనందంగా, శాంతంగా ఉంటే చాలు!" అన్నది.

ఒక సుముహూర్తాన కోఊకు, లీజేకు వివాహమైంది! తాన్యా కొడుకుతోనూ, కోడలితోనూ శాంతి సంతోషాల్తో శేషజీవితం గడిపింది!

(చైనాదేశపు జానపదగాథ) ★

వెలకువ

(19-వ పేజీ తరువాయి)

పరిచారకులంతా ఒక్కక్షణం గోడమీది బొమ్మల్లా నిశ్చేష్టులై ఉండిపోయారు. వెంటనే వారిలో అలజడి బయలుదేరింది. అంతఃపుర వైద్యుడు ఆవేదనతో ముందుకు వస్తూ, "రాజుగారి వ్యాధి మళ్లీ వచ్చింది. దాని ఉధృతం చూస్తుంటే ఈ సారి రాజుగారికి నయం అవుతుందో లేదో భయంగా ఉంది. ఏమైనా దీని కంతటికీ కారకుడు ఈ ముసలి వర్తకుడు. రాజుగారికి చెండ విషాన్ని ఇచ్చాడు. వీడు తప్పించుకుపోకుండా వెంటనే కట్టి బంధించండి" అని ఆజ్ఞాపించాడు.

భటులు వృద్ధుని చుట్టుముట్టారు. కానీ అతడు చలించలేదు. కోపంతో భటుల నాయకుడు ముందుకి దూకి వర్తకుని గడ్డం పట్టుకుని పైకి లేవదీయబోయాడు. కానీ గడ్డంతోపాటు వృద్ధుని తల ఊడి వచ్చి భటుని చేతిలో వ్రేలాడింది. ఆశ్చర్యంతో దగ్గరికెళ్తే అతని దేహం లోపల బోలుగా, శూన్యంగా ఎండిపోయిన చెట్టు బోదెలా ఉన్నది. నిర్ఘాంతపోయి ఒకరినొకరు చూసుకున్నారు.

"ఇది ఎవడో ఒక రాక్షసుడు రాజుగారిమీద పన్నిన పన్నాగం" అన్నాడొకడు.

"ఏమో పూర్వజన్మలో చేసిన పాపాలకు రాజుగారిని ఒక ఘడియ స్వప్నంతో శిక్షించడానికి భగవంతుడే ఈ రూపంలో వచ్చాడేమో!" అన్నాడింకొకడు. ★

'యం' లు కలిపి వ్రాశారు. ఈవిధంగా ఐస్‌లాండిక్ లిపిలో పధ్నాలుగవ శతాబ్దంవరకూ వ్రాసేవారు. ఈ వ్రాతప్రతికీ పుస్తకానికీ మధ్య రెండు శతాబ్దాలైనా గడిచి ఉండాలి."

ఇంతవరకూ ఆయన చెప్పింది న్యాయంగానే ఉందని ఒప్పుకుంటాను

"ఈ పుస్తకం తర్వాతి యజమానులెవరో ఈ 'క్రిప్టోగ్రామ్' గీసిఉంటారు. కాని వారెవరు? వ్రాతప్రతిలో ఒక్క చోటైనా పేరు రాయకుండా ఉండిఉంటాడా?"

మా పెదనాన్న కళ్ళజోడు సర్దుకుని ఒక పెద్ద భూతద్దంతో పుస్తకం ముందు పేజీలను సూక్ష్మంగా పరీక్ష చేయటం మొదలుపెట్టాడు. రెండవపుట వెనుకవైపు చిన్న సిరామరకవంటిది కనిపించింది. ఇంకా జాగ్రత్తగా పరిశీలించగా సగం చెరిగిపోయిన అక్షరాలు కొన్ని కనిపించాయి. ఇదేదో వింతగా ఉందన్నాడు మా పెదనాన్న భూతద్దంతో మరికొంచెం పరీక్ష చేయగా వాటి స్వరూపం ఈ విధంగా ఉందని తేలింది.



—రూనిక్ అక్షరాలు కాబట్టి తడుముకోకుండా చదివేశాడు

"అర్నెసాక్నుస్సెమ్! ఆహా ప్రశస్తమైన పేరు కదా—ఐస్ లాండిక్ పేరులే—పదహారవ శతాబ్దపు తత్వ శాస్త్రజ్ఞుడు, రససిద్ధుడు"

విస్మయంతో మా పెదనాన్నవైపు చూశాను.

"ఈ రససిద్ధులున్నారే, అవిసెన్నా, బాకన్, లుల్లీ, పార్‌సెల్సస్ మొదలైనవారు, వారి కాలానికి నిజమైన శాస్త్రజ్ఞులు వాళ్ళు కనిపెట్టినవి మనకింకా ఆశ్చర్యం కలుగజేస్తాయి. తను కనిపెట్టిన అద్భుత మేదైనా ఈ 'క్రిప్టోగ్రామ్'లో సాక్నుస్సెమ్ దాచాడేమో? అంతే అయితీరాలి, అయి ఉంటుంది!" అన్నాడు

ప్రొఫెసర్‌గారి భావనపైన ఈ సిద్ధాంతం ప్రభావం వర్ణించలేము.

"అంతే అయిఉంటుంది. కాని ఇంత అద్భుతాన్ని ఇలా రహస్యంగా ఉంచటంవల్ల శాస్త్రానికి కలిగిన లాభం ఏమిటి?" అని అడిగాను ధైర్యం చేసుకుని!

"ఎందుకు? ఎందుకా? నాకు మట్టుకేం తెలుస్తుంది? శనిగ్రహం చుట్టూ వలయాలు కనిపెట్టిన 'గలీలియో' ఎవరికీ తెలియనీకుండా దాచలేదా? మనకే తెలుస్తుందిగా. చూస్తూ ఉండు ఈరహస్యం భేదించేవరకూ నాకు నిద్రాహారాలులేవు."

"అయ్యో బాబోయ్!" అనుకున్నాను.

"నీకూ కూడా, ఆక్సెల్" అన్నాడు ఆయన.

"ఇద్దరివంతూ తినటం మంచిదయింది" అని నాలో నే ననుకున్నాను.

"ముందు మనం చెయ్యవలసిన పని, ఇందులోని భాష ఏమిటో కనిపెట్టటం. అదేమంత కష్టం కాదనుకుంటాను."

అనగానే ముఖం పైకెత్తి చూశాను. మా పెదనాన్న స్వగతం ఆపకుండా సాగిపోయాడు:

"చాలా సులభం. ఈ పుస్తకంలోని మాట

(25-వ పేజీ తరువాయి)

ముప్పయిరెండక్షరాలలోనూ డబ్బయితొమ్మిది హల్లులూ, ఏభైమూడు అచ్చులూ. దక్షిణ ఐరోపా దేశాల భాషలలో అచ్చులకూ, హల్లులకూ ఈ ప్రమాణం ఉంటుంది అంటే ఈ ప్రాంతం భాషే నన్నమాట."

ఆయన అనుమానాలు సరియైనవే ననిపించాయి నాకు.

"కాని ఏ భాష?" అని ప్రశ్నించాడు.

దాని సమాధానం మా గురువుగారికే వదిలివేశాను ఇంతదాకా తానొక పెద్ద తార్కికుడనని నిరూపించాడు.

"సాక్నుస్సెమ్ పెద్ద పండితుడు. తన మాతృభాష వాడలేదంటే పదహారవ శతాబ్దంలో నాగరికులు వాడే భాష వాడి ఉండాలి—లాటిన్ భాషన్నమాట. నా వూహ గనక తప్పయితే, స్పానిష్, ఫ్రెంచ్, ఇటాలియన్, గ్రీక్, హిబ్రూలలో ఏదైనా అయి ఉంటుందేమో చూస్తాను. అయినా పదహారవ శతాబ్దంవారుసాధారణంగా లాటిన్‌లోనే రాసేవారు. అందుచేత ఇది లాటిన్ అని గట్టిగా చెప్పగలను."

కుర్చీలోనుంచి ఎగిరిపడ్డంత పని చేశాను. లాటిన్ భాషలో నాకు ప్రవేశం ఉన్నది. ఈ అక్షరాల కలగాపులగానికీ, 'వెర్జిల్' వాడిన సున్నితమైన భాషకూ సంబంధం ఉన్నదంటే నమ్మలేకపోయాను.

"ఆ, లాటిన్‌లోనే. కాని కలిసిపోయిఉంది."

"అలా అన్నావు బావుంది. దాన్ని సరిచెయ్యగలిగావంటే నిజంగా గట్టివాడవ్ అవుతావు పెద్దనాన్నా!" అని నాలో నే ననుకున్నాను.

"మరి కొంచెం జాగ్రత్తగా పరిశీలిద్దాం" అంటూ మా పెదనాన్న ఆ అక్షరాలకు సంబంధించిన వివరాలేవేవో చెప్పుకుంటూపోయాడు. నా అభిప్రాయం ఏమిటని అడిగాడు. నేను సమాధానమివ్వకుండా గోడకి తగిలించిఉన్న గ్రౌబెన్ పటంవంక చూస్తూ కూర్చున్నాను. ఆమె అప్పుడు 'ఆల్టోనా'లో బంధువులను చూడటానికి వెళ్ళింది. ఆమె లేకపోవటం నాకు విచారం కలిగించిందంటే మే మిద్దరం ఒకరి నొకరు ప్రేమించుకున్నామని వేరే చెప్ప నక్కరలేదనుకుంటాను ఈ సంగతి మా పెదనాన్నకు తెలీదు. భూగర్భ శాస్త్రజ్ఞుడికి ఇవన్నీ ఎక్కడ తల కెక్కుతాయి? గ్రౌబెన్ చాలా అందమయిన అమ్మాయి. బంగారురంగు జుట్టు, నీలంకళ్ళతో కొంచెం గంభీరంగా ఉండేది. కాని నన్ను నిజంగా ప్రేమించింది. ఇక నేను గ్రేబెన్‌ను ఆరాధించేవాడిని—ట్యూటానిక్ భాషలో ప్రేమ విషయంలో ఇటువంటి మాటప్రయోగింపవచ్చునా అని అనిపించినా సరే! ఈ ఫిన్‌లాండ్ అమ్మాయి బొమ్మ నన్ను ఈ వాస్తవిక ప్రపంచంలోనుంచి, ఒక్క క్షణంలో స్వప్నలోకంలోకి మార్చివేసింది.

మే మిద్దరం కలిసి ఆడుకొనటం, చదువుకొనటం జ్ఞాపకం వచ్చాయి. ప్రతి ఉదయం నేను మా పెదనాన్న అమూల్య శిలాఖండాలను సక్రమంగా అమర్చి వాటి పేర్లు కాగితాలమీద వ్రాసి అతికిస్తూ ఉంటే వచ్చి సహాయం చేసేది. అసర్ 'ప్రొఫైన్' (మిస్ గ్రౌబెన్ భూగర్భశాస్త్రంలో ఎటువంటివారితోనైనా సరితూగగలదు. శాస్త్రంలో క్లిష్టమైన సమస్యలను క్షుణ్ణంగా అనుశీలన చేసేది. కలిసి చదువుతూ మే మిద్దరం ఎన్ని తియ్యని గంటలు గడిపేవారం! అందమయిన ఆమెచేతులు స్పృశించేరాతి ముక్కలను చూస్తే నా కెంతో ఈర్ష్యగాఉండేది!

ఆటవిడుపు రాగానే 'ఆల్సర్' వెంబడి చెట్ల క్రింద పరిగెత్తుకుని సరస్సు తీరంమీదనే తారు వేసి నల్లగాఉన్న ఒక పాత 'మిల్లు' చూడటానికి వెళ్ళేవారము. దారిలో చెట్టాపట్టాలు వేసుకుని మాట్లాడుకుంటూ నడుచుకుని పోయేవారము. నేను చెప్పేవి విని నవ్వేసేది. ఇలాగ 'ఎల్బె' ఒడ్డు చేరుకుని, అక్కడ పెద్ద తెల్ల కలువలమధ్య తేలుతున్న హంసలను పలుకరించి, స్టీమ్ లాంచిలో ఇంటికి తిరిగి వచ్చేసేవాళ్ళము.

నేను కంటున్న కలలో ఈ ఘట్టం వచ్చిందో లేదో మా పెదనాన్న పిడికిలితో బల్లగుద్ది, తిరిగి ఈ ప్రపంచంలోకి పిలిచాడు

"ఇదిగో ఇటు చూడు, మాటలలో అక్షరాలు కలగాపులగమయిపోవాలంటె వాటిని అడ్డంగా రాసేబదులు నిలువుగా రాస్తావుకదా!" అన్నాడు.

"బావుంది!" అనుకున్నాను.

"వేసి చూద్దాం. ఆక్సెల్, నీకు తోచినదేదైనా ఈ కాగితం ముక్కమీద రాసి అడ్డంగాకాక, నిలువుగా ఒక్కొక్క పంక్తిలో అయిదారు అక్షరాలు ఉండేట్లు చూడు."

వెంటనే ఇలా వ్రాసేశాను :

ప్రి బె ద గా
య న్ య ప్రే
మై ని పూ మి
న న్ను ర్వ స్తు
గ్రౌ హ్వ కం న్నా ను

దాన్ని చదవకుండానే ప్రొఫెసరుగారు, 'మంచిది. ఇప్పుడు ఈ మాటల్ని అడ్డంగా సర్దు" అన్నాడు. అలా చెయ్యగా ఈ క్రింది 'వాక్యం' వచ్చింది.

"ప్రి బె ద గా య న్ య ప్రే మై ని పూ మి న న్ను ర్వ స్తు గ్రౌ హ్వ కం న్నా ను."

"అమోఘంగావుంది!" అంటూ ప్రొఫెసర్ గారు కాగితంముక్క నా చేతిలోనుంచిలాక్కున్నాడు.

"ఇప్పటికే ఆపాత పుస్తకం పోలికలు వచ్చేశాయ్."



ఆయన చెప్పింది బహు గడుసుగా ఉన్నాయని ఒప్పుకొనక తప్పిందికాదు.

"ఇక నువ్వు రాసింది చదువుతాను—అందులో ఏముందో నాకు తీలీదుగా!"

"ప్రియమైన గ్రౌబెన్. హృదయపూర్వకంగా నిన్ను ప్రేమిస్తున్నాను" అని చదివేశాడు. ఆశ్చర్యంగా-నాకంటేకాదనుకోండి-"ఏమిటిది!"అన్నాడు.

అవును ఆలోచించకుండా ఈ ప్రేమికుడు ఆ వాక్యం వ్రాసేశాడు.

"వోహో! గ్రౌబెన్‌ను ప్రేమిస్తున్నావన్న మాట!" అన్నాడు మా పెదనాన్న, నే నతని రక్షణలో ఉన్నానని సూచించే గొంతుకతో.

"అవును. . . . .కాదు!" అని తడబడ్డాను.

"వోహో! గ్రౌబెన్‌ను ప్రేమిస్తున్నావన్న మాట!" అని మళ్ళీ యాంత్రికంగా అన్నాడు "సరే, ఈ పద్ధతినే ఆ పాత పుస్తకానికి ఉపయోగించి చూద్దాం!"

మళ్లీ తన ఆలోచనలలో మునిగిపోయిన మా పెదనాన్న నేను అవివేకంగా వ్రాసిన మాటలు అప్పుడే మర్చిపోతున్నాడు. అవివేకంగా, అనే మాట వాడటంలో అర్థం లేకపోలేదు. మేధాసంపన్నుడయిన ఈ పండితుడు హృదయానికి సంబంధించిన విషయాలను ఎలాగ అవగాహన చేసుకోగలడు! కాని అదృష్టవశాత్తు ఆ వ్రాతప్రతిలో మునిగిపోయాడు.

త్వరలో తను, ముఖ్యమైన పరిశోధన చేస్తున్నాననేమో, మా పెదనాన్న కళ్ళు జోడులోనుంచి మెరవటం ప్రారంభించాయి. చర్మపత్రం చేతిలోకి తీసుకుంటూఉండగా వేళ్ళు వణికాయి. చివరకు ధైర్యంగా దగ్గి, గంభీరమయిన గొంతుకతో ఆ పత్రంమీద అక్షరాలను వరుసగా చదివాడు.

ముగించిన తర్వాత కూడా నాకేమీ అర్థం కాలేదు. అక్షరాల వరుస చూసినా నాకేమీ స్ఫురించలేదు. ప్రొఫెసర్‌గారే ఏదైనా 'లాటిన్' వాక్యం ధారాళంగా చదువుతాడేమోనని ఎదురు చూశాను.

కాని—అలా చేస్తాడని మాత్రం ఎవరనుకోగలరు! ఆయన బలమైన పిడికిలి దెబ్బతో బల్లను అదరగొట్టాడు. సిరా ఒలికింది. నా చేతిలో కలం జారి పడిపోయింది.

"ఇదికాదు!" అని అరిచాడు మా పెదనాన్న. "అర్థం పర్థం లేకుండా ఉందే!"

గదిలోనుంచి బయటకు ఎగిరి, ప్రళయం విరుచుకుపడ్డట్లు మెట్లుదిగి, వీధిలోకి గంతువేసి, అతి వేగంగా దౌడు తీసుకుని వెళ్ళిపోయాడు.

* * *

మళ్ళీ వెళ్ళిపోయారా!" అని అరుస్తూ మార్థా వీథివాకిలివైపు పరుగెత్తుకుని వచ్చింది. ప్రొఫెసర్‌గారు దానిని మూసిన విసురుకి ఇల్లంతా అదిరిపోయింది.

"ఆహా!" అన్నాను. వెళ్ళిపోయాడు.

"మరిభోజనం మాటేమిటి?" అన్నది ఆవృద్ధ పరిచారిక.

"భోజనం చెయ్యడు!"

"పోనీ రాత్రికేదైనా ఫలహారమో?"

"అదీ చెయ్యడు."

"అయ్యో, మీ అంటున్న దేమిటి?" అన్నది మార్థా చేతులు కలుపుకుంటూ.

"ఏమీలేదు మార్థా. ఆయనకేకాదు, ఈ ఇంట్లో తక్కినవారికి కూడా ఇక తిండి లేదన్నమాటే! మా పెదనాన్న శ్రీ లిడెన్‌బ్రోక్‌గారు ఆపాత సమస్య పరిష్కారం చేసేవరకూ మనమంతా ఉపవాసం చెయ్యాలంటున్నాడు—అదేమో ఎవరూవిడగొట్టలేనిచిక్కు!"

"మనమంతా తిండిలేక మాడిపోవాల్సిందే!"

మా పెదనాన్న నిరంకుశ స్వభావం తెలిసిన నాకు ఇదీ జరగవచ్చుననిపించినా, పైకి 'అవు'ననే ధైర్యం లేకపోయింది.

మార్థా నిజంగానే దిగులుపడిపోయి, నిట్టూరుస్తూ వంటగదివైపుకి వెళ్ళిపోయింది.

పోనీ గ్రౌబెన్‌తో అంతా చెప్పేద్దామా అనుకున్నాను. కాని ఇల్లు కదలడం ఎట్లా? ప్రొఫెసర్‌గారు ఏ క్షణంలో ఇంటికి తిరిగి వస్తారో! ఆయనకు నాతో పనేదైనా ఉంటే? 'ఒడిపస్' (Oedipus) కూడా భేదించగలడా అనే ఈ సమస్యలోనే మళ్ళీ మునిగిపోతే? పిలవగానే నేను రాకపోతే ఇంకేముంది?

ఇంట్లోనే ఉండిపోవటం ఉత్తమం అనిపించింది. బెసాన్‌సోన్‌నుంచి ఒక శాస్త్రజ్ఞుడు కొన్నిధాతువులు పంపాడు. వాటిపేర్లు కాగితాలపైన వ్రాసిఅతికించి గాజు పెట్టెలలో అమర్చడం మొదలుపెట్టాను.

కాని నా మనస్సు ఈ పనిమీద నిలవలేదు. ఆ పురాతన వ్రాతప్రతిమీదనే పోసాగింది. ఏదో విపత్తు సంభవించపోతున్నదనే భావంతో మనస్సు వికలమయిపోయింది.

మరొక గంటలో ధాతువులన్నీ అరలలో అమర్చివేశాను. ఒక పెద్ద కుర్చీలో కూలబడి కొంచెం విశ్రాంతి తీసుకున్నాను. 'నా పైప్' ముట్టించుకుని పొగ వదులుతూ ఆలోచనలో పడిపోయాను.

ఇందాకటి అక్షరాలతో మాటలు ఏర్పరాచాలని ప్రయత్నించాను.

నా ప్రయత్నం సఫలమయింది! అక్షరాలన్నిటినీ సక్రమంలో వ్రాయగా వచ్చిన వాక్యంచూసి భయవిహ్వలుడనయ్యాను. ఏమిటీ! ఒక మానవుడు ఇంత సాహసంగా చొచ్చుకునిపోవటం నిజంగా. . . .

"అమ్మయ్యో!" అని ఎగిరిపడ్డాను. "పెదనాన్న కసలీ సంగతే తెలియకూడదు! మనమూ అదే యాత్రమీద బయలుదేరితీరాలంటాడు. తనూ ప్రయత్నించందే వదలడు! ఆయన్నాపగలిగే దెవరు? నన్ను కూడా వెంట తీసుకువెడితే ఇంక తిరిగిరావటమంటూ ఉండదు! ముమ్మాటికీ తెలియకూడదు!"

నాలో కలిగిన ఆవేశాన్ని మాటలతో వర్ణించటం కష్టం. "వీల్లేదు. అదెన్నటికీ జరగటానికి వీల్లేదు" అనినిశ్చయించుకున్నాను. "ఈవ్యూహ ఈయన తల ప్రవేశించనే కూడదు! తిప్పి తిప్పి చూసి ప్రమాదవశాత్తయినా రహస్యం కనిపెట్టేస్తాడేమో? ఈ వ్రాతపతిని నాశనం చేస్తాను!"

గదిలో (చలిమంట) నిప్పు పూర్తిగా ఆరిపోలేదు. ఆ కాగితంముక్క, సాక్నుస్సెమ్ చర్మపత్రం రెండూ బొగ్గులమీద వేసి, వాటి భయంకర రహస్యాన్ని నాశనం చెయ్యపోతూఉండగా గది తలుపు తెరుచుకుంది.

మా పెదనాన్న లోపలికి వచ్చాడు. (సశేషం)

కవిసార్వభౌముడు

(23వ పేజీ తరువాయి)

తెచ్చుకొని, "తమకు కొండవీటి విద్యాధికారి శ్రీనాథ భట్టు మన నగరమునకు వచ్చినది తెలిసినదా?" అనెను.

"ఎవరో? మా దర్శనమునకు రాలేదే. అతని పక్షమున నీవేమైన విన్నవింతువా?"

"కాదు, కాదు—తమతో వివాదమునకు వచ్చి నాడట."

"అందుకు మీ రందరు భయభ్రాంతులైనారా? అతని విద్యా గంధము ఎంత కణమో తెలిసికొంటిరా?"

"గురుదేవా, హర్షనైషధకావ్యమును శృంగార నైషధమనుపేర గొప్పగా నాంధ్రీకరించినాడు. ఆ కావ్యప్రతులు ఆంధ్రదేశమందంతట వందలకొలది ప్రచారమైనవి."

"మాతో ఆంధ్ర భాషాకవిత్వము చెప్పుటలో వివాదపడునా? అశ్మైనచో జితోస్మియందుము— నీకు దేశభాషాభిమానము వదలిననే కాని సంస్కృత ములో శాస్త్రమర్యాదల శిఖరము లందుకొనుట అసాధ్యము! సరేనా!"

దానితో నాంధ్రశిష్యుడు తలవంచుకొనగా కర్ణాటశిష్యు డందుకొనెను. "అట్లుకాదు గురు దేవా! ఆయన సంస్కృతములో కవిత్వము నిరర్గ ళముగా చెప్పగలడు. అనేకశాస్త్రములలో విద్వాం సుడు కూడ నట"

"అనేక శాస్త్రములా? ఏమేమి శాస్త్రములు?"

"వేదము, శ్రౌతము—"

"సరిసరి. మీ పంచద్రావిడులకు వేదము శ్రౌతము వర్జించినవారియందు గౌరవము విప రీతము. మాకును గౌరవమే. మా దర్శనమునకు వచ్చినచో యథోచితముగా సమ్మానించి నగరము లోని పెద్దలకు చెప్పించి దారిద్ర్యము తొలగింప జేసెదము"

కర్ణాటశిష్యుడు తలవంచుకొనగా మహారాష్ట్ర శిష్యు డందుకొనెను. "అంతేకాదు గురుదేవా, రాజ కవివలె వచ్చినాడుకాని శ్రీనాథుడు యాచకుడుగా రాలేదు. వ్యాకరణశాస్త్రములో నిధియట!"

"ఆంధ్రభాషకు వ్యాకరణము కూడ నున్నదా?"

ఆంధ్రశిష్యుడు అభిమానముతో నందుకొనెను. "లేకేమి? ఆంధ్రశబ్ద చింతామణి అథర్వణకారికావళి సంస్కృత భాషలోనే బహుకాలముక్రిందటనే పుట్టినవి. వానిలో సంస్కృత వ్యాకరణములో లేని విశేషము లున్నవి—శ్రీనాథుడు సంస్కృత వ్యాకరణముకూడ క్షుణ్ణముగా నభ్యసించెను"

"ఆతని సంస్కృతవ్యాకరణ పాండిత్యము మాట అటుంచి మీ ఆంధ్ర వ్యాకరణ విశేషములు ఒకటి రెండు చెప్పు!"

ఎఱ్ఱవడిన ముఖముతో నాంధ్రశిష్యుడు "విశ్వశ్రేయఃకావ్యమ్,తదదోషౌపరిష్కృతౌ చ వాగర్థౌ, సిద్ధిర్లోకాద్వృశ్యా" కావ్యమ్ తదదోషౌ పరిష్కృతౌ చ వాగర్థౌ—సిద్ధి ర్లోకా ద్వృశ్యా అని విరమించెను

అది విన్న యరుణగిరి నాథుని ముఖము వినో దముతో వికసించి, అరుణగిరిపై బాలభాను డుద యించినప్పటివలె మనోహరమయ్యెను. "కావ్య ప్రయోజన స్వరూపములు చెప్పుటకు మాకు వేరుగా ఉద్భటశాస్త్ర మున్నది. అది ఆంధ్రభాషలో లేదు. కావున దానిని కలిపి కలగాపులగముచేయుట మీ ఆంధ్ర భాషా శబ్దశాసనములో విశేషమే. ఇక రెండ వది. పాణిని మహర్షి వైదిక లౌకిక భాషలకు రెండిం టికి వ్యాకరణము చేసెను. ఆంధ్రములో వేదము లేనందున "సిద్ధిర్లోకా ద్వృశ్యా' అని సూత్రించిన మీ వ్యాకర్త కొంత బుద్ధిమంతుడే. మా వ్యాకరణము వైదిక లౌకిక భాషలది. మీది కేవలము లౌకిక భాషది. అదే విశిష్టతయా?—నీవు నీ భాషాభిమానము వదలిననేగాని శాస్త్రమర్యాదలు తెలిసికొనలేవు."

మరల నాంధ్రశిష్యుడు తలవంచుకొనగా ద్రావిడశిష్యు డందుకొని, "శ్రీనాథుడు ఉద్భట శాస్త్రములోనను, ఇతరశాస్త్రములలో గూడ విద్వాంసుడట" అనెను.

డాక్టరు: మీ భర్తగారికి మరేమీ ఫరవాలేదు. బాగా విశ్రాంతి అవసరం. ఇదిగో నిద్ర పట్టటానికి మాత్రలు.

రోగి భార్య: ఇవి ఎప్పు డెప్పుడివ్వమంటారు ఆయనకి?

డాక్టరు:-అవిఆయనక్కాదు. మీకు.

ఎ. ఎస్. రత్నం (విశాఖపట్నం)

అరుణగిరినాథుడు దర్పముతో "ఉద్భట శాస్త్రమా, అది మా గౌడుల సొమ్ము పూర్వము మా కాశీశ్వరమిశ్రులయొద్ద ఉద్భటశాస్త్రములో ఏ రహస్యలేశమో గ్రహించితినను గర్వముతో, విశ్వేశ్వరు డను ఆంధ్రుడు మాతో వాదింప సాహసించెను. మాచే పరాభవముపొంది పారిపోయి రాజాచల గుహలలో తలదాచుకొని, అక్కడ తలయెత్తి ఇప్పుడు పండితు డనిపించుకొనుచున్నాడట. ఎరుగుదువా?" అనెను.

మరల కర్ణాటశిష్యు డందుకొని "శ్రీనాథుడు వచ్చినది రాజాచలమునుండి కాదు, సర్వజ్ఞ చక్రవర్తి యగు కొండవీటి ప్రభువు ఆస్థానమునుండి" అనెను.

డిండిముడు గొంతు సరిచేసికొనుచు సకిలించి, "మీ కర్ణాటులకు బిరుదాటోపము లన్న భయము. ఇక్కడ పూర్వము వామనుడను కవిబ్రువు డుండెడి వాడు. అతడు మా 'యోగానందప్రహసనము'ను అనుకరించి 'శృంగారభూషణ భాణము' వ్రాసి విద్వత్సభలో ప్రదర్శించి మాయెదుట తలయెత్త సాహసించెను. ఆ భాణములో మేము శబ్దశాస్త్ర రీత్యా ఉద్భటశాస్త్రరీత్యా నూరు దోషములు చూపి ఆ వామనుని సార్థకనాముని గావించితిమి. అతడు మాకు పాదాక్రాంతుడై లోకముడిచి పారిపోయి, అల్పరాజ్యుడగు కొండవీటిప్రభువును రఘుమహారాజు నంతవానిగాజేసి భట్టువలె పొగడుచు గద్యకావ్య మొకటి వ్రాసి, భట్టబాణుడని గద్యకవి సార్వభౌము డని బిరుదములు తగిలించుకొన్నాడట—మీరు మాకైనే డేదో అలజడిపడి వచ్చినట్లున్నారు. మా శక్తి మాకే ఎరుక. ఆ గంగాప్రవాహము మా సర్వాంగములలో ప్రసరించుచున్నవారము — మహేశ మకుటీకోటీరకల్లోలినీ కల్లోలప్రతిమల్లసూక్తి విభవైర్ద్వేష్యాన్ విదేష్యామహే! అలమలమ్!" అనెను.

శిష్యులందరు నిర్వాక్కులై నమస్కరించి సెలవుతీసికొనిరి. అంతలో నింటిలోనుండి కుమా రుడు రాజనాథకవి వచ్చి, తండ్రి పాదములకు నమ స్కరించెను. రాజనాథుడు విద్వాంసుడు, కవి. తండ్రితరువాత నతడే వంశానుగతముగావచ్చు చున్న డిండిమాది గౌరవములకు వారసుడు కావలసి యున్నాడు. ఆతడు తండ్రికి ఇష్టములేని విషయ ములు శాంతముగా చెప్పగలడు. ఇప్పు డాత డిట్లు తండ్రికి విన్నవించెను.

"ఈమధ్య విన్న విషయములు నా కించుక వెను బాటు కలిగించుచున్నవి. తమరు పెద్దలైనారు. శరీరపాటవముతోపాటు, జ్ఞాపకశక్తి మందగించు చున్నది. పూర్వము సర్వము జిహ్వాగ్రమం దుండెడిది. ఇప్పుడు అధ్యాపనమునకు పూర్వము గ్రంథ మొక మారు చూచుకొనుచున్నారు. వెనుకటి ధారణాశక్తి ఇప్పుడును కలదను ధైర్యము కూడదు.

"ఈమధ్య దైవజ్ఞులను విచారించితిని. మీకు షష్టిపూర్తి ఐనది. ఉగ్రరథశాంతి చేసికొనలేదు. ఆ కారణమున—నేను నా నోటితో చెప్పలేకున్న దోషము రానగునని దైవజ్ఞులు సూచించినారు."

"ఆ వచ్చిన శ్రీనాథభట్టు సామాన్యుడుగా తోచదు. విద్వాంసుడేకాక, నీతికోవిదుడుగా కన బడుచున్నాడు. ఏ శాస్త్రమూ క్షుణ్ణముగా అధ్య యనము చేయకున్నను, అన్నిటిలోను మిడిమిడి జ్ఞానము కలిగి — ఏభాషయు సరిగా రాకున్నను అన్ని భాషలు వచ్చినట్లు నటించుచు ఈ నగరములోని బహు భాషాకవులను చేరదీసి రాజపురుషులను భ్రమ కొల్పుచు గౌరవము సంపాదించిన ముమ్మ కవిని తమ రెరుగుదురుగదా! అతనికి తమయందుగల అసూయా ద్వేషములుకూడ విదితమేకదా! తమరు ఢక్కావైభవముతో వీధిలో వెళ్ళుచున్నంతనే తన యింటి తలుపులు, కిటికీలు మూయించుట చూచుచున్నారుగదా! ఈ శ్రీనాథుడు ఇక్కడికి వచ్చిన మరునాడే ముమ్మకవిని దర్శించి ఆతని యింట కలంజభక్షణ మొనర్చి వచ్చి ప్రాయశ్చిత్తా దులు చేసికొన్నాడు—"

కుమారుని దీర్ఘోపన్యాసము విసుగుతో విని అడ్డువచ్చి, "అయితే మనకా కలంజభక్షకునితో వాదము భయకారణమందువా?" అని తండ్రి పలికెను.

"కాదు కాదు ఆంధ్ర బ్రాహ్మణులు కలంజ భక్షకులు కారు. ఆతడు ఒంటరిగా రాలేదు. విద్వాం

కవిసార్వభౌముడు

సుల నెందరినో తోడు తెచ్చుకొనినాడు అతని విడిది ప్రభువు ఆస్థానమువలెనే యున్నది. మన మాతని నిర్లక్ష్యముచేయరాదు.''

''నాయనా, ఆ పండితులందరు కలసి తమ తమ నేర్చిన శాస్త్రములు ఒక్కొక్కటే అందించి నాతో వాదముచేయుంతు రందువా?—నీ కొక రహస్యము చెప్పెద విను మీమాంస రానివారు వేదార్థనిర్ణయము చేయలేరు. అట్లే వ్యాకరణ శాస్త్రమేమి, ఉద్భట శాస్త్ర (అలంకార శాస్త్రమునకు ఉద్భట శాస్త్రమని నామాంతరము.) మేమి, తక్కిన శాస్త్రములేమి—న్యాయ వైశేషిక శాస్త్రసూక్ష్మములు తెలిసిన వారితో ఇతరులు వాదింపలేరు. మనకున్న బలము న్యాయవైశేషికములలో!''

రా. నా. : నిజమే. ఆ శ్రీనాథుడు న్యాయవైశేషికములేకాక, సాంఖ్యదర్శనముకూడ సంపూర్ణముగా అధ్యయనముచేసినాడట !

అ. గి. నా : ఈ దక్షిణదేశములో మేముగాక న్యాయ వైశేషిక దర్శనములు అధ్యాపనము చేయ గలవా రున్నారా? ఈ పంచద్రావిడులకు అవి అబ్బవు. మన శిష్యులను చూచుట లేదా, అబ్బబ్బా!

రా. నా. · నిజమే ! న్యాయవైశేషికములలో మన గౌడులదే పై చేయి. ఆమధ్య నవద్వీపము నుండి రామేశ్వర యాత్రకు వెళ్ళుచున్న హరిమిశ్రులను కొండవీటిలో బహుకాలము నిలువ ప్రార్థించి, వారికడ శ్రీనాథుడు మరికొందరితో పాటు న్యాయ వైశేషిక సాంఖ్య దర్శనములను అధ్యయనము చేసినాడట.

(హరిమిశ్రుడు జయదేవుని గురువు, పినతండ్రి. జయదేవుడు, అతని సహాధ్యాయుడు వాసుదేవ సార్వభౌముడు, వాసుదేవుని శిష్యులు గౌరాంగ చైతన్యాదులు నలుగురును గంగేశుని తత్త్వచింతామణిపై వ్యాఖ్యానము మొదలగు ప్రసిద్ధ న్యాయ శాస్త్రగ్రంథములు రచించిరి.)

ఆ మాటలు విని అరుణగిరినాథుడు ఆశ్చర్యముతో ఒక్కసారిగా నోరు కన్నులు పెద్దగా తెరచి ''హరిమిశ్రాచార్యులవద్దనే? ఆఁ? నిజమే? ఆఁ—నాయనా, ఈ ద్రావిడులకు ఆ శాస్త్రములు ఎవరు చెప్పినా అబ్బవోయీ, భయపడవద్దు'' అని తెప్పరిల్లుకొని పలికెను.

రా. నా. . నాకును భయములేదు. తమకు కొంచెము తొందరపాటు. ఆ శ్రీనాథుడు తమరిని మోసగించుటకు కుటిలముగా ఏమి వలపన్నునో అని నా భయము నేను మన కక్కడి యగ్రహారముల రాబడిభాగము తెచ్చుకొనుటకు కృష్ణాతీరమున మందడగ్రామాదులకు రెండు రోజులలో తప్పనిసరిగా బయలుదేరవలసివచ్చినది. రెండు నెలలవరకు తిరిగి రాలేను. వచ్చినవెంటనే ఉచిత వైభవముతో తమకు ఉగ్రరథశాంతి జరిపించు యత్నములు చేసెదను. ఈమధ్య తమరేమియు ఆ శ్రీనాథుని విషయము పట్టించుకొనక జాగరూకులై యుండ వేడెదను.

ఈ సంభాషణము జరిగిన రెండురోజులకు రాజనాథకవి బయలుదేరెను. ఆతర్వాత రెణ్ణాళ్లకే లింగన సోమయాజి అతిరాత్రక్రతువు చేయనుండెను. దానికి అరుణగిరినాథునకు ఆహ్వానము వచ్చినది. లింగనసోమయాజి వృద్ధుడు; విద్యానగరమున విద్వల్లోకమునకేకాక, మహామాత్యాది రాజపురుషుల కందరికిని మహాతపస్వియని ఆతనియెడల పూజ్యభావము కలదు. పంచద్రావిడులు చేయు క్రతువులలో గౌడులు ఋత్విక్కులుగా నుండుటకాని వారితో సహభోజనము కావించుటకాని ఆచారము కాదు. అది కూడ సమీపముననే తుంగభద్రాతీరమున జరుగుచున్నది. దానిని చూచుటకు నగరప్రముఖులందరు వత్తురు. విద్యానగర విద్యాధికారియైన తాను వెళ్ళకుండుట భావ్యముకాదు. అందువలన లాంఛనప్రాయముగా వెళ్ళి యజ్ఞ సంకల్పము చూచి రాదలచెను.

అదిగాక ఇంతమంది ఇన్ని విధముల వర్ణించుచున్న ఈ కొండవీటి శ్రీనాథుడు యజ్ఞశాలకు రావచ్చును. అతని వైఖరి ఎట్లుండునో చూడవలెనను కుతూహలముకూడ గలిగినది. దానితోపాటు తన వైభవాతిశయము ప్రదర్శించి, అతనిని బెదరగొట్టవలెనను కోరికకూడ పుట్టినది. ప్రాతర్వేళకే తన ఢక్కాదులు బిరుదాదులు సిద్ధముచేయ పరిజనుల నియోగించెను.

వాకిట పల్లకి నిలిచియున్నది. బిరుదధ్వజములు ప్రాతఃకాల వాయువులలో రెపరెపలాడుచున్నవి అరుణగిరినాథుడు విద్యాధికారివేషము ధరించినాడు. కుచ్చుల పట్టుధోవతి,జలతారు కూర్పాసము, పట్టు కాసె, శిరస్సుపై కిరీటమువంటి కుళ్ళాయి ధరించి, పైన ధళధళలాడుచున్న కాశ్మీరశాలువ వేసికొనెను. నొసట విభూతిరేఖలుతీర్చి, చేతులకు, దండలకు కంఠమున కంకణ కేయూర తారహారములు, శ్రవణములకు రత్నకుండలములు అలంకరించుకొని మహేశ్వరధ్యానము చేయుచు బయలుదేరుచుండెను.

లోపలినుండి ధర్మపత్ని గౌరీదేవి సర్వాలంకృతయై పాదములపై వ్రాలి, నేనుగూడ యజ్ఞశాలకువత్తును—యజ్ఞపురుషుని దర్శింపబోవుచున్నప్పుడు ఈ డిండిమాడంబరమెందుకు! వద్దు నామాట వినుడు. మన కది శ్రేయస్కరముకాదు. వినీతులమై పాదచారులమై వెళ్ళివత్తము—నామాట వినుడు—'' ఈవిధముగా శివము పూనినదానివలె చెప్పి చూచినది. ఆమె భర్తకు ఎదురాడ నెన్నడు సాహసింపదు—మధ్య మధ్య నెన్నడైన ఇట్లే శివము పూనిన ఆవేశసమయములలో తప్ప

ఎంతచెప్పినను లాభములేకపోయినది. తన దర్పము ప్రతికక్షికి ప్రదర్శింపవలెనను ముబలాటము పోలేదు. ఆమె యావేశము శాంతించువరకు నాగి, ''సరి. మన ఇద్దరి బదులు నీవు పాదచారిణివై రా!'' అని భార్యకు చెప్పి డిండిముడు పల్లకిలో కూర్చుండెను. యథాచారముగా డిండిమోత్సవము యజ్ఞశాలవరకు సాగినది. (సశేషం)

తాగాడు. తిరిగి ఖాళీకప్పు ఆమెకిచ్చాడు. ఆమె అడిగింది

"కాఫీ ఎలా వుందండి ?"

" .. .. .."

"మిమ్మల్నే."

"ఊ .. ఏమని చెప్పమంటారు. ఏంచెప్పినా నవ్వేస్తారేమోనని నాభయం."

"భలే .. మొత్తానికి కథకులని పించుకున్నారు."

"అంటే మీ ఉద్దేశ్యం ? ఇలా మీ ముందు మాటాడ నోచుకోలేని దురదృష్టవంతు లంతా కథకులలేనా ?"

"అంతే కాదు మంచి చమత్కారులు గూడా!"

"మీ మాటల్తో నన్ను ఓడించి పారేస్తున్నా రేమిటి ?"

"అంత తేలిగ్గా ఓడిపోయేవారయితే ఇన్ని పుస్తకా లెలా వ్రాయగలుగుతారు ?"

"లేని పోనివన్ని ఊహించి వ్రాస్తే వాడిపు ఘటి కుడేనా ?"

"ఏమో మరి నేనలాగే అనుకున్నా నిన్నాళ్లూ."

"అది మీపొరపాటు. నన్నేం చెయ్యమంటారు?"

"మీరేం చెయ్యనక్కర్లేదు. మీరు బొత్తిగా ఏమీ తెలియని అమాయకులనే భావిస్తానికనుంచి పరేనా ?" అని తన వాటాలోకి వెళ్లబోతూ గుమ్మందగ్గిర ఆగిపోయింది. ఇంతకు ముందున్న చలాకీతనం ఈ ఒక్క క్షణంలోనే మాయ మయ్యింది కాబోలు—

"క్షమించండి. మీదగ్గర ఎక్కువ చనువు తీసుకున్నానేమో ! మనకు పరిచయమైన క్షణం ఎలాంటిదోగాని మీతో చనువుగా వుండా లనే అనిపిస్తుంది నాకు. అందునా మీ రచనలు చదివిన నేను మిమ్మల్నింతకు ముందునుంచే అభిమానిస్తున్నాను. నా ప్రవర్తన మీమనసుని నొప్పిస్తే క్షంతవ్యు రాలిని." అంది.

"భలే వారేనే ! ఏం తప్పు చేశారని క్షమించడం. మీమాదిరి సరదాగా మాటాడేవారంటే నాకెంతో యిష్టం. కొంపదీసి రేపట్నుంచి మారి పోయారుగనుక ! బోరుకొట్టి ఛస్తాను."

"నాకు ట్యూషన్‌కి టయిమయ్యింది. సాయంత్రం తీరుబడిగా మాట్లాడుకోవచ్చు. వస్తానండి మరి" అంటూ ఆమె వెళ్లి పోయింది .

ఆమె వెళ్లిన వైపే కళ్లప్పగించి చూస్తూన్నాడు మధుమూర్తి !

ఏమిటీ వింతప్రవర్తన? మాటాడిన కాసేపు ఎంతోసరదాగా మాటాడి చివర్ని క్షమించండని అనేసిందేమిటి ?

తనీవూరు వచ్చే ముందు అనుకున్నాడు—ఒక్క ప్రసాదరావు తప్ప మరెవ్వరూ తనతో కలిసీ మెలిసీ వుండరనీ, ఏది మాటాడుకున్నా అత నొక్కడితోనే ననీను. ఇలాంటి సరస్వతితో తన పరిచయాన్ని ఊహించుకోలేదు తను.

మధుమూర్తి చాలా సంతోషించాడు. సరస్వతికి తనపైన వున్న స్నేహం మాసిపోగూడదని మన సారా దైవాన్ని ప్రార్థించాడు.

తర్వాత తను తెచ్చుకున్న కొద్దిసామానూ, చక్కగా అలంకరించుకోడంలో మునిగి పోయాడు.

* * *

వివశువు

(18-వ పేజీ తరువాయి)

వారంరోజులు ఏడుక్షణాల్లా గడిచి పోయాయి! ప్రతిరోజూ మధుమూర్తిని సరస్వతి స్నేహానికి దగ్గరచేస్తూవచ్చింది.

ప్రసాదరావు బెజవాడ నుంచి తిరిగి రాలే దింకా. గడిచిన యీవారం రోజుల్లోనూసరస్వతితో సాయంసమయాల్లో లోకాభి రామాయణం తిరగేస్తూండేవాడు. ఆమెకు తనపైనా, తనకథల పైనా వున్న సదభిప్రాయాలకు మురిసిపోయాడు.

తరచిచూడగా సరస్వతి తనకు ఆత్మబంధువులా అవుపిస్తోంది. ఆమె ప్రతిమాటా తూచితూచి విలువగట్టినట్టు మాట్లాడ్తుంది జీవితంగురించి బాగా తెలిసినమనిషి సరస్వతి. వైవిధ్యంతో తను చేసే ప్రతిరచనా ఆమె మాట్లాడే "రెండుమాటల్తో" పోటీచెయ్యలేదని గమనించాడు. ఆమె ఏది చెప్పినా ఒక మహత్తరసత్యంగా వుంటుంది. ఆమెతో ఇంకా కొన్నాళ్లపాటు సాంగత్యంచేస్తే

సరికొత్త

శీర్షిక

63వ పేజీలో

అందరికీ దూరమయిన ఒక విశిష్టస్థానాన్ని అవ లీలగా సంపాయించుకోవచ్చని ఊహించాడు.

గుమ్మం దగ్గర చప్పుడయింది. ఆలోచనల్లోంచి తేరుకుని తలెత్తి చూశాడు. అన్నపూర్ణగారు నవ్వుతూ నిలబడి వున్నారు.

"రండి" అని లోనికి ఆహ్వానించాడు

ఆమె తీసుకొచ్చిన ఫలహారం అతని ముందుంచింది.

"ఏ విటండీ ఇదంతా."

"ఫర్వాలేదు తీసుకోబాబు."

"ఇవన్నీనా ?"

"ఆ .. అన్నీను. వంటరివాడవు ఏవన్నా తినాలని వున్నా చేసిపెట్టేందుకు ఎవరైనా వుండాలిగా మరి.'

అతను సిగ్గుతో తల వంచుకున్నాడు.

"ఈ అన్నపూర్ణ మీ అమ్మతో సమానంబాబు నామాట విని త్వరగా పెళ్లిచేసుకో అనాడు కావ లన్నా నావంటకం నీకు రుచిచూపించను. సరేనా ?" అని ముసిముసిగా నవ్వింది

అతను మరింత సిగ్గు పడ్డాడు.

"ఆ...అదిసరేగాని సరస్వతింకా రాలేదా బాబు?"

"ఏమోనండి."

ఆమె వెళ్లబోతూ తనలో తను అనుకున్నట్టుగా అంది .—

"సరస్వతి మంచిపిల్ల బాబు."

మధుబాబు ఆశ్చర్యపోయాడు !

ఏవి టామె ఉద్దేశ్యం ? సరస్వతిప్రసక్తి ఇప్పు డెందుకు తీసుకురావాలి ? తనగురించీ, సరస్వతి గురించీ, ఈవి డేమి అనుకుంటుంది ? తనకు పెళ్లిగాలేదు. సరస్వతి వయస్సులోవున్న ఆడపిల్ల. ఇద్దరూ కలిసి తిరగడం చూచిన అన్నపూర్ణగారు మరోవిధంగా భావించి వుండవచ్చు. అదే'విధం'?

సరస్వతి తనని ప్రేమిస్తోందీ? ప్రేమిస్తూందా నిజంగా ? — ఏమో.

తను సరస్వతిని ప్రేమిస్తున్నాడు ? నిజమేనా ఎందుకు ప్రేమించి వుండకూడదు. అవును. తను సరస్వతిని ప్రేమిస్తూన్నమాట వాస్తవమే. ఇది ప్రేమకాదు కేవలం స్నేహం, అభిమానమూ అంటే అది నిజంకానిదే అవుతుంది. కాబట్టి తను ఆమెను ప్రేమించినమాట నిజం. మరి సరస్వతి విషయం ? ఆమెకూడా తనని ప్రేమిస్తూందా? బహుశా ప్రేమించి వుండవచ్చు. 'ప్రేమనే'అర్థం కాని మరోభావం ఆమె కేదైనా వుంటే—తను ప్రేమిస్తూన్నట్టు చెప్పేస్తే అప్పుడిహ సమస్యంటూ ఏమీ ఉండదు. తను ఆమెను ప్రేమిస్తున్నానని చెప్పాలి

మధుమూర్తి లేచాడు. అటూ ఇటూ రెండు మూడుసార్లు తిరిగాడు. మళ్లీ కూర్చునా డు. సిగరెట్టు ముట్టించాడు. గట్టిగా నాలుగు దమ్ములు పీల్చాడు. తను ప్రేమిస్తూన్నానని సరస్వతికి చెప్పాలి.

సరస్వతి ఏమనుకుంటుందో ? తన నేవిధంగా అర్థంచేసుకుంటుందో. ఒకవేళ ఆమెకు అతని యందు మరో అభిప్రాయం వుంటే ?

ఏది ఏమైనాసరేసరస్వతి తనక్కావాలి. తనకి కాని సరస్వతి ఏమనుకున్నా, ఎంత ఈసడించు డించుకున్నా ఫర్వాలేదు. సరస్వతే కావాలి. సరస్వతే..

అతని బుర్ర వేడెక్కింది. బరువుగా మంచం మీద వాలిపోయాడు వద్దనుకున్నకొద్దీ అతనిలో సంచలనం కలుగుతూనే వుంది.

సరస్వతిలాటి అర్ధాంగి దొరకడం నిజంగా ఒక వరం ! ఆమె తనభార్యగా వప్పుకుంటే తనకీ లోకంలో లేనిదంటూ ఏమీ వుండదు. అన్నింటినీ జయించినవాడవుతాడు.

మధుమూర్తి లేచాడు. వరండాలోకి వచ్చాడు. సరస్వతి ఇంకా రాలేదట్టుంది—ఆమెగదికి తాళం వేసివుంది. వరండాలోనే పచార్లు చేశాడు. కాలు కాలిన పిల్లిలా తిరిగాడు

ఇంతలో సరస్వతి రానే వచ్చింది. తన గది తలుపుతీసి లోనికి వెళ్లిపోయింది. మధుమూర్తి నిశ్చేష్టుడయ్యాడు. ! రోజూ తనను చూడగానే నవ్వుతూ పలుకరించే సరస్వతి ఈనా డింత ముభావంగా వెళ్లిపోవడంలో గల భావం అతనికి అర్థంకాలేదు. తనూ ఆమెగదివైపు వెళ్లాడు. గుమ్మందగ్గర ఆగిపోయి ఆమెను చూచాడు.

కుర్చీలో కూర్చుని కిటికీగుండా ఎటో చూస్తూంది సరస్వతి. ఆమెముఖంలో ఏదో అర్థం కాని బాధ ప్రస్ఫుటమవుతుంది.

విపశ్యమ

రెండు నిమిషాలు వాళ్లిద్దరిమధ్యా నిశ్శబ్దం నిలిచింది ! అతనే మాట్లాడించాడు.

"ఇంత లేటుగా వచ్చారేవిటండీ ?"

ఆమె దిగ్గున లేచింది. ఎంత దాచుకోటానికి ప్రయత్నించినా ఆమె ముఖంలోని కొత్తదనం కనుపిస్తూనేవుంది జవాబుగా—

"టైపు చెయ్యాల్సిన కాగితాలు చాలా వచ్చాయి" అంది.

"మీకోసం చాలాసేపట్నుంచీ చూస్తున్నా ఇందాక అన్నపూర్ణమ్మగారుకూడా మీకోసంఅడిగారు"

".. . . .."

"అయినా మీ రివ్వాళ అదోలా వున్నారు వంట్లో బావుండలేదా ?"

"అనారోగ్యం నన్ను చూస్తూనే జడుసుకుంటుంది."

"మరి —"

"మనసెందుకో బాగోలేదు."

"ఓ సంతే గదా. ముఖం కడుక్కుని రండి. అలా తిరిగొద్దాం కాస్త రిలాక్సవ్వచ్చు"

"క్షమించాలి. ఇవ్వాళ నే నెక్కడికీ రాదల్చుకోలేదు" ంగా

"అదేవిటండోయ్! కొత్తగా మాట్లాడుతున్నారు." అతను ఆశ్చర్యపోతూ అడిగాడు ఆమె పేలవంగా నవ్వి వూరుకుంది

"మనం చేసే ఉద్యోగాలే యింత. అంతూపొంతూ లేనిపని, చాలీచాలని జీతం ఈ రెంటి మధ్య నలిగి పోతాం. అంతమాత్రానికే మనసు బాగోలేదంటూ కూర్చుని విచారించడం నాకు నచ్చదు సరస్వతిగారు."

"కేవలం నే చేసే ఉద్యోగంగురించే వర్రీ అవడం లేదు నేను."

"మరి ?" ఇంకా ఆశ్చర్యపోతూ అడిగాడు.

"మనమంతా మనుషులమే నయినా అభిరుచులు మాత్రం తలకో విధంగా వుంటాయ్ కొందరి ప్రవర్తన మనల్ని భాధిస్తూంటాయ్ ఒక్కోసారి"

"మీరు చెప్పేది అర్థం కాలేదు"

"వినాలని కుతూహలంగా వుంటే చెప్తాను.'

"చెప్పండి"

"నాకు ఎదుటివ్యక్తులపై సదభిప్రాయం ఎప్పుడూ వుంటుంది. నాగురించి వాళ్లకీ అదే అభిప్రాయం వుంటుందనుకుంటే అంత కంటేపొరపాటు మరొకటి లేదు నాకీవిషయం బాగా తెలుసు ఇంత తెలిసిన నాకు వాళ్ల ప్రవర్తన ఒక్కొక్కప్పుడు బాధ కలిగిస్తుంది మరొకప్పుడు విపరీతమైన జాలికలుగు తుంది దీన్నే మంటారు ?"

మధుమూర్తి జవాబివ్వలేదు. ఆమె చెప్ప బోయేది తనగురించే కాబోలని భయపడుతున్నాడతను

మళ్లీ ఆమె చెప్పడం ప్రారంభించింది

"మొన్న మా ఆఫీసులో ఒకతను మనల్నిద్దర్ని పబ్లిక్ గార్డెన్లో చూశాడు. సంస్కారం అందరి సొత్తూ కాదు మధుమూర్తిగారు ! —అతను మనల గురించి కొంతఊహించాడు, కొంత కల్పించు కున్నాడు. కథలా తయారయింది. ఆ కథని ఆఫీసులో ప్రచారం చేశాడు. అప్పటికిగాని అతనికి తృప్తికలుగలేదు కాబోలు. ప్రతివాడూ నన్నేదో వింత జంతువుని చూచినట్టు చూస్తున్నాడు. ఈ మార్పుకి కారణం నేనెప్పుడో గ్రహించాను ఇవ్వాళ మాత్రం అతని కథ నాచెవుల వరకూ వచ్చింది కాంటీన్లో కాఫీ త్రాగుతూంటే ఎవడో ఏదో ప్రేలాడు. ఇలా జరుగు తుందని తెలిసినా ఎందుకనో మనసుని ఊరడించుకోలేకపోతున్నాను" ఆమె అతని వైపు తిరిగి మాటలాపివేసింది.

మధుమూర్తి గాలి పీల్చుకున్నాడు

"ఇవ్వాళ మీతోపాటు కలిసి తిరగటానికి రానందుకు క్షమించండి. రోజూ ఇలా చేస్తానని మీరనుకోవద్దు. నాగురించి నాకు బాగా తెలుసు. ఆఫీసు వాతావరణంనుంచి బయటపడగానే— కాసేపు కబుర్లు చెప్పుకోటానికి మీరాటినేస్తం నాకెప్పుడూ కావాలి" ఆమె అభిప్రాయాన్ని చెప్పుకుంది.

"సరే మీ యిష్టం, వస్తానండి" అంటూ అతను వెళ్లిపోయాడు.

సరస్వతి తలుపు గడియపెట్టింది పడకమీద మేను వాల్చింది గట్టిగా కళ్ళుమూసుకుంది.

వయస్సులో వున్న ఆడది పరాయిమగాడితో కలిసి తిరగడం చూచి అనుమానించారంటే దాన్లో ఆశ్చర్య మేమీ లేదు అలా అనుమానించకుండా వుండటానికి కావలసిన విశాలదృక్పథం ఏ కొద్ది మందికో తప్ప అందరికీ వుండదు.

అయినా మధుమూర్తితో తను తిరగవలసిన అవసరమేముంది గనుక ? అతనెవరు ? తనెవరు ? అతనికీ ఆమెకూ గల సమ్మంధ మేవిటి ?

—ఇవన్నీ ఆలోచిస్తుంది లోకం !

సరస్వతి కివన్నీ అనవసరం సూర్యారావుగారి కుటుంబం, ప్రసాదరావు, మధుమూర్తి— స్నేహితులైనా, బంధువులైనా వాళ్లే, తనతో పాటు మనసు విప్పుకుని మాటాడే వ్యక్తులూ వీళ్లే ! వాళ్లటువంటి వాళ్లే తనకనవసరం. తనక్కావలసింది— తీరికసమయాల్లో వాళ్ళతో పాటు ఇష్టాగోష్టి, ఆవిధంగా మనసుకొంత ప్రశాంతీను.

నిజంగా సరస్వతివాళ్లనుంచి ఇదే కోరుకుంటుందా ?

వాళ్లూ సరస్వతి నుంచి ఇదే కోరుకుంటున్నారా ?

ఈ రెండో ప్రశ్న సరస్వతిని నిలబెట్టి అడిగినట్టయింది దీనికి సరైన జవాబు చెప్పుకోటానికి ఒకపట్టాన కుదరలేదు

తన్నుంచి వీళ్లంతా ఏమి ఆశిస్తున్నారు?— ఇదే ప్రశ్న లోకం అడిగితే తనేం చెప్పుకుంటుంది?

దాదాపు వీళ్లెవరికీ తన గురించి ఏమీ తెలియదు. తనెవరు? ఏ పరిస్థితుల్లో వీళ్లందరిమధ్యా తిరుగుతుంది? ఇవన్నీ తెలుసుకున్నారా? లేదు. తమంటే అందరూ ప్రాణాలు పెడుతున్నారు.

కాని .

తన గురించి తెలిస్తే? ఆనాడూ ఇదే అభిమానాన్ని చూపుకుంటారా?

ఆనాడూ తన కిదే స్థానం వాళ్లందరిమధ్యా దొరుకుతుందా?

ఆమె తల్లడిల్లిపోయింది. తలగడాలో తలదాచుకుంది.

* * *

ప్రసాదరావు హైదరాబాద్ రాగానే మధుమూర్తిని వాళ్లాఫీసులో కలుసుకున్నాడు ఇద్దరూ కాంటీన్‌కివెళ్ళి కాఫీ తాగారు. ప్రసాదరావ్ అడిగాడు.

"ఏరా కవిమిత్రమా! ఎలాగుంది ఉద్యోగం? అయినా యిదేం ప్రశ్ననా తెలివి తక్కువ కాపోతే. ఊళ్ళుతిరగాలని వువ్విళ్ళూరే నిన్ను పట్టుకుని, నువ్వు చేసే టెంపరరీ గుమాస్తాగిరెలా వుందని అడగట మేవిటినాబొంద!"

"అసలు నీకు కర్టసీ అంటో తెలిసి చస్తేకదూ! చెట్టంత మిత్రుడు కానివూళ్ళో కాలుపెట్టేసరికి నువ్వేమో బెజవాడ వుడాయించావాయె! ఇక్కడ నే నొక్కడ్నీ ఎంత యిబ్బంది పడిపోతానో! ఏమైనా గ్రహించావా? ఆ సరస్వతే లేకపోతే యీసరికి మా వూళ్ళో వుండేవాడ్ని."

"ఏమయిందేవిటి కథ?"

"ఆ అమ్మాయి పుణ్యమాంటు రూం దొరికింది. ఇంత కాలక్షేపానిగ్గూడా నోచుకున్నాను. ఇదిచాలదూ? బాల్య మిత్రుడివి అన్యాయం చేసినా, కాకతాళీయంగా స్నేహం కలిసిన సరస్వతి ఆదరించింది. ఆ అమ్మాయికి నే నెప్పుడూ కృతజ్ఞుడ్నే."

"కృతఘ్నుడా! ఆమెను నాకు పరిచయం చేసిన భవదీయుడ్నే మరిచి దెప్పిపొరేస్తున్నావుట్రా!"

"ఆ . . . .మరె. . . పేద్ద బడుద్దాయి ఉద్ధరించాడని పొగిడిపారెయ్యమంటావ్. అ. . .అది సరే గాని బెజవా డెందుకు వెళ్ళావురా?"

"ఎవడ్రా వాడూ?" పైగా రచయితనని చెప్పుకుంటాడూ! ఆమాత్రం గ్రహించలేవుట్రా. పెళ్ళీడు కొచ్చిన సుపుత్రుణ్ని, పెద్ద వయస్సు కొచ్చిన తండ్రి అర్జంటుగా రమ్మని ఉత్తరం రాశాడంటె అర్థమేవిటంటావ్?"

"హారినీ. . . .అదా సంగతీ . . .అయితే వప్పుకున్నావా?"

"మన కింతలో పెళ్ళీ గిళ్ళీ వద్దని హెచ్చరించాం. నా పెళ్ళేదో నేనే చేసుకుంటానని హామీ ఇచ్చాం. నీ కథల్లో హీరోలాగా మాటాడేశాను."

"సరాసరి సంతోషించాంగాని నా కవతల బోల్డంత పనుంది సాయంకాలం కనుపించు. తీరిగ్గా మాటాడుకుందాం"

"పెద్దలు తమమాట కాదంటానా, మహానుభావా? అయితే వస్తా, శెలవా మరి" అంటూ ప్రసాదరావు వెళ్ళిపోయాడు

—సాయంత్రం త్వరగా వెళ్ళిపోదామనుకున్న మధుమూర్తిని ఆఫీసుపని అంత త్వరగా వదిలిపెట్టలేదు. కాసేపు కూర్చునిపోదూ — అని బ్రతిమలాడింది. కూర్చోక తప్పిందికాదు.

అసలీ గుమాస్తాగిరి చాలా తమాషాగా వుంటుంది. పైవాడికి కిందివాడూ, వాడికి వాడికింది వాడూ ఇలా స్టెజీలవారీగా తలలొంచి మొసలాలి పారపాటున తలెత్తాడో వాడి పని మూడిందన్నమాటె.

పైగా—లతని సీటుకీ, అతనికీ ఏదో కొంత అవినాభావసమ్మంధమూ, అమూల్య బాంధవ్యం అంటిపెట్టుకుని వుంటుంది. పాపంపెరిగినట్టు రోజురోజుకీ ఆ రెండు శక్తులమధ్యా ఆత్మీయత పెరిగిపోతుంది. ఈ తతంగమంతా చూస్తూంటె తల్లితండ్రులు పెట్టిన పేరు కాస్తా ఎగిరిపోయి, ఆ స్థానాన్ని సీటు తాలూకు పేరు రాజ్యం చేస్తుంది. ఉదాహరణకి—'ఇవ్వాళ ఏ టు రాలేదట్సుంది' అంటారేకాని ఫలానా సుబ్బారాయు డెందుకు రాలేదని ఎవడూ అనడు.

మధుమూర్తి ఉద్యోగంలో చేరిన ఈ కొద్ది రోజుల్లోనే ఆఫీసు వాతావరణాన్ని బాగా ఆకళింపు చేసుకున్నాడు. ఇన్నాళ్ళూ సాగిన అతని జీవితంలో ఇదొక నూతన అధ్యాయం!

ఆలోచిస్తూనే పని ముగించుకున్నాడు. బయట కొచ్చేసరికి ఆఫీసు గడియారం ఆరు మూలిగింది.

—రూం తలుపు తెరుస్తూ, సరస్వతిగదివైపు చూశాడు. ఆమెగదికి తాళంవేసివుంది. బహుశా యింకా వచ్చివుండదనుకున్నాడు. స్నానం వగైరా ముగించుకుని ప్రసాదరావుకోసం ఎదురుచూస్తూ, రూంలోనే కూర్చున్నాడు.

ఏడుగంటలయింది. అతను రాలేదు. ఏడూ దాటింది. అయినా రాలేదు.

మధుమూర్తికి కోపం వచ్చింది. మళ్ళీ అంతలోనే సముదాయించుకున్నాడు. బహుశా ప్రసాదరావు వచ్చినప్పుడు తనింకా రాలేదేమో. తనకోసం చూచి చూచి వెళ్ళిపోయాడేమో.

ఒకడు:-మీ సామాను దారి కడ్డంగా వుంది. వచ్చేపోయేవారు పడుతారు.

ప్రయాణీకుడు:-దాన్ని అలా వుండనీయండి. ఎవరో ఒకరు నాకు దాన్ని గురించి జ్ఞాపకం చేస్తూ వుండకపోతే సామాను మరచిపోతాను.

స్వామి శ్రీ (అనంతపురం)

మధుమూర్తి కేమీ తోచడంలేదు. బాతాఖానీ వేసుకుందామంటే సరస్వతి కూడా లేదాయె. ఇవ్వాళెందుకని లేటయిందో మరి. ఏడయినా రాలేదంటె?. సినిమా కెళ్ళిందేమో.

అన్నపూర్ణమ్మగారు బయట నించుండడం చూశాడు.

"సరస్వతి రాలేదాండి?"

"వచ్చింది బాబు . . .ఎవరో ప్రసాదరావుట, అతనితో కలిసి వెళ్ళింది."

మధుమూర్తి ఆశ్చర్యపోయాడు. తనకోసం యింతదూరము పనిగట్టుకు వచ్చిన ప్రసాదరావు, తనని కలుసుకోకుండానే సరస్వతితోపాటు వెళ్ళాడు. మధుమూర్తికి కించిత్తు కోపం గూడా వచ్చింది.

ప్రసాదరావు ఉద్దేశ్యమేమిటి? తనకంటె ఎక్కువయ్యిందా సరస్వతి? ఇటు సరస్వతి ప్రవర్తన గూడా అలాగేవుంది. ప్రసాదరావు రాగానే వెళ్ళిపోడంలో ఆమె అభిప్రాయం?

ఇద్దరికీ తను పనికిరానివాడా? తనమీద వాళ్ళకసలు రిగార్డే లేనట్టుంది. మధుమూర్తికి ఉక్రోషం ఎట్టుకొచ్చింది.

ప్రసాదరావు ఈవూళ్ళో లేనన్నాళ్ళూ తనతోపాటు తిరిగింది సరస్వతి. ఇప్పు డతను తిరిగి రాగానే తనని ఉపేక్షిస్తుంది ప్రసాదరావూ అంతె అంటే వీళ్ళు తనమీద చూపిస్తున్న అభిమానం యావత్తూ కేవలం వూసుపోకేనా?

విసుగ్గా రూంలోకి వెళ్ళి తలుపు భళ్ళున మూశాడు. అల్లాగే పడకమీద వాలిపోయాడు. జరిగిన చిన్న సంఘటనకే అతని మనసు చిరాకుచెందింది

హఠాత్తుగా అతనికో ఆలోచన మెదిలింది! భయపడిపోయా డతను!

తనీవూళ్ళో ప్రసాదరావుని కలుసుకున్న తొలి రోజు గుర్తుకొచ్చింది. అప్పుడతను సరస్వతిగురించి ఏమేమో చెప్పాడు. అతని మాటల్లో సరస్వతిని అతను ప్రేమిస్తున్నట్టుగూడా తేలింది

ప్రసాదరావు సరస్వతిని ప్రేమిస్తున్నాడు. ఇది జరక్కూడదు.

ఏం?

అంతే . . సరస్వతి తనకే కావాలి. తను సరస్వతిని మినహా మరొకళ్ళని స్వీకరించపోడు.

అయితే?

ప్రసాదరావుకి చెప్పాలి. ఆమెతో తిరగొద్దని హెచ్చరించాలి

ఇది స్వార్థం!

ఆమాటకొస్తే ప్రసాదరావుదీ స్వార్థమే. తనూ ప్రసాదరావూ అనే మాటేముందిగనుక—స్వార్థం ప్రతివాడికీ వుంటుంది ఉండాలి అలాకాదని ఎవడైనా ఆదర్శం పలికితే, అదంతా వట్టి బూటకమవుతుంది. అందరిమధ్యా నటిస్తున్నట్టవుతుంది. మనిషైన ప్రతివాడికీ స్వార్థం అంతరాంతరాల్లో పని చేస్తుంది. స్వార్థం లేకపోతే సుఖంలేదు. మనిషి తన సుఖంకోసం ఎంత పనైనా చేస్తాడు. చెయ్యగలడు.

మధుమూర్తిని స్వార్థం జయించింది. అతనే స్వార్థిని కావాలని కోరుకున్నాడు. ఎవరైనా ఇదేమిటని అడిగితే 'నేనూ మనిషినే' అంటాడు

తొమ్మిదయింది! పదయింది! పదీ దాటింది! వాళ్ళింకా రాలేదు. ఇంతలో రారు. రాలేరు. ఇద్దరూ కలిసి ఏవిటో, ఏవి టేవిటో చెప్పుకుంటారు, నవ్వుకుంటారు. తనని పూర్తిగా మరిచిపోయి వుంటారు.

తలగడాని కోపంగా విసిరేశాడు. ఆరాత్రి అతను నిద్రపోయింది బహు కొద్దిగంటలు మాత్రమే!

మధుమూర్తికి కాస్త లేటుగా తెల్లవారింది. కాలకృత్యాలు తీర్చుకునేసరికి సరస్వతి సూర్యారావుగారింటికి ట్యూషన్ చెప్పటానికిగాను వెళ్ళిపోయింది తను తిన్నగా ప్రసాదరావు ఆఫీసుకు వెళ్ళాడు. కాని అతను వెళ్ళేసరికి ప్రసాదరావు ఆఫీసులోలేడు. విసుగ్గా తిరిగి తన ఆఫీసు కెళ్ళిపోయాడు

సరస్వతితో తిరగొద్దని ప్రసాదరావుకీ, తన ప్రేమ విషయం సరస్వతికీ ఇవ్వాళే చెప్పివేయాలని నిశ్చయించుకున్నాడు ఈ విషయాల్లో జాప్యం చెయ్యడం భావ్యంకాదని గూడా అనుకున్నాడు.

మనసు ప్రశాంతిగా వున్నప్పుడే మనిషి ప్రతి విషయాన్నీ అతి జాగ్రత్తగా చూచుకుంటాడు. మనసులో తుఫాన్ రేగుతున్నప్పుడుమాత్రం అతనికి

ప్రతి చిన్నవిషయమూ కొండంత సమస్యగా, విష పూరితంగా కనుపించడం సహజం మధుమూర్తి విషయంలో సరిగ్గా ఇదే జరిగింది.

అతను చేసుకున్న ప్రతి నిర్ణయం వెనుక అతని ఆవేశం, ఉద్రేకం చోటుచేసుకున్నాయి.

—ఆ సాయంత్రం యింటికొచ్చాడు. మళ్ళీ సరస్వతి గదితలుపు తాళంవేసివుండటం చూస్తుంటె అతనికి వళ్ళు మండిపోయింది సరిగ్గా అదే సమయానికి అన్నపూర్ణమ్మగారు వచ్చారు.

"నిన్న వచ్చిన ప్రసాదరావుతోపాటె కలిసి వెళ్ళానని చెప్పమంది బాబు. నీకోసం యింతవరకూ చూచే వెళ్ళారు. . . . .నిజం దాచకుండా చెప్పు మీ యిద్దరిమధ్యా ఏమైనా పొరపొచ్చా లొచ్చాయా?" అని అడిగిం దావిడ.

"అబ్బే. . . .అవేం లేవండి" అంటూ గదిలోకి వెళ్ళిపోయాడతను

నిన్న వెడితే వెళ్ళారు. ఇవ్వాళగూడా తనను విడిచిపెట్టి వెళ్ళడంలో వాళ్ళ ఉద్దేశ్యమేమిటి? పైగా తనకోసం ఎదురుచూచి మరీ వెళ్ళారుట. ఇదేమీ నమ్మతగ్గ దిగాలేదు

ఎప్పుడూ అడగని అన్నపూర్ణమ్మగారు ఇవ్వాళ అనుమానించి, 'మీమధ్య పొరపొచ్చాలొచ్చాయా' అని అడిగింది. అవతలివాళ్ళుగూడా అనుమానిస్తున్నారు. ఇది భరించలేకపోయా డతను.

మధుమూర్తికి కోపం విపరీతంగా పుట్టు కొచ్చింది!

తలుపుకి తాళంకూడా వెయ్యకుండానే బయట కొచ్చాడు. భోజనంకూడా చెయ్యకుండా ఆ రాత్రంతా యిష్టంవచ్చినట్టు తిరిగేశాడు మధుమూర్తి అన బడే ఒక ప్రఖ్యాత రచయిత!

ఆ విశాలనగరానికి ఇతని బాధేవిటో అర్థం కాలేదట్టుంది — మామూలుగానే గడిపివేసింది ఆ రాత్రిని!

* * *

"మీకోసం ఎవరో వచ్చారు సార్" ప్యూను విన యంగా చెప్పాడు.

"ఎవరు?" ప్రసాదరావు వ్రాసుకుంటూనే అడి గాడు.

"తెలియదండి. జుత్తంతా చిందరవందరగా వుంది. బట్టలు నలిగిపోయాయి. కళ్ళు ఎర్రబడి వున్నాయి. రాత్రంతా ప్రయాణంచేసినట్టున్నారు. బయట నిలబడ్డారు". కొత్తగా వచ్చే ప్రతి శవసాహిత్యాన్ని చదివి వంటపట్టించుకున్న కుర్రకారు ప్యూను వాలకం చూస్తూంటే ప్రసాదరావుకి నవ్వు వచ్చింది.

ఇంత పొద్దునే నాకోసం వచ్చిం దెవరబ్బా అను కుంటూనే బయటకొచ్చాడు ప్రసాదరావు సిగరెట్టు కాలుస్తూ నిలబడ్డ మధుమూర్తిని చూస్తూనే—

"ఓయ్. . . .నువ్వట్రా. ఇంకా ఎవడో అను కున్నాను ఏవిటీవేషం. రాత్రేమైనా నాటకం వేశా వేమిటి" అన్నాడు మధుమూర్తి అవతారంచూచి ఆశ్చర్యపోతూ.

"అంతా నాటకంగానే వుంది. నీతో ముఖ్య విషయం మాటాడాలి. కాంటీన్‌కి పద ముందు."

మధుమూర్తి మాటతీరు కొత్తగా వుండటం గమనించి మరింత ఆశ్చర్యపోయాడు ప్రసాదరావు.

వి వ శ వ

ఇద్దరూ కాంటీన్లో కూర్చున్నారు.

"చెప్పేదేదో తీరుబడిగా చెప్పుదువుగాని...... ముందేమన్నా తినడానికి తీసుకో. రాత్రంతా కడుపు మాడ్చుకున్నట్టున్నావ్" అన్నాడు ప్రసాదరావు

"నా కిప్పుడేం వద్దుగాని, నే నడిగిందానికి జవాబు చెప్పు. ఈ రెండ్రోజుల్నుంచీ నన్ను కలుసుకోలేక పోవటానికి కారణం?"

"హార్నీ ఉద్రేకం ఎండిపోను! ఇదా నువ్వడిగే ముఖ్య విషయం!" పకపకా నవ్వేశాడు ప్రసాదరావు.

"నవ్వకు. జవాబు చెప్పు" సీరియస్‌గా అడి గాడు మధుమూర్తి.

ఇది మరీ విడ్డూరమనిపించింది ప్రసాదరావుకి

"కలుసుకోవాలనే వచ్చాను. నువ్వు కనుపించక పోతే సరస్వతితోపాటు హుస్సేన్‌సాగర్‌కి వెళ్ళాను."

రెండు క్షణాలు నిశ్శబ్దం. తర్వాత —

"నువ్వు సరస్వతిని ప్రేమిస్తున్నావ్‌గదూ!" మధుమూర్తి ప్రసాదరావువంక నిశితంగా చూస్తూ అడిగాడు.

భార్య:—"ఏమండీ! అస్తమానం సిగరేట్లు కాల్చవద్దు. మిమ్మల్ని చూసి అబ్బాయి నేర్చు కుంటాడు." అని చెప్పాలా?

భర్త: అస్తమానం నన్ను తిట్ట వద్దు. నిన్ను చూసి అమ్మాయి నేర్చుకొంటుంది.

స్వామి శ్రీ (అనంతపురం)

అతనేం చెప్పలేదు!

"దానికి జవాబు చెప్పకు ప్రసాదం!" కాని నువ్వు నా కో మాటివ్వాలి."

ఇంతవరకూ ఢామడా వాగేసిన మధుమూర్తి గొంతుకలో ప్రాధేయత స్పష్టంగా వినిపించింది.

క్షణక్షణానికి మారిపోతున్న మధుమూర్తిని గమనిస్తున్న ప్రసాదరావు కారణమేమిటో తెలి యక సతమతమవుతున్నాడు.

మళ్ళీ మధుమూర్తే అన్నాడు

"నువ్వు సరస్వతితో తిరగడం మానెయ్యాలి"

"మధూ!"

"అడ్డు చెప్పకురా ప్రసాదం. నా గురించి యీ చిన్నిసాయం చేసిపెట్టు."

"ఏవిటీ తలతిక్కవాగుడు. నువ్వు మాటాడేది నాకు కాకపోయినా, నీకైనా అర్థమౌతుందా?ఏవిట్రా అసలు విషయం"

"క్షమించు ప్రసాదం! బలహీనత నాకూ, నీకూ అందరికీ సహజమే. నా గురించి నేనేమో అనుకున్నా, అనుకుంటూన్నా. కారణంగూడా చెప్పగలను అది వింటే నువ్వు నవ్వుతావ్. నాకు తెలుసు. ప్రాధేయ పడుతున్నా నువ్వు సరస్వతితో తిరగడం మానేయ్'

"నీకు పిచ్చిగానిపట్ట లేదుగదా నిజం చెప్పు. నా మధూ—నువ్వింతకుముందు నాతో ఇలా ఎప్పుడూ మాటాడలేదు. ఇవ్వాలెందుకనో. . . . ."

"నేను సరస్వతిని ప్రేమిస్తూన్నా ప్రసాదం."

ఆమాట అప్పటిగ్గూడా చెప్పకపోతే యిం కాసేప టికి ప్రసాదరావు అన్నట్టు యింకా 'పిచ్చి'వాడై పోతాడేమోనని మధుమూర్తి భయపడినమాట వాస్తవం!

ప్రసాదరావు మాటాడలేదు కాని అతని తొట్రుపాటుమట్టుకు మూగగా ఏదో మాటాడింది. అది అర్థంగాని మధుమూర్తి అతనివంక అలానే చూస్తుండి పోయాడు.

"బాగా ఆలోచించుకునే యీ నిర్ణయానికి వచ్చావా మధూ?"

"అవును."

"కాని కథల్లోమాదిరి వుండవురా జీవితాలు మనిషిని అర్థం చేసుకోడం అనుకున్నంత తేలిక్కాదు. నువ్వు ప్రేమించే సరస్వతి ఎవరు?—ఇది నీకు తెలియదు. నిగూఢ రహస్యాలు హృదయంలో పెట్టుకుతిరిగే మనిషిని 'యిది నువ్వ'ని కేటా యించడంగాని, 'నువ్వుతప్ప నాకెవరూ లేరని' గుడ్డిగా వాగేయడంకాని పొరపాటవుతుంది! నీలాగే ఆ అమ్మాయికూడా ఈ ఊరికి కొత్త. ఇంతకు ముందు మీ రెవ్వరో మీకు తెలియదు. పరిచయమైన నాలుగురోజుల్లోనే ఆమె గురించి ఏం తెలుసుకున్నావ్ నువ్వు?"

"నా క్కావలసింది ఆ అమ్మాయి మాత్రమే."

"అలా కథ నడుస్తుంది. కథలా జీవించడం సులభంకాదు. వందేళ్ళ జీవితాన్ని యింత తేలిగ్గా నిర్ణయించుకోకు" వేదాంతిలా చెప్పాడు ప్రసాద రావు.

"నువ్వేం తెలుసుకుని సరస్వతిని ప్రేమిస్తున్నావ్?" ఇది కేవలం మధుమూర్తి అమాయ కత్వమే కావచ్చు.

అందుకే నవ్వుకున్నాడు ప్రసాదరావు.

"నీతో ఆమెను ప్రేమించానని చెప్పాల్సివస్తే అది యిన్నాళ్ళూ తర్జన భర్జనలు చేసిన నిర్ణయమే అవుతుంది. అదీగాక ఆ అమ్మాయిగురించి పూర్తిగా తెలుసు నాకు" తాపీగా అన్నాడు ప్రసాదరావు.

"ఇదంతా నా కనవసరం సరస్వతిని పెళ్ళిచేసుకో వాలనుకుంటూన్నా!"

"నీతో నాకున్న పరిచయం నన్ను మోసగిం చదు మధూ! నువ్వామెకు తగినవాడవు కావు ఆమెను చేసుకుని సుఖపడేదేమీ లేదు. ప్రియమిత్రుడివి గనుక యింతగా చెపుతున్నా."

"యూ.. ..యూ...."

"ఆవేశపడకు. సరస్వతంటే నీకు నచ్చిన, నువ్వు మెచ్చిన, యువతేకాదు—ఆమెవెనుక నీకు సరిపడని చరిత్ర దాగివుంది మధూ."

"నువ్వు వట్టి మోసగాడివి. ఏదో అభూతకల్పన చేసి నన్ను వంచించాలనుకుంటున్నావ్."

"నాకు తెలిసినంతవరకూ నన్ను నమ్మినవాళ్ళ కెవరికీ ద్రోహంచెయ్యలేదు నేను. చెయ్యలేను గూడా"

"నా కేం జరిగినా పర్వాలేదు. నువ్వుమాత్రం

ఆ అమ్మాయితోపాటు తిరగొద్దు" కోపంగా అన్నాడు.

ప్రసాదరావు కాసేపు ఆలోచించాడు.

"ఈమాటే గనుక మరొకడు అనివుంటే ఏమనే వాడినో తెలియదుకాని, నువ్వుకాబట్టి సహించి వూరుకుంటూన్నా. తోటిమనిషిని అదుపులో పెట్టు కోటానికి అధికారం నీకు లేదని తెలిసిగూడా శాసిస్తున్నావ్ నన్ను సరే . . అలాగే నీకు నేను అడ్డురాను. నిరభ్యంతరంగా నీ ప్రేమని వెల్లడిచేసుకో. కాని ఆమె నీలా అమాయకురాలుమాత్రం కాదు"

"ఇక నువ్వేం చెప్పకు వస్తానింక" మధుమూర్తి లేవబోయాడు.

"ఒక్క క్షణం! యీ చిన్నివిషయానికి మన స్నేహం తెంచుకోవద్దు. ఎప్పుడూ నవ్వుకుంటూ మాటాడుకునే మన మధ్య యింత గాంభీర్యం నన్ను భయపెట్టేసిందిరా మధూ!" అతని గొంతుకలో గాద్గదికం స్పష్టంగా వినిపించింది. కళ్లల్లో నీళ్ళు తిరిగాయి. మళ్ళీ అతనే అన్నాడు.

"ఎప్పుడైనా ఖాళీ దొరికితే ఇప్పటివరకూ నీ, నా మధ్య జరిగిన సంభాషణంతా సింహావలోకనం చేసుకో. నీకే అర్థమౌతుంది–నువ్వెంత ఉద్రేకంలో మునిగిపోయావో! ఏది ఏమైనా నీ స్నేహాన్ని సర్వదా వాంఛిస్తాను. నువ్వు రచయితవేగాని ఏమీతెలియని అమాయకుడివిరా మధూ. అందుకే నువ్వంటే జాలి నాకు వెళ్ళింక." మధుమూర్తి వెళ్ళిపోయాడు. అతను వెళ్ళినవైపే చూస్తూ కూర్చుండిపోయాడు ప్రసాదరావు.

* * *

సరస్వతి సూర్యారావుగారింటికి వెళ్ళబోయేంతలో తన గదిగుమ్మం దగ్గర నిలబడ్డ మధుమూర్తి ఆమెను పిలిచాడు. ఆమె ఆగిపోయింది.

"ఒక్క పావుగంట నాకోసం ఆగుతారా?"

ఏమిటి సంగతన్నట్టు చూచిందామె

"ఇలా లోపలికొచ్చి కూర్చుంటే సంతోషిస్తాను."

ఆమె లోనికి వచ్చి కూర్చుంది.

"మీ కెన్నాళ్ళనుంచో చెప్పాలని దాచుకున్న విషయం ఈనాడు చెప్పకతప్పదు. అన్యథా భావించక పూర్తిగా వింటారని ఆశిస్తాను"

"చెప్పండి."

"థాంక్యూ . . .ఇంతవరకూ నా గురించి మీకు చెప్పుకోలేదు మీ కిప్పుడు వినాలనివున్నా, లేకపోయినా చెప్పక తప్పదు మన స్నేహం యీ మాత్రం అవకాశమిచ్చినందుకు ధన్యుణ్ని.

"ప్రసాదం చెప్పినట్టు నేను గొప్పింటి బిడ్డను. ఈ ఉద్యోగం చేయవలసిన అవసరం నిజంగా నాకేమాత్రమూ లేదు అయినా చేస్తున్నాను దీనికి మొదటి కారణం స్వవిషయం; రెండో కారణం మీరంతా అనుకూంటూన్నట్టు సరదాకోసం. స్వవిషయం చెపుతాను.

"మొన్న మొన్నటివరకూ—అంటే మీతో పరిచయభాగ్యం కలుగనంతవరకూ నాకు 'స్త్రీ' అంటే ఒకవిధమైన ఏహ్యభావముండేది. . . ఆశ్చర్యపడకండి . . . .మీరు నాకు తెలిసిన మరుక్షణమే ఆ భావం కాస్తా మాయమైపోయిందంటె ముఖ్య కారణం మీరు"

"నేనా? భలేవారేనే! మొత్తానికి రచయితలనిపించుకున్నారు" ఆమె నవ్వుతూ అంది.

"రచయిత. . . .రచయిత. . . .రచయిత ! . . వృథాగా మీరంతా కలిసి రచయితకు కొన్ని క్వాలిఫికేషన్లిచ్చేస్తున్నారెందుకని? వాడూ మీలాంటి మనిషే కదా? మీలాగే తింటాడు, తిరుగుతాడు. అంతేగాని వాడెక్కడ్నుంచో ఊడిపడ్డ విచిత్ర జంతువుమాత్రం కాదు సరస్వతిగారూ!" అతను విసుక్కున్నాడు.

"పోనీండి. తప్పు నాది. . . .చెప్పండి మీ కథ"

"నే పుట్టిన రెండేళ్ళకు అమ్మ కన్నుమూసింది. నాన్న లౌక్యుడు. కేవలం నా పోషణనిమిత్తమేనంటూ పార్వతిగార్ని పెళ్ళి చేసుకున్నారు. ఆవిడను అమ్మ బ్రతికున్నరోజుల్లోనే ప్రేమించారుట నాన్న. సంఘం నియమించిన కట్టుబాట్లకు భయపడి ఆమెను చేరదియ్యకపోయినా, ఆమంటె ప్రాణం పెట్టేవారని మావయ్య వాళ్లు చెప్పేవారు. అమ్మ అడ్డు తొలిగింది. పార్వతిగారు నా తల్లిగా మా యింట్లో అడుగుపెట్టింది. నాన్న ధ్యేయం ఫలించింది. పెరిగాను పెద్దవాణ్నవుతూన్నాను.

"ఇక్కడ నా సవతితల్లిగురించి కొంత చెప్పుకోవాలి. ఆమె వస్తుతాలేని కుటుంబంనుంచి వచ్చిన వ్యక్తి. నాన్నను పెళ్ళిచేసుకున తర్వాత ఆ లేదనే పదం బొత్తిగా దూరమయంయ్యింది. ఆరీత్యా ఆమె పుట్టింటివారికి ఆరి కంగా సహాయంచేస్తూండేదావిడ

"నేను కాలేజీలో ప్రవేశించాను. పార్వతిగారివల్ల నే ననుభవించిన మనఃక్లేశం ఏమీలేదు. మొదట్నుంచీ ఆమెకు నేనంటే ముభావమే తప్ప, మరో అభిప్రాయం వుండేదికాదు. కొన్నాళ్ళకి రాథ మా యింటికొచ్చింది.


"రాథ పార్వతిగారికి మేనకోడలు. ఎందుకనో సరిగ్గా చెప్పలేనుగాని, నాకో వింతైన మనస్తత్వం అలవాటయిపోయింది. కొందర్ని చూస్తూంటె విపరీతమైన అభిమానం, మరి కొందరి చూస్తుంటె మండు కొచ్చేంత కోపం—ఏ కారణం లేకుండానే కలిగేది నాకు. రాధపై రెండోగుణం బాగా పనిచేసింది. దాని క్కొంత కారణం ఆమె ఆడంబరం, గర్వంనూ.

"మా కాలేజీలోనే చదివేది రాథ. నాకంటె ఒక సంవత్సరం జూనియరు. కాలేజీలో అంతా ఆమెను మారుపేర్లతో పిలుస్తూండేవాళ్లు. దానికితగ్గట్టు ఆమె ప్రవర్తన గూడా అలాగే వుండేది. నాకిది సరిపడేదికాదు. ఎవరైనా రాధను పల్లెత్తుమాటంటె నా ప్రాణం చివుక్కుమనేది. ఒకటీ రెండుమార్లు రాధని హెచ్చరించాను—కాస్త అణకువగా వుండమని 'నీకెందుకు పోదూ'—అని ధిక్కరించింది.

"గుర్నాథం మా కాలేజి బెస్ట్ యాక్టర్! నిజ జీవితంలో గూడా అతను నటుడే! రాధ అతని వల్లో పడిపోయింది. గుర్నాథం గురించి నాకు బాగా తెలుసు. వాడంత దగుల్బాజీ,దౌర్భాగ్యుడూ మరొకడు లేడు. ఆమె వాడితో తిరుగుతూంటె నాకెదో భయంగా వుండేది.

"ఒకసారి రాధకి చెప్పిచూశాను. నవ్వి వూరుకుంది. మరోసారి హెచ్చరించాను. . . .'నీకు కాకుండా పోతున్నాననా నీ బెంగ' అని దెప్పిపొడిచింది. నా అభిమానం దెబ్బతింది. అప్పట్నుంచీ ఆమె విషయమేదీ పట్టించుకోలేదు నేను. పైగా ఆమంటే అసహ్యం గూడా పుట్టుకొచ్చింది.

"ఏది జరక్కూడదో అదే జరిగింది! గుర్నాథం రాధని వంచించి పలాయనం చిత్తగించాడు. ఇంట్లో ఈ విషయాలు తెలిసేవికావు. ఒకరోజు గదిలో రాధ వంటరిగా కూర్చుని ముఖాన్ని చేతుల్లో దాచుకుని ఏడుస్తూంది. ఎటువంటివాడికైనా ఆమె నా పరిస్థి



తుల్లోచూస్తే గుండె తరుక్కుపోగలదు. నేనలా అనుకోలేకపోయాను.

"రాధ నన్నుచూచి చిన్నబుచ్చుకుంది. నవ్వు కుంటూ వెళ్ళిపోయాను. ఒకరోజు రాధ పెళ్ళివిషయం కదిపారు. చివరకు తేలిందిది : నేను రాధని చేసుకోవాలిట. ఇంత సాహసం నే చెయ్యలేను! అందుకనే చేసుకోనని ఖచ్చితంగా చెప్పాను. పార్వతిగారు ఆరోజు నాపై నెంత కోపాన్ని ప్రదర్శించారో ఇప్పటికీ గుర్తే."

"ఇంతవరకూ ఇంట్లో రాధ విషయం తెలియదనుకున్నాను. కాని ఆ రాత్రి కాస్త ఆలస్యంగా యింటి కొచ్చాను. రాధగదిలో పార్వతిగారు, రాధ మాటాడు కుంటున్నారు. వాళ్ళ మాటలు వినాలనే కుతూహలం నను లొంగదీసింది. విన్నాను. ఆశ్చర్యపోయాను. విశ్చేష్టుడనయ్యాను. పార్వతిగారు రాధ నోదార్చుతూ అంటుంది—'స్త్రీకి శీలం పెట్టని ఆభరణం. అయినా నీకింత తొందరపాటు పనికిరాదు రాధా. అయిందేదో అయిపోయింది. అంతా మరిచిపో. నీ పెళ్ళి మధుతోచేసే బాధ్యత నాది. ఆయనగారితో నీ పెళ్ళి విషయం గట్టిగా చెపుతాను. మధు వినకపోతే ఆస్తిలో చిల్లిగవ్వయినా దక్కనివ్వనని భయపెట్టమని హెచ్చరిస్తాను. నామాట ఆయన వింటారనే నమ్మకం నాకుంది. తండ్రిమాట జవదాటడు మధు. నిశ్చింతగా వుండు" ఇంకా ఏదో చెప్తుందికాని, నే నక్కడ నిలబడలేక బయటకొచ్చాను.

"ఆరాత్రే స్త్రీ జాతిమీద నాకు ఏహ్యభావం పుట్టుకొచ్చింది. చివరికి ఓ నిశ్చయానికి వచ్చాను. నే నింకా ఆ యింట్లో, ఆ వాతావరణంమధ్య వుంటే నాన్నగారికీ, నాకూ ఎప్పుడూలేని మనస్పర్థలు రాక తప్పవు. రాధ చేసిన తప్పు నాన్నకి చెప్పగలను. అయితే ఆమెను అల్లరిపెట్టడం నా ధ్యేయంకాదు. అందుకే ఆ యింటినుంచి పారిపోయి ఈ వూరు వచ్చాను. ఉద్యోగం చేస్తున్నాను.

"ఈ విషయం ఇంతవరకూ ప్రసాదరావు క్కూడా చెప్పలేదు. వాడితో సరదాకోసమే ఉద్యోగం చేస్తున్నానని చెప్పాను. ఇప్పుడు మీకూ నా పరిస్థితి చెప్పే వాడ్ని కాదు. అయితే చెప్పక తప్పలేదు. మీ రిదంతా కథకాదని నమ్మితే ధన్యుడ్ని."

"భలేవారె. . . .కథనుకోటానికి మీరేం కల్పించి చెప్పలేదుగా."

"ఇంతా ఎందుకు చెప్పానో గూడా గ్రహించారా?"

"వూహు. . . . ." తల తాటించింది.

"జీవితం సుఖమయంగా వుండాలంటే మనసుకి నచ్చినవ్యక్తి నాతో భాగంపంచుకోవాలనే ఆకాంక్షి నా కుండటం సహజం. ఇంతకుముందు అలాంటి వారెవ్వరూ నాకు తటస్థించలేదు. ఇప్పుడు మీరు కలిగారు నా అదృష్టవశాత్తు."

"మిమ్మల్ని "అంటే?" పెళ్లిచేసుకోవాలనుకుంటున్నా సరస్వతీ!"

ఆమె బిత్తర పోలేదు. ఇలాంటిమాట అతన్నుంచి ఎప్పుడైనా వినాల్సివుంటుందని ఆమెకు తెలుసు. అయితే ఆ ఘట్టాన్ని ఇంత త్వరగా మాత్రం ఊహించలేదామె.

నిశ్శబ్దం నిలిచింది. మళ్ళీ అతనే అన్నాడు—

"మీ మంచితనం నన్ను ఆకర్షించింది. స్త్రీల పైనవున్న నా వికృత భావాన్ని దూరం చేసింది—"

వి వ శు వ

"నన్నూ ఆలోచించుకోనివ్వండి" ఆమె అతని మాట కడ్డుపడింది.

"ఏ నిర్ణయాన్నీ అంత త్వరగా చేసుకోలేక పోతున్నాను. క్షమించండి. వేళయింది. వస్తాను" అంటూ ఆమె వెళ్ళిపోయింది.

మధుమూర్తి ఆరోజు సెలవుపెట్టి రూంలోనే కూర్చున్నాడు.

*   *   *

రాంబాబుకి పాఠం చెబుతోంది సరస్వతి. రోజూ చక్కగా బోధించే పంతులమ్మ ఈరోజు యింత హడావిడిగా, గంద్రగోళంగా చెప్పేయడం వాడికి నచ్చలేదు. పంతులమ్మ మనసుని పట్టుకు పీడిస్తున్న సమస్య ఏవిటో వాడికి తెలిస్తేగదూ! అందుకే అమాయకంగా అన్నాడు.

"ఏవిటండీ మాష్టారూ! ఇవ్వాళ మీకూ, అక్కయ్యకు మళ్లే మనసు మనసులో లేదా"

తనవాలకం ఆ కుర్రాడు గమనించినందుకు గాభరాపడిపోయింది సరస్వతి!

"రేపు మా బావగా రొస్తున్నారుగా ఫొరెన్నుంచి.

అమ్మాయి:-మాష్టరూ నా కంఠం ఎప్పటికైనా ఉపయోగం లోకి వస్తుందా?

సంగీతం మాష్టరు:-ఆ! ఇళ్ళంటుకొన్నప్పుడు.

కరియావుల రాం (కావలి)

అందుకని కాబోయే శ్రీమతి సువర్చలా రాజేంద్రగారు ఇవ్వాళనుంచే మతి పోగొట్టుకున్నారు!" అని వాళ్లక్కయ్య మనసెందుకు బాగోలేదో చెప్పాడు. అంతలో సువర్చల అక్కడికి రానే వచ్చింది.

"ఓరి పిడుగా! ఏవిట్రా చెప్పేస్తున్నావ్. వుండు నీ పని చెప్తా!" అంటూ వాడి చెవి మెలి పెట్టింది.

"వదలవే అక్కా! ఇది బావగారిచెవికాదు. . . . నాదే. . . .నాది" అన్నాడు.

సువర్చలతోపాటు సరస్వతీ నవ్వేసింది.

"వాడన్నట్టు బావ రేపు వస్తున్నారు. పార్టీ ఏర్పాటు చేస్తున్నాం. ఎలాగో రేపు ఆదివారం కాబట్టి కాస్త పెందరాళే వచ్చేయండి. మర్చిపోవద్దండోయ్" అని చెప్పేసి రేపు పార్టీకి కావలసిన సదుపాయసేకరణ కోసం కాబోలు హడావిడిగా వెళ్ళిపోయింది సువర్చల.

సరస్వతి ఆరోజు పాఠమాపివేసి ఆఫీసుకి బయలు దేరింది!

ఆఫీసులోకూడా పనిచెయ్యి బుద్ధి పుట్టడం లేదు. మధుమూర్తితో ఏమని చెప్పాలి? తను అతన్ని పెళ్ళి చేసుకోలేదు. అందుకు తను నోచుకోలేదు. ఈమాటె అతనితో చెబుతే? అసలే అమాయకుడు. అతని కథ వింటె తన మనస్సు చివుక్కుమంది. ఆనాడు రాధ బాధించింది. ఈనాడు తను తట్టుకోలేడేమో అతను.

అంతమాత్రాన పెళ్ళికి వప్పుకుంటె ఇంతకంటె విపరీత పరిణామాలకు దారితీయవచ్చు తమ భావి జీవితం. కాబట్టి తను అతన్ని పెళ్ళిచేసుకోలేనని చెప్పాలని నిశ్చయించుకుంది.

ఆ సాయంత్రం కాస్త ముందుగా యింటి కొచ్చింది. అతను ఆమెకోసమే ఎదురు చూస్తున్నట్టు గుమ్మందగ్గర నిలబడ్డాడు. ఆమెవైపు ఆత్రంగా చూశాడు.

ఆమె ఆగింది. క్షణంసేపు అతనివంక చూచింది. తల దించుకుంది. నేలపై తన చూపు నిలిపి అంది—

"మిమ్మల్ని పెళ్ళి చేసుకునేపాటి అర్హత నాకు లేదు. నన్ను మర్చిపోండి" అతి కష్టంమీద ఆరెండు ముక్కలూ అనేసి తన గదిలోకి వెళ్ళిపోయింది. తలుపుమూసి గడియపెట్టింది. తలుపుమీదనే భారంగా జేరగిలపడింది.

—ఆ రాత్రంతా నిద్రపోని సరస్వతి తెల్లవారడం కూడా గమనించలేని పరిస్థితుల్లో వుండిపోయింది. ఇట్టే ఏడుగంటలయింది. తలుపుతీసి బయటకొచ్చింది.

అయాచితంగా ఆమె చూపు మధుమూర్తి గది వైపు నిలిచింది. తలుపులు తెరచి వున్నాయి. గదంతా బోసిపోయినట్టుంది! ఆమె మనస్సు చివుక్కుమంది!

"తెల్లవారుఝామునే గది ఖాళీచేసి వెళ్ళిపోయాడమ్మా. నీ కీ ఉత్తరం ఇవ్వమని చెప్పాడు" అని ఉత్తరం ఆమె కిచ్చింది అన్నపూర్ణమ్మగారు.

గబగబా గదిలోకి వెళ్ళి ఉత్తరం విప్పి చదివింది సరస్వతి.

'నా కెవరిమీదా కోపం లేదు. నే నిలా వెళ్ళిపోటానికి కారణం నేనే. నా కీ లోకంలో నమ్మలేని వస్తువూ నేనే! నాకు నేనే అర్థంకాను సరస్వతీ! గాలి దురుసుకు ఊగిపోయే గడ్డిపరకను నేను! నీ మనసు నొప్పిస్తే క్షంతవ్యుడిని.'

'మధుమూర్తి'

మధుమూర్తి అమాయకంగా ఆమె ముందు కనుపించినట్టయింది. జాలిగా రెండు కన్నీటిబొట్లు రాల్చింది సరస్వతి.

గుమ్మందగ్గర నిలబడ్డ సువర్చల తనను పలుకరించేసరికి మళ్ళీ ఈలోకంలోకి వచ్చిపడిందిసరస్వతి. కాగితాన్నిదాచుకుంటూ లేని నవ్వుని తెచ్చిపెట్టుకుని—

"రండి. . . .ఎంతసేపయింది మీరు వచ్చి" అని ఆహ్వానించింది.

"నేను కూర్చోటానికి రాలేదు. అందరూ వచ్చారు. పార్టీ ప్రారంభించే వేళవుతూంది. మీరు త్వరగా తయారవుతే సంతోషిస్తాను. బావకి పంక్చువాలిటీ అంటే ప్రాణం. ఇంత లేటయితే ఏమైనా అనుకుంటారు. రండి మరి" అంటూ సరస్వతిని తొందర పెట్టింది సువర్చల.

పదినిమిషాల్లో తయారై సువర్చలతోపాటు పార్టీకి వెళ్ళింది సరస్వతి.

గుమ్మందగ్గరే సరస్వతిని చూచిన రాజేంద్ర ముఖం చిరునవ్వుతో వెలిగిపోయింది! అతను సూటులో చూడ ముచ్చటగా వున్నాడు.

"ఈయన బావ రాజేంద్ర—వీరు రాంబాబుకి పంతులమ్మగారు, సరస్వతీదేవి" అని ఇద్దరికీ పరిచయం చేసింది సువర్చల. (సశేషం)



రఘురాం ఫిలిమ్స్‌వారి "తండ్రులు — కొడుకులు"లో కృష్ణకుమారి



ప్రసాద్ ప్రొడక్షన్సు వారి "ససురాల్" హిందీ చిత్రంలో మహమూద్, సుభాకోటే, ధూమల్



శ్రీరామకృష్ణ ప్రొడక్షన్స్‌వారి "టాక్సీ రాముడు"లో దేవిక, ఎన్. టి. రామారావు.

సినీవిహారం

(11-వ పేజీ తరువాయి)

చిత్రంలోనిది దర్శకుడు విఠలాచార్య, మాటలు కృష్ణమూర్తి, కామెరా చంద్రు, నిర్మాతలు సుందర్‌లాల్ నహాతా అండ్ డూండీ, స్టూడియో గోల్డెన్

* * *

బికారిరాముడు వికారి, అతనికి ప్లాస్టిక్ సర్జరీ చేసింది వనజ, అందుకు పరమ సంతోషించింది ఆరోజు రాముడు ముఖంచుట్టూ కట్టిన కట్లును వనజ విప్పుతూంది మారిపోయిన ప్రియుని ముఖారవిందం చూసి పరవ మురిసిపోతూ, వనజకు "మీ ఋణం ఈ జన్మలో తీర్చుకోలేమమ్మా" అని కృతజ్ఞత చెప్పింది "హాయరా! నాతండ్రీ" అంటూ . అదే వేళకు రాముడితండ్రి కృష్ణార్యు ఆసుపత్రికి వచ్చాడు, తల్లి సుభద్రమ్మ, తమ్ముడు మోహన్ కూడా వచ్చారు ఇది మహేశ్వవారి చిత్రం "బికారి రాముడు" చిత్రంలోని ఆఖరిదృశ్యంలా కనిపించింది వారంతా తిరిగి సుఖంగా కలుసుకున్న వాతావరణం ఏర్పడినమీదట కథ కంచికే వెడుతుందికదా!

ఈ సన్నివేశంలో 'రక్తకన్నీరు' నాగభూషణం, రాజసులోచన, మీనాకుమారి, కాంతారావు, సి. ఎస్. ఆర్, జి. వరలక్ష్మి నటించారు. ఈ చిత్రానికి దర్శకుడు, రచయిత పాలగుమ్మి పద్మరాజు; కామెరా మాధవ్ బుల్‌బులే; నిర్మాత బి. ఆర్. నాయుడు. స్టూడియో గోల్డెన్.


ఈ చిత్రానికి మల్లాది రామకృష్ణశాస్త్రి, ఆరుద్ర, పద్మరాజులు పాటలు వ్రాశారు. బి. గోపాలం సంగీత దర్శకుడు; ఈ సంగీత దర్శకుడు, శ్రీరంగం గోపాలరత్నం ఇద్దరూ తొలిసారిగా ఒక పాట పాడారీచిత్రానికి.

ఈనెల ఈవారంలోనే ఈ చిత్రం విడుదల కావచ్చు. ★


* * * *

ఇటాలియన్ చలనచిత్ర పరిశ్రమకు టెలివిజన్ పోటీ

సామాన్యమానవునకు అందుబాటులో ఉండి వినోదాన్ని కలిగించేవి చలనచిత్రాలు. సంఘంపైన చలనచిత్రాల ప్రభావం ఎంతో ఉంది. అయితే ఈ చలనచిత్రాలు కూడా ఇప్పుడు పోటీకి లోనవుతున్నవి. అదే టెలివిజన్. ఎవరి గృహాల్లో వారు చలనచిత్రాలను, పాటలను, నాటికలను చూచి ఆనందించగల అవకాశం వీటివల్ల కలుగుతున్నది. ఆ కారణంగా వాణిజ్యరీత్యా టెలివిజన్ పోటీని చలనచిత్ర పరిశ్రమ తట్టుకోలేక పోతోంది. టెలివిజన్ సౌకర్యం ఉన్న ప్రతి దేశంలోను ఈ పోటీ ఏర్పడినా కొన్ని దేశాల్లో చలనచిత్ర పరిశ్రమ పోటీకి తట్టుకొని నిలబడ గలుగుతున్నది. అలాంటి దేశాల్లో ఇటలీ ఒకటి.



గొప్ప విడుదల: 7-12-61



టెలివిజన్ పోటీ

ఇటాలియన్ చిత్రపరిశ్రమకు కూడా అన్ని దేశాలలో మాదిరిగానే టెలివిజన్ పోటీకి నిలిచింది. 1956—58 మధ్యకాలంలో ఈ పోటీ మూలంగా చలనచిత్ర పరిశ్రమ బాగా దెబ్బ తిన్నది. చలనచిత్రాలు చూసేవారి సంఖ్య 819 మిలియన్ల నుండి 730 మిలియన్లకు తగ్గిపోయింది. 1959 తరువాత కొంత బలం పుంజుకున్నా, పరిశ్రమ ఈ టెలివిజన్ పోటీని పూర్తిగా ఓడించలేక పోయింది. బాక్సాఫీస్ వసూళ్లు 1960 లో 200 మిలియన్ డాలర్లు లెక్క తేలింది. తమ పరిశ్రమ ఈమాత్రం అన్నా టెలివిజన్ ధాటీకి తట్టుకు నిలబడిందంటే అందుకు కారణం, తాము నిర్మిస్తున్న చిత్రాల్లోని ఉన్నత ప్రమాణాలు విదేశీ వాణిజ్యాన్ని ఆకర్షించటమే నని పలువురు ఇటాలియన్ పారిశ్రామికుల అభిప్రాయం.

ఇటలీ చలనచిత్ర పరిశ్రమలో ఏడాదికి 168 చిత్రాలు తయారవుతున్నాయి. ఇందులో 35 సంయుక్త నిర్మాణాలు కూడా ఉన్నాయి. 1960 లో అర్జంటైనా, ఆస్ట్రియా, ఫ్రాన్స్, యుగోస్లావియా, స్పెయిన్, పశ్చిమ జర్మనీలతో ఇటాలియన్ పరిశ్రమ సంయుక్త నిర్మాణపు ఒప్పందాలు కుదుర్చుకుంది.

పోతే ఎగుమతుల దృష్ట్యా కూడా ఇటాలియన్ పరిశ్రమ పని లాభసాటిగానే ఉంది. 1960 లో పరిశ్రమ 3000 ఎగుమతి ఒప్పందాలు చేసుకుంది.

మన దేశంలో కన్న ఎక్కువ చలనచిత్ర ప్రదర్శనశాలలు ఇటలీలో ఉన్నాయి. అన్ని వాటితో కలిపి మొత్తం 15,000 న్నాయి. ఒక్క 1960 లోనే స్వదేశీ, విదేశీ చిత్రాలన్నీ కలిపి 520 కొత్త చిత్రాలను కూడ వీటిలో ప్రదర్శించారు.

ఐతే టెలివిజన్ పరిశ్రమ కూడా ఏ యేటికాయేడు పెరుగుతూనే ఉంది. చలనచిత్ర పరిశ్రమపై ఈ ధాటీ కూడా పెరుగుతూనే ఉంది. 1955 లో ఇటలీలో 180,000 టెలివిజన్ సెట్టులు ఉండేవి. 1960 నాటికి 2 మిలియన్‌లు పైగా ఏర్పడ్డాయి.

ఇలా ఈ రెండు పరిశ్రమలు ఒకదాని కొకటి పోటీగా తయారవుతున్నా ప్రజలు మాత్రం సమంగానే ఆదరిస్తున్నారు. తమ తమ విలాసాలకు వెచ్చించే ధనంలో సుమారు 60% చలన చిత్రాలు చూసేందుకు ఖర్చు చేస్తున్నారు.

ఒకవిధంగా చూస్తే ఇటాలియన్ చలన చిత్ర పరిశ్రమ పేరు, ప్రఖ్యాతి, ఆ దేశపు నటీనటులవల్లనే వస్తున్నాయని చెప్పాలి. సోఫియా లారెన్, గినాలోల్లో బ్రిగిడా లాంటి నటీమణులు విదేశీ చిత్రాల్లో పాల్గొంటూ౦టంవల్ల ఆదేశపు నటీనటుల శక్తి సామర్థ్యాలు వెల్లడవుతున్నాయి. ఇటలీ పరిశ్రమలో ఫలాని పద్ధతి చిత్రాలే నిర్మించాలనే నిర్బంధమేమీ లేదు.

(56–వ పేజీ చూడండి)

హరివంశం

(12-వ పేజీ తరువాయి)

మధువిద్య, సంవర్గవిద్య, పంచాగ్నివిద్య, ఉద్దాలకాంతర్యామివిద్య, గార్గ్యక్షరవిద్య, జ్యోతిషాం జ్యోతిర్విద్య, మైత్రేయావిద్య, ఆదిత్య మండలస్థసత్యబ్రహ్మవిద్య, ఉషస్తహోళవిద్య, ప్రతర్దనవిద్య, అక్షిస్థసత్యబ్రహ్మ విద్య, బాలాకివిద్య, అజావిద్య, రుద్రవిద్య, చతుర్ముఖవిద్య—అన్నియు వారికి కరతలామలకములగునట్లు చేసెను. మరియు కావ్యవిద్యలైన తైత్తిరీయ పురుషవిద్య, ఉద్గీథోపాసన ప్రణవవిద్య, ప్రణవే పరోవరే యస్త్రాది దృష్టివిద్య, ప్రణవే హిరణ్మయ నిశిష్ట భగవద్దృష్టివిద్య, జైష్ఠ్య శ్రేష్ఠ్య ప్రాణ విద్య, ప్రాణవాసస్త్వాదృష్టివిద్య, చాందోగ్యే పురుష విద్య, హోనోపాయన చింతనవిద్య, ప్రణవే రసతత్వాది దృష్టివిద్య, నామ ప్రకృతిషు బ్రహ్మదృష్టివిద్య, ఉద్గీథదే ఆదిత్యదృష్టివిద్య, మనశ్శిత వాక్చిత్రాది విద్య, కృత్స్నే వద్ధిధవిద్య, జీవే బ్రహ్మదృష్టి విద్యలను బోధించెను.

రామకృష్ణులు క్షత్రియులు గనుక వారికి సాందీపని ప్రత్యేకముగా సరహస్యముగా ధనుర్వేదమును, ధర్మ న్యాయ పథములను, ఆరు విధములైన అన్వీక్షకిని, రాజనీతిని గూడ నుపదేశించెను. మరియు వారిని చతుష్షష్టి కళలలో శిక్షించెను. గీతము, వాద్యము, నృత్తము, నాట్యము, ఆలేఖ్యము, తిలకము, నానారచనా, పుష్పాస్తరణము, అదర్శనము, వసనాంగరాగము, మణిభూమికాకర్మ, జనసైపథ్య యోగము, కర్ణపత్ర యోగము, సుగంధశుద్ధి భూషణయోగము, ఇంద్రజాలము, కౌచుమారము, హస్తలాఘవము, చిత్రశాకాపూప ముఖభక్ష్య వికార విక్రియ, పానకరసరాగాసవయోజనము, సూత్ర క్రీడ, సర్వవస్తు ప్రకృతి కృతి నిర్మాణము, వీణా డమరుకవాద్య ప్రహేళిక, స్వప్నిన్నరూపరచనా, దుర్వంచకయోగము, పుస్తకవాచనము, నాటకాఖ్యాయకా దర్శనము, కావ్య సమస్యాపూరణము, పట్టికా బాణవేత్ర వికల్పము, తక్షకర్మ, వాస్తువిద్య, రూప్య రత్న పరీక్ష, ధాతువాదము, మణిరాగ విజ్ఞానము, ఆకరజ్ఞానము, వృక్షాయుర్వేద యోగము, మేష కుక్కుటలావుక యుద్ధ విధి, శుకశారికా ప్రలాపనము, ఉత్పాదనము, కేశమార్జన కౌశలము, అక్షర ముష్టికా కథనము, మ్లేచ్ఛితకవికల్పము, దేశభాషా జ్ఞానము, పుష్పశకటికా, నిమిత్తజ్ఞానము, యంత్ర మాతృకాధారణ మాతృకాసంవాచ్యము, కావ్యక్రియ, అభిదానకోశము, ఛందోజ్ఞానము, క్రియాకల్పము, ఛలితయోగము, వస్తుగోపనము, ద్యూత విశేషము, ఆకర్షక్రీడ, బాలక్రీడనకము మొదలైన సర్వ కళలను వారు సాందీపనివద్ద నేర్చిరి.

మహానందుడు సాందీపని ఈ శిష్యులను చూచి, తన శిష్యుని చరిత్రమును తలచుకొనును. తాను ఈ అధ్యాసనజాలములో నేల పడితినా యనుకొనును. కాశీరాజు తన్ను శ్రీకృష్ణదేవుని గూర్చి హెచ్చరించుటయు తాను చెప్పుటయు, శ్రీకృష్ణదేవుడు నవ్వుటయును.

"శ్రీకృష్ణ! కాశీరాజు నిన్ను తన యింద్లకు భిక్షకు రమ్మనినాడయ్యా!" అని మహానందుడనును.

"ఆసంగతి సరియేగాని, తమ గురుత్వ మెట్లు సాగుచున్నది?" అని శ్రీకృష్ణ దేవుడు ప్రశ్నించును.

"ఎట్లు సాగుచున్నదా!" అని మహానందుడు చేతిలో నేలను చూపును.

శ్రీకృష్ణదేవుడు గల్లున నవ్వును. బలరాముడు మందహాసము చేయును. ఇట్లు లనును.

"ఆచార్య! తమరు తమ్ము మరచిపోవుచున్నారు. శిష్యుని చూచుకొని, అద్వయ బుద్ధిని వదిలిపెట్టుచున్నారు."

"శ్రీకృష్ణ! విన్నావుగదా బలరాముని మాటలు. నేను జడుడను. నాకు బుద్ధి యెట్లుండును. అందులోనను అద్వయబుద్ధియా! బాగున్నది. నేను ఒక్కడను పడి యేడ్చితిని. ఆ భార్యయేమో నన్ను పట్టుకొని వ్రేళ్లాడును. దానికి ఎప్పుడును డబ్బు కావలయును. మా శిష్యుడున్నాడు గదా, వాసుదేవుడు, అత డిచ్చుటకు జంకడు. నేను వద్దందును. చదువు చెప్పుటకు డబ్బునకా అందును. అదియునుకాదు. అచ్చట నేను గురువునా! మా వాసుదేవుడు గురువా? అని నా అనుమానము. నేను ఇప్పు డాతనివద్ద నెన్నియో విద్యలు నేర్చికొంటిని. అన్నియు క్రొత్త విద్యలు. అచ్చట నేను చెప్పుట, అతడు నేర్చుట లేదు. అతడు చెప్పుట, నేను వినుటయు నున్నది. మరి ఈ బలరాముడేమో ఇట్లు లనును."

"మరి అవతార కథనము ఎంతవరకు వచ్చినది?" అని శ్రీకృష్ణదేవుడు నవ్వును.

"అవతార కథనమా! అవును. అసలు వాసుదేవుని అవతారము. సుదక్షిణతో పెండ్లియయిన గాని పక్వమునకు రాదు. శ్రీకృష్ణ! నీవు ఒక్కసారి కాశీరాజ దుహితను దర్శించవల యునయ్యా! ఆమె మిక్కిలి తెలిసినది. ఆమెయు, ఆమె తండ్రియు నిన్ను చూడవలయునని కన్నులలూ వత్తులో వేసుకొని యున్నారు."

"పౌండ్రకుడు సహించునా!"

"సుదక్షిణ గడుసరి. రాజు చమత్కారి. పౌండ్రకుడు వేషధారి. చూడగా సంతయు ప్రహసనమువలె నుండును. అందులో నీవుగూడా నొకభూమికవు."

"కావచ్చును."

"అనగా రాజు కోర్కె తీర్తువనియే గదా?"

"మహానంద! నీవు అచ్చమైన తెలివివి.'

(సశేషం)



అన్నపూర్ణావారి 'ప్రొడక్షన్ నెం. 8' లో రాజసులోచన.



రఘునాథ వారి 'తండ్రులు — కొడుకులు'లో శారదా, పద్మనాభం.

(53-వ పేజీ తరువాయి)

ఇటాలియన్ చలనచిత్రనిర్మాత లందరూ భారీ చిత్రాలో, పరిశీలనాత్మక, ప్రయోజనాత్మక చిత్రాలో నిర్మించి ప్రసిద్ధి పొందినవాళ్లే. ఇందు కుదాహరణగా "వార్ అండ్ పీస్, జోస్పెలిటా, రాక్కో అండ్ హిస్ బ్రదర్సు" చిత్రాలు చెప్పుకో వచ్చు.

సర్వసాధారణంగా ఉండే ప్రేమ కథలు, కాము కత్వ ప్రేరకాలు, హింసాకృత్యాలు, గాయనీ గాయ కుల చరిత్రలు ఆధారంగా తీసిన చిత్రాలు కూడా వేలాది ప్రేక్షకులను ఆకర్షిస్తున్నాయి. జిలవ్, యూలవ్, స్వోర్డ్ విథవుట్ ఫ్లాగ్, "బెడ్డి బాయిన్ ఆఫ్ సాంగ్, మ్యాడ్ నోడెస్సి, బారాన్యాడ్ మొదలైన చిత్రాలు ఈ కోవకు చెందినవే. ★

నిర్మల నోటినుండి వచ్చిన యీ మాటలతో జీవితంలో గొప్ప విజయాన్ని సాధించా ననుకున్నాడు.

"నిర్మలా .... !" అంటూ ఆమెను దగ్గరగా తీసుకున్నాడు.

నిర్మలను పెళ్ళి చేసుకున్నాడు. ఆరోజు తానెంతో అదృష్టవంతునిగా మురిసిపోయాడు.

అప్పటినుండి తన ప్రాణానికి మరో పేరు నిర్మల. అటువంటి నిర్మలను పోగొట్టుకుని జీవచ్ఛవంలా బ్రతుకుతున్నాడు. నిర్మల — సాంసారిక జీవితంలో ఎటువంటి ఆలోచనలకు తావులేకుండా పోయింది. ఆమె తన దగ్గరగా ఉంటే లోకాన్నే మరచిపోయేవాడు. ఆ నిర్మలను మరచిపోగలడా ? నిర్మల కన్ను మూస్తూ లలితను పెళ్లి చేసుకోమని చెప్పినా, తాను లలితకు, నిర్మల కున్నంత స్థానా న్నివ్వగలడా ? లలితకు అన్యాయం చేసినవాడవుతాడేమో !

అనేక విధాలుగా ఆలోచించి చూశాడు. అతని ఆలోచనల్లో ఎటువంటి నిర్ణయానికి రాలేక పోయాడు. చివరికి తన జీవిత మేమవుతుంది ? పాపను చూసేవా రెవరు ?

ఆలోచనలు మానుకుందామన్నా కుదరడంలేదు. ఒకదానిపై మరొకటి సమస్యలపై సమస్యలు సాలిగూడులా తన చుట్టూ ఆవరించుకొంటున్నాయ్. ఎలా పరిష్కరించాలి ?

రాజా ఆ సాయంత్రం వచ్చాడు.

"అంబరం .... నే చెప్పిన విషయం గూర్చి బాగా ఆలోచించుకున్నా వనుకుంటా. చూడు ...... మన మేది చేసినా, భవిష్యత్తు నాలోచించి చేయాలి. ఇలా ఎంతకాలమని సంసారరహితమైన జీవితంతో కాలం గడపగలవు ? నిర్మల పోయి మూడు నెలలైనా కాలేదు. చిక్కి సగమైపోయావ్. నీ గూర్చిన జాగ్రత్త ఏమీ తీసుకుంటున్నట్టు లేదు. నీవు నాలా ఒంటరివాడివి కావు. నేను పెళ్లి చేసుకొన్నా, చేసుకోపోయినా బాధ అంతగా లేదు. నా వెనకాల అడిగేందు కెవరూ లేరు. నా మూలంగా బాధపడేవా రంతకన్నా లేరు. ఒకమారు అలాగే నీవాలోచించి చూడు. పసిపాప ఉంది. దానికి తగిన భవిష్యత్తు చేకూర్చాలి. అది నీమీద ఆధారపడి ఉంది. నేను చెప్పిందే మళ్లీ మళ్లీ చెప్పడంవల్ల ప్రయోజనంలేదు. ఏదో ఒక నిర్ణయానికి రా. నీకిక చెప్పదలుచుకోలేదు."

రాజా మాటలతో అంబరం చాలసేపు దీర్ఘంగా యోచించాడు. ఇదివరకనే ఆ విషయంమీద ఆలోచించుకున్నా .... రాజా మాటల్లో సత్యం గోచరిస్తోంది.

"అవును ఇపుడొక నిర్ణయానికి రావాలి" గొణిగాడు అంబరం.

ఆ మిత్రు లిరువురి మధ్య చాలసేపు మౌనం నిలిచిపోయింది.

"రాజా .... సరే, నీ మాటే నెగ్గిందిలే .... !"

అంతతో రాజా ఎగిరి గంతేశాడు. హృదయమెంతో తేలికైనట్టుగా ఫీలయాడు.

*   *   *

లలిత అంబరాన్ని వివాహం చేసుకొంది. నిర్మలను మరపించి ఆనందింప జేసేందుకు ప్రయత్నిస్తోంది.

ఆదర్శ జీవులు

(9వ పేజీ తరువాయి)

అంబరం కూడా లలిత సహచర్యత్వంలో నిర్మలను నెమ్మదిగా మరచిపోగల్గుతున్నాడనే చెప్పాలి.

రాజా తరచు అంబరాన్ని కలుసుకొంటున్నాడు. కష్టసుఖాలు మాట్లాడుకొంటున్నారు.

కాలచక్రం రోజుల్ని లెక్కిస్తూ దొర్లిపోతోంది. సంవత్సరాలు గడిచినయ్.

పాపతో నిర్మలను చూసుకొని, లలిత దాంపత్య

ఒక ఉపన్యాసకుడు రెండు గంటలనుండి ఏకధాటీగా ఉపన్యసిస్తున్నాడు. అప్పటికే శ్రోతలు విషయశూన్యమైన ఆ ఉపన్యాసం వినలేక విసుగెత్తివున్నారు. కాని యిదేదీ గమనించకుండా ఆ వ్యక్తి యిలా చెప్పకుపోతున్నాడు:

"మనకు యింకా మతిపోగొడుతున్నవి ఏమిటంటే ఈరకరకాల పార్టీలు, యీ వేరువేరు మతాలు, యీ అంతర్జాతీయ రాజకీయాలు...యింకా... యింకా...యింకా..." అని ఆ వక్త తడుముకుంటూ వుండగా సభలో ఒక మూలనుండి ఒక శ్రోత "వినేవాళ్ళ బాధనైనా గమనించకుండా యింకా సాగిపోతూవున్న యీ ఉపన్యాసం!" అంటూ పూర్తిచేశాడు.

బి. వి. వి. ఆర్. సుబ్బారావు, (అనపర్తి)

జీవితంలో ఎలాటి ఒడిదుడుకులు లేకుండా యీ మూడు సంవత్సరాలు సుఖంగానే గడిచిపోయినయ్.

ఒకరోజు సాయంత్రం అంబరం కాలేజీనుండి హుషారుగా నడచివస్తున్నాడు.

దగ్గరలో ఉన్న క్లాక్‌టవర్ 'టంగ్ .... టంగ్ ....' మంటూ ఆరు గంటలు కొట్టింది. యాంత్రికంగా గంటలను లెక్కపెట్టాడు అంబరం. సమయంతోబాటు రోజు, రోజుతో బాటు నెల, సంవత్సరాల క్రిందటి గాధ జ్ఞప్తి కొచ్చింది. ఉలిక్కిపడ్డాడు అంబరం.

సరిగ్గా, ఇదే సమయంలో, ఇదేరోజు, ఇదే నెలలో నిర్మల తనకు పాపనిచ్చి హాస్పిటల్లో కన్ను మూసింది. ఆ దృశ్యం కండ్లకు కట్టినట్టుగా కనిపించింది. కళ్లల్లో నీళ్ళు నిండుకున్నాయ్. రోడ్డు, రోడ్డుమీది మనుషులు, కార్లు, దీపస్తంభాలు అన్నీ అస్పష్టంగా కనిపిస్తున్నాయ్. 'నిర్మల' అని నోట్లోనే ఉచ్చరించుకున్నాడు. ఆ నిర్మల తలంపులో కళ్ళు చూస్తున్నా గ్రుడ్డివైనాడు. చెవులున్నా వినిపించడంలేదు. ఆనాటి దృశ్యం కళ్ళ కెదుట తెరగా ఏర్పడి చిత్రీకరిస్తున్నట్టు కనిపిస్తోంది. ఆ తెర కవతల అంతా అంధకారం. ఆవేదనగా అడుగులు వేస్తున్నాడు. అతడు వేయడంలేదు అడుగులు. ఒక ముఖ్యమైన రోడ్డని కూడా మరచిపోయి కాళ్ళు దాటి కని తోచినట్టుగా నడుస్తున్నాయ్.

వెనుకనుండి వచ్చే లారీ హారను కూడా వినిపించలేదు. చాలా వేగంగా వచ్చే లారీ—'హారను వేసినా నిర్లక్ష్యం చేస్తున్నాడనే' అక్కసుతో వేమో మీదినుండి పోయి తక్కువ ఆగిపోయింది.

అంబులన్స్ వచ్చింది.

హాస్పిటల్‌లో ఉన్నాడు అంబరం.

స్పృహలోకి వచ్చి, కండ్లు తెరచి చూచాడు. తన ప్రక్కగా లలిత పాప నెత్తుకొని కళ్లనుండి నీరు ధారగా ప్రవహిస్తుండగా, తన్ను దీనంగా చూస్తోంది.

"రాజా .... రా .... జా" అంటూ నిద్ర వరించినట్టు మాట్లాడాడు అంబరం.

వెంటనే రాజాకు కబురు పంపించారు.

అంబరానికి ఏక్సిడెంటయిందని తెలిసికోగానే మరుక్షణంలో అక్కడకు చేరుకున్నాడు రాజా; అంబరంమీదపడి భోరుమన్నాడు. అంతగా లలిత కూడా విచారించి ఉండదేమో !

"రా .... జా .... వచ్చావా .... ! నే నిక బ్రతకలేను రాజా .... బ్రతకను. నాకో ఉపకారం చేయాలి. లేకపోతే నాకు శాంతి లేదు. అలా చూడు .... నా లలిత .... నా నిర్మల .... ఎలా చూస్తుందో .... ? రాజా ...., నేను నా నిర్మలను కలుసుకొంటున్నాను. లలితకు తీరని ద్రోహం చేస్తున్నాను రాజా .... ! లలితకు వైధవ్యం రాకూడదు. అవును రాకూడదు. నే బ్రతుకుతానా .... రాజా ?" పిచ్చిగా మాట్లాడసాగాడు.

"అంబరం నీవేమీ కావు. మళ్లీ వెంటనే మామూలు మనిషి వవుతావ్ .... నీ కేమీ పరవాలేదు, భయపడకు."

రాజా అంబరాన్ని తృప్తిపరచేందుకు ప్రయత్నిస్తున్నాడు. లోపల మాత్రం డాక్టర్లు పెదవి విరచిన దృశ్యం కనిపిస్తోంది. తానేం చేయగలడు? ఈ సమయంలో తాను ఏం సహాయం చేయవలసి ఉంటుంది ?

"రాజా ...., లేదు రాజా, నే బ్రతకను. నేను పోతున్నా రాజా .... ఇక ఎక్కువసేపు నీతో మాట్లాడనేమో కూడా .... నాకో సహాయం చేయాలి. అవును. చేస్తావుకదూ .... !"

"నీవేం చెప్పినా చేస్తాను. నీకోసం నా ప్రాణమైనా ధారపోస్తాను."

"నీ హృదయం నాకు తెలుసు. నీవంతపని చేయగలవాడవే. రాజా .... నే నొక పెద్ద భారాన్ని నీపై

ఆదర్శ జీవులు

దుంచుతున్నాను. దాన్ని భరించడానికి నీకు ధైర్యముంటుంది కదూ .... !"

"తప్పకుండా. నే చేయగలిగిన సహకార మేమున్నా చేయడానికి సిద్ధంగా ఉన్నాను. చెప్పు ...."

"రాజా .... నాకు మాటివ్వు. చేతిలో చేయివేసి మాటివ్వు."

తన మిత్రత్వాన్నే శంకిస్తున్న అంబరాన్ని చూసి, రాజా కనుకొలకుల్లో మరోమారు నీళ్ళు నిలిచినయ్. అలానే మౌనంగా చేతిలో చేయి వేశాడు.

"రాజా .... లలితను చూడు .... నా పాపను చూడు, నా పాపకు తండ్రి లేకుండా చేయలేను. నా లలితకు వైధవ్యం ప్రాప్తించనీయను. స్వలాభం కోసమే చేస్తున్నా ననుకో. అయినా నీవు త్యాగం చేయక తప్పదు. అవును లలితా .... నీవు కూడా. రాజా .... నీకన్నా వేరే ఆప్తులు నా కెవరున్నారు ? నాకోసం లలిత విలపిస్తుంటే నాకు శాంతి ఎలా లభిస్తుంది ? నాకు భార్యలేని లోపం నీ కారణంగా తీరింది. ఆనాడు నా పాపకు తల్లిని తెచ్చిపెట్టావ్. ఆ పాప, లలిత దుఃఖిస్తుంటే నీవు మాత్రం చూస్తూ వూరుకోగలవా .... ?"

"అంబరం .... నీ మాటలు నాకేమీ అర్థమవడంలేదు. అదేదో సరిగా విపులంగా చెప్పు."

"విపులంగా చెప్పేందుకు వోపిక లేదు.. చెప్తూ కూర్చుంటే .... పుణ్యకాలం కాస్తా మించిపోతుంది. నావని పూర్తిచేసుకోలేక పోతాను. లలితా .... ఇటు చూడు. నేను బాగా ఆలోచించే .... యీపని చేస్తున్నాను. నా మాటల్ని సరిగా అర్థం చేసుకొని, మరేవిధంగానూ ఆలోచించకుండా నిర్వర్తిస్తావుకదూ .... ! ఏం లలితా .... మాట్లాడవేం?

చేతులో పాప ముఖాన్ని, తలను నిమిరాడు అంబరం. అతని కండ్లలో నీళ్ళు నిండినయ్.

లలిత మాట్లాడలేదు. విచారంలో గొంతు పూడ్చుకుపోగా, చేతులో ముఖాన్ని కప్పుకొని యేడుస్తోంది.

అంబరం లలిత కండ్లు తుడిచాడు.

లలిత చేతిని తీసుకొని రాజా చేతిలో ఉంచి కళ్ళు మూశాడు.

రాజా చిత్తరువైపోయాడు.

తనకు విచిత్రంగా కనిపించినా, అంబరం చెప్పినదాన్ని అర్థం చేసుకొని ఆచరణలో పెట్టడమే తన మిత్రధర్మం.

అతని కండ్లనుండి పడిన అశ్రుకణాలు లలిత చేతిపై పడినయ్.

లలితవైపు చూశాడు.

పాపవైపు చూశాడు.

లలిత రాజా చేతిలోనుండి చేతిని తీసివేయలేదు. అలానే ఉంచి అంబరంమీద పడి విలపించింది.

వారు ఆదర్శజీవులు. ★

మనమూ—మన రాష్ట్రం

(13వ పేజీ తరువాయి)

తామే తార్కాణం. శ్రీ కొత్త రఘురామయ్య వంటి వారు కాంగ్రెస్‌లో చేరారంటే, ప్రభుత్వ ఉపకార్యదర్శి పదవికి రాజీనామా ఇచ్చివేసి, రాజకీయాలనే శాశ్వతంగా నమ్ముకున్నారు. పార్టీ ద్వారా ప్రజలకు ఏదో కొంత సేవచేసి, ఆ తరువాతే పదవి లబ్ధి పొందారు. అట్లా ప్రతిభావంతులు, అనుభవజ్ఞులు పార్టీని బలపరచేందుకు, తద్వారా ప్రజాసేవ చేసేందుకు పార్టీని వెదుక్కుంటూ రావాలే గాని, వారి కోసం పార్టీయే వెతుక్కుంటూ పోరాదు. అట్లా పోతే రావుగారు నేర్పినట్లే, వారూ—కాంగ్రెస్‌కు గుణపాఠం నేర్పుతారు.

* * *

అన్యాయం జరుగుతోందంటూ నిత్యమూ ఆక్రందన చేసే వర్గాలు రెండు కన్పిస్తున్నాయి—ఒకటి ఉపాధ్యాయ వర్గం, రెండు గ్రామోద్యోగి వర్గం. ఈ రెండు వర్గాలలో వారికి పని భారం, బాధ్యత ఎక్కువ; ప్రతిఫలం తక్కువ. ఇందులో మొదటి వర్గం సమాజ వ్యవస్థకు, రెండవది ప్రభుత్వ వ్యవస్థకు పునాది వంటివని, అందరూ ఎరిగి కూడా వారికి జరుగుతున్న అన్యాయాన్ని నివారించలేకపోతున్నారు. ఉపాధ్యాయుల వేతనాలలో ప్రారంభ జీతపు అంకెలు మార్చి కొంతలో కొంత తృప్తిపరచారు కాని, గ్రామోద్యోగుల సమస్య ఇంకా అలాగే ఉంది.

రెండు మూడేళ్ల క్రితం, ప్రభుత్వం గ్రామోద్యోగుల ఇబ్బందులు పరిశీలించి తగు సిఫార్సు చేయడానికి, అనంతరామన్ అధ్యక్షులుగా ఒక కమిటీని వేసింది. ఆ కమిటీ గ్రామోద్యోగికి 5, నౌకరుకు 3 జీతం పెంచాలని, కన్నిటెయుడువుగా ఏవో కొన్ని సిఫార్సులు చేయడంవల్ల, అవి గ్రామోద్యోగులకు తృప్తి కలిగించలేదు. అయినా కొంతకాలం వోపిక పట్టారు. క్రమేపీ ధరలు పెరిగిపోయి కుటుంబ పోషణ భారంగా పరిణమించడవల్ల దానికి తోడు ఈ ప్రణాళికా కార్యక్రమాల పుణ్యమా అంటూ పని వత్తిడి మరీ ఎక్కువ కావడంవల్ల వారి సహనం అడుగంటింది. పైగా మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు, వంశపారంపర్యపు హక్కు చెల్లదంటూ ఈమధ్య సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో, ఇది వంశానుగతంగా వచ్చే ఉద్యోగమన్న మమకారం కూడా తెగిపోయి, ఒక రకమైన అవ్యవస్థ ఏర్పడింది. ఈ హక్కును పునరుద్ధరించాలని, లేదా లోయర్ గ్రేడు గుమాస్తాకు ఇచ్చినట్లు రు 80 ల జీతం ఇవ్వాలని కోరుతూ, ఈ సంవత్సరం జమాబందీల కాలంలో ఆందోళన చేయడం, చాలాచోట్ల రాజీనామాలు ఇవ్వడం గుర్తుండే ఉంటుంది. ఫలితంగా ప్రభుత్వం క్రితం జూన్‌లో ఉన్నితన్ అధ్యక్షులుగా మరో సంఘాన్ని నియమించింది. ఈ సంఘంవల్ల కూడా గ్రామోద్యోగులకు న్యాయం జరిగేట్లుగా లేదని మొన్న ఈమధ్య వారు ప్రభుత్వానికి సమర్పించిన నివేదికపై బయలుదేరిన వూహాగానాలవల్ల తెలుస్తోంది. వంశ పారంపర్యపు హక్కును పునరుద్ధరించడానికి రాజ్యాంగాన్ని సవరించాలని కోరడం అసంగతమని, గ్రామోద్యోగి అడిగినట్లు నెలకు రు. 80 లు జీతం ఇవ్వడం అసాధ్యమని ఈ సంఘం స్పష్టం చేసిందట. ఈ రెండింటిలో ఒక్కటీ చేయకుండా, పరిహారపు భత్యం పెంచుతామన్నా, గౌరవంగా చూస్తామన్నా గ్రామోద్యోగులు తృప్తిపడరన్నది స్పష్టం. వారు ఇదివరకే తీర్మానించుకున్నట్లు జనవరి 15 తరువాత మళ్లీ సత్యాగ్రహం అంటూ ఏదో కొంత గంద్రగోళం చేయడం కూడా ఖాయం.

కనుక ఈ ఆందోళన మళ్లీ తల ఎత్తకుండా ఎలా నివారించాలో ప్రభుత్వం ఇప్పటినుంచే మేల్కొని ఆలోచించడం ఉత్తమం. వంశానుగతమైన హక్కు పునరుద్ధరించడానికి రాజ్యాంగాన్ని సవరించమని ప్రభుత్వం అడగలేదు. ఇదివరకే న్యాయశాస్త్ర ప్రవీణుల సలహా పొంది ఆ నిర్ణయానికి వచ్చింది. అట్లాగే జీతాలు కూడా పెంచేందుకు ఇష్టపడరు. భూమిపై శిస్తుల ద్వారా వచ్చే రాబడి ఏడెనిమిది కోట్లకన్నా ఎక్కువ లేదని, ఇప్పటి జీతాల ప్రకారమే దాదాపు సగం ఖర్చయిపోతోందని, గ్రామాధికార్లు కోరినట్లు 80 వేల మంది గ్రామాధికార్లకు, మరో అంతమంది నౌకర్లకు నెలకు రు 80, రు 50 చొప్పున జీతాలు ఇవ్వాలంటే, శిస్తు మొత్తం దాని క్రిందే చెల్లవడం గాక, మరికొంత అదనంగా ఎదురు పెట్టాల్సి వస్తుందని ప్రభుత్వం వాదిస్తోంది. పోతే ప్రభుత్వానికి ఉన్న మూడవ మార్గమల్లా, గ్రామోద్యోగి వ్యవస్థను పూర్తిగా ఎత్తివేసి, శిస్తు వసూళ్ళు, గ్రామ లెక్కలు వగైరా పని యావత్తు పంచాయతీల పరం చేయడం. భూమి శిస్తును పూర్తిగా పంచాయతీలకు అప్పగించడానికి ప్రభుత్వం ఇష్టపడితేగాని ఇది సాధ్యంగాదు. అప్పుడైనా, గ్రామోద్యోగి శిస్తు లెక్కలతోపాటు, ఇంకా అనేక లెక్కలు చూస్తూ ఉన్నందువల్ల, ఈ బాధ్యత యావత్తు పంచాయతీలు ఎంత మటుకు తమ నెత్తిన వేసుకుంటాయో తెలియదు. ఒప్పుకునే పక్షంలో పంచాయతీలకు ఒప్పగించి, కరణం, మున్సబులను పంచాయతీ గుమాస్తాలుగా మార్చడం మంచిది. పంచాయతీబోర్డు మారినప్పుడల్లా, వీళ్ల ఉద్యోగాలు పూడకుండా ఉద్యోగ భద్రత కల్పించాలి. ఇదంతా ఇప్పట్లో సాధ్యమయ్యే పనికాదు అనుకుంటే, కనీసం పంచాయతీ పార్టుటైం ఉద్యోగులుగా నన్నా చేయాలి. పంచాయతీల పన్నుల వసూలు బాధ్యత, గుమాస్తాలు చేసే ఇతర పనులు వీళ్లకు ఒప్పగించి, పంచాయితీలవల్ల ఏదో కొంత ప్రతిఫలం ముట్టేట్లు చేయవచ్చు. ఇంకా ప్రతిఫలం ముట్టచెప్పడానికి ఇతరత్రా ఏమైనా మార్గాలున్నాయేమో కూడా పరిశీలించవచ్చు. ఉదాహరణకు గ్రామాల్లో దస్తావేజులు వ్రాసే అధికారం గ్రామాధికార్లకే ఇచ్చి, దానికి ఇంత ఫీజు వారికి ఇచ్చుకోవాలని చెప్పవచ్చు. అట్లాగే భూమి కొలతలు వగైరాలు కూడా వారిచే యిప్పించవచ్చు.


ఏమైనా ఆర్థికస్తోమతులేని పరిస్థితిలో ప్రభుత్వం యిలాంటి ఆలోచనలు చేయాలిగాని, కేవలం కమిటీలు నియమించినందువల్ల పని జరగదు. పరిమితమైన పరిధితో, సమస్యను పరిశీలించిన సంఘాలు చేసే సిఫార్సులు తృప్తి కలిగించలేవు. ★

మనమూ మన దేహస్థితి

(14–వ పేజీ తరువాయి)

లోవున్న 'సీలియక్' ప్లెక్సస్‌నుండి 10 వ శిరో నరమైన వేగస్‌నుండి వస్తున్నవి. అనేక మానసికోద్రేకములవల్ల "సీలియక్ న్యూరాల్జియా" అనే ఉదర శూల, ఆధునిక కాలంలో యుద్ధానంతరం నాగరిక దేశాల్లో తరుచు ఏర్పడింది. ఈ వ్యాధిలో ఉదరంలో అంగములన్నీ ఆరోగ్యంగానే వుంటవి. మనకు తెలిసిన సాధనములతో కనిపెట్టదగిన వ్యాధులేమీ అక్కడ కనపడవు. కాని ఉదర భాగంలో శూల మాత్రం భరించలేనిదిగా వుంటుంది. పేంక్రియస్ సహాయం లేకుండా క్రొవ్వుపదార్థములు, పిండిపదార్థములు పూర్తిగా జీర్ణంకావు. ఒక్కొక్కప్పుడు అకారణంగా విరేచనములుపుట్టి, ఏమందులు వాడినా యీ విరేచనములు కట్టవు. క్రొవ్వుపదార్థములు, పిండి పదార్థములు మానిపించి ప్రోటీనులు మాత్రం యిస్తే కొంత ఉపశమించుతుంది. ఈ వ్యాధిని సీలియక్ డిసీజ అంటారు. అందుచేత పేంక్రియస్‌కీ, సీలియస్‌కీ, ప్లెక్సస్‌కీ ఏదో సంబంధంవుంకి వుండవచ్చు. నరాశయంలో నరకణముల కూడలిని ప్లెక్సస్ అంటారు. అనిచ్ఛాధీన కండరముల సంకోచ వ్యాకోచములకు సంబంధించిన నరాశయ విభాగంలో (Autonomous Nervous system) ఈవిధమైన ప్లెక్ససులు చాలావుంటవి. యోగశాస్త్రంలో అభివర్ణితములయిన షట్చక్రములకు యీ ప్లెక్సస్‌లకూ సంబంధంవుందా అని చాలామందికి సందేహం. భారతీయ యోగ శాస్త్రాన్నీ, తంత్రశాస్త్రాన్నీ పూర్తిగా పరిశోధించి రాడ్‌క్లిఫ్ మహాశయుడు, ఈ ప్లెక్ససు చక్రములు కావనీ, యీ ప్లెక్ససులను ఉజ్జీవింపచేసే ప్రాణకేంద్రములు ఆ చక్రములనీ అభిప్రాయం వెలిబుచ్చేడు. ఏమయినా, ఈ కాలంలో తీవ్రమయిన మానసికాందోళనవల్ల, అవయవములలో, స్థూలంగానూ, సూక్ష్మంగానూ పరిశీలించినా, ఏ లోటు కనిపించకపోయినా వాటి ధర్మము తప్పి, బాధ, రోగము కలగడానికి కారణం వాటిని సంభవింపజేసే నరములకూడలిలో కలిగే మార్పులనే అభిప్రాయం చాలామందికి కలుగుతున్నది. మానసిక వ్యాధులకూ, 10 వ శిరో నరమైన వేగస్‌కూ అది సంభవింపజేసే హృదయము, ఊపిరితిత్తులూ, జీర్ణకోశ భాగములు మొదలయిన అవయవములకూ చాలా సంబంధం వున్నది. అల్లాగే ఆ అవయవములకు సంబంధించిన అనిచ్ఛాధీన నర విభాగానికీ చాలా సంబంధం వున్నది. నరాశయమును గురించిన విజ్ఞానం సంపూర్ణంగాలేదు. యోగ తంత్ర శాస్త్రములతో పరిచయమున్నవారికి, ఋషుల నరాశయ విజ్ఞానం అపారమనీ, యోగ విజ్ఞానం లేనిదే వైద్య విజ్ఞానం సంపూర్ణమూ, ఫలవంతమూ కాదనీ తోస్తుంది. జీర్ణాశయములో భాగములన్నీ చర్చించిన పిదప, వాటిలో యేర్పడే రోగములను వివరించినప్పుడు మనస్సుకూ, ఆ అవయవములలో ఏర్పడే కొన్ని రోగములకూ ఉన్న సంబంధం మళ్ళీ చర్చిస్తాను. ★

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రకటనలు
మీ వ్యాపారాభివృద్ధికి తోడ్పడుతాయి




రాసుకోండి ""హేజలైన్' స్నో" ముడతలు, మొటిమలు, మచ్చలు మాయమయి పోతాయి.

""హేజలైన్' స్నో'' వంటి రంగును మెరుగుపరిచేవాటిలో అతి మృదువయినది. మెత్తనిది... జిడ్డులేనిది హాయిని గొలిపేది. ఇది మీ చర్మాన్ని పట్టులా మెత్తగా వుంచి, మీ వంటి రంగును ప్రకాశవంతంగానూ, కాంతి వంతంగానూ చేస్తుంది. ఉదయం... సాయంత్రం...రాత్రిపూటకూడా ""హేజలైన్' స్నో" ఉపయోగించండి. మీవంటి రంగును ఇది కాపాడుతుంది, దీని మీద పౌడరు బాగా పడుతుంది, మీ చర్మాన్ని ఇది మెత్తగానూ, మృదువుగాను, తెల్లగానూ వుంచుతుంది. ""హేజలైన్' స్నో" —తర తరాలుగా సుందరాంగుల సౌందర్య సాధనం.

""హేజలైన్' స్నో" బర్రోస్ వెల్‌కం ఉత్పత్తి

BWY-7-TEL

గళ్లనుడికట్టు - 82




అడ్డం

1. వేలుపు.
3. బాతు ఇరికిన మాటలో గుర్రము.
5. మేము సాయిబుగారితోటలో మునురువాని కోసం చూస్తాం.
7. వాయిద్యము కొంచెం లోపించినా అదే!
9. కటారి హయముతో చేర్చి తగ్గిస్తే నూనెకాచే కడవ, తాబేటి చిప్ప.
12. ఎవరనుకున్నావు? వానపాము!
13. అటునుంచి ముద్రణ.
15. మూషికము.
17. అంజనము.
19. కంది—
20. కొంగ.
21. అటునుంచి అయితే మీరే! ఒక ఉత్తర ప్రదేశ్ మంత్రిపేరు గుర్తుకు తెచ్చుకోండి!
23. ఒక చర్మవాద్య విశేషం చిందరవందర అయితే అనంతపురం జిల్లాలో ఒక వూరు!
25. నిర్మాణము.
28. వేగం.
30. నొక్కు, వల్లము.
31. మేలుబంతి!
34. ఎర్రటెగింజపేరు.
38. కిసలయములో చెలికత్తె తిరగబడింది.
39. తేలడం మాత్రంకాదు!
40. కంబళి.

నిలువు

1. సంగీత విశేషం — స్వదేశీలాగే ఉంటుంది!
2. తరువాయి లోపమయితే ఉపద్రవము.
3. ఒక కాలమానము.
4. కోసము.
5. క్రిందనుంచి గుర్రము.
6. తలకాయ.
7. వారములో హెచ్చు తక్కువలదేమున్నది?
8. ప్రవేశము.
10. పటాటోపము చోటులో మోసము!
11. కొండ — (దొంగ)
12. వృషభము.
14. అచ్చము పట్టులోని ఇనుబండారము.
15. ఎలెక్షన్!
16. కొప్పు.
17. చేదు కూరగాయ!
18. గట్టి, బెల్లపు చక్కెర!
22. పడవ.
24. క్రింద.
26. రాచరికం మర్యాదలో చిగురు కొమ్మ కావాలి.
27. ఉదరం!
29. తలక్రిందులయిన పాతకాల
30. గాడిద.
32. ఆడరాక్షసి.
33. దాడిమములో నాటక భేదము.
34. నిద్రలో శబ్దం!
35. ఇరవై.
36. అవిద్య, ఇంద్రజాలాది విద్య!
37. నల్లటిది.

81-వ గళ్లనుడికట్టుకు జవాబు



ఉపాధ్యాయుడు :- ఏరా సోమూ! మార్కులింత తక్కువగా వచ్చాయే! మీ నాన్నకు రిపోర్టు చేస్తా.

సోము :- మీరు సరిగా పాఠాలు చెప్పలేదని మా నాన్న పై అధికారులకు రిపోర్టు చేస్తానంటున్నాడు సార్!

వి. రాధాకృష్ణ, (గుత్తి)

న్యూఢిల్లీ లేఖ

(7–వ పేజీ తరువాయి)

8. కానుక పన్నుల (సవరణ) బిల్లు—పై పన్నులను ఆదాయం పన్ను చట్టం నియమాలను అనుసరించేట్లు చేయాలనే బిల్లు
9. వ్యయానికి సంబంధించిన పన్నుకి సవరణ బిల్లు.
10. 'ఆడిటర్ జనరల్ బాధ్యత, అధికారం బిల్లు'
11. ప్రభుత్వ ఆర్థిక సహాయసంస్థల సవరణ బిల్లు.
12. నేర నిరోధక చట్టం సవరణ బిల్లు—కరెన్సీ నోట్లను పోలిన వాటిని తయారు చేయుటం నేరం క్రింద పరిగణించేందుకు.
13. వారసత్వపు సవరణ బిల్లు— పార్సీలకు కూడా హిందువులు, బౌద్ధులకువలె, వారసత్వపు హక్కులకు సంబంధించిన సర్టిఫికేట్లు సులభంగా తెచ్చుకునే సదుపాయాలు ఏర్పరచే బిల్లు.
14. టారిఫ్ సవరణ బిల్లు.
15. ఇనుముగనుల కార్మిక సంక్షేమం బిల్లు.
16. ఔషధాల (సవరణ) బిల్లు—స్నోలు, పౌడర్లు మొదలైనవి కూడా ఔషధాల క్రింద పరిగణించాలనే బిల్లు.
17. విమాన సంస్థల సవరణబిల్లు— విమాన రవాణా సంఘం రద్దుచేసి వేరే ఏర్పాట్లు చేయుటానికి అవకాశం కలుగజేసే బిల్లు.
18. అణుశక్తి బిల్లు—1948 చట్టం బదులు.
19. ఢిల్లీ విశ్వ విద్యాలయం సవరణ బిల్లు—సరికొత్త 'కోర్సులు' ప్రవేశపెట్టేందుకు.
20. విశ్వభారతి విశ్వవిద్యాలయం సవరణ బిల్లు—ఈ విశ్వవిద్యాలయంవారికి విశ్వ భారతి సంఘం నిర్ణయాలు అమలుపరచే అధికారం ఇచ్చేందుకు.

• • •

లోక్‌సభ ప్రారంభం అయినరోజు ప్రభుత్వం కొంచెం ఇరుకున పడవలసి వచ్చింది. చైనావారు తిరిగి భారతదేశ భూభాగాలు ఆక్రమించిన విషయమై తీర్మానాలు ప్రతిపాదించటానికి కొందరు ప్రయత్నించారు. కర్నల్ భట్టాచార్య నిర్బంధం గురించి మరికొందరు చర్చకావాలన్నారు.

లడక్ సరిహద్దు ప్రాంతాలు కొన్ని చైనా ఆక్రమించడమేకాక, గస్తీ స్థావరాలు గూడా నిర్మించిన దని ప్రధాన మంత్రి ఒప్పుకున్నారు.

జనసంఘం సభ్యులు, సోషలిస్టులు తమ తీవ్ర నిరసన ప్రకటించారు.

భారత భూభాగంలో ఒక అంగుళం కూడా ఆక్రమించనివ్వమని రక్షణమంత్రి ఇచ్చిన హామీసంగతి ఏమిటని అడిగారు. ఈ ప్రదేశం పరిమితి అధికం కనుక రక్షణ కష్టమని ప్రధాన మంత్రి వాదించినా లాభంలేకపోయింది. సభాపతి కూడా ప్రతిపక్షంవారి వాదాల ప్రాముఖ్యం గుర్తించి, సరియైన చర్చ జరుగుతుందని మాట ఇచ్చారు.

కమ్యూనిస్టులు ఈ విషయంలో మౌనంగా ఉండిపోయారు. కర్నల్ భట్టాచారి నిర్బంధం ప్రసక్తి వచ్చినప్పుడు మాత్రం చురుకుగా వాదించారు. ఈ విషయంపైన కూడా చర్చ జరుగుతుందని సభాపతి అన్నారు.

ఆలీఘర్ విశ్వ విద్యాలయంలో జరిగిన అల్లర్లమీద కమ్యూనిస్టులు తమ వైఖరి స్పష్టంగా తెలుపలేదు. జనసంఘంవారే చురుకుగా చర్చ జరిపారు. ప్రధాన మంత్రి, విద్యాశాఖమంత్రి జవాబులు నమ్మతగ్గట్లు గాలేవు. విశ్వవిద్యాలయంపైన తమ అధికారంలేదని విద్యాశాఖ మంత్రి వాదించారు. కానీ వారుగాని ప్రధాన మంత్రిగాని చటర్జీ పరిశీలక సంఘం సిఫార్సులు ఎందుకు అమలు పరచలేదో చెప్పలేకపోయారు. విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఒక పరిశీలన సంఘం ఏర్పరచారనీ, వారి నివేదికను విశ్వవిద్యాలయం కార్యాచరణ మండలివారు పరీక్షిస్తున్నారనీ చెప్పారు.

విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘంలో మొదట మత ప్రసక్తిరాలేదనీ, కాని, తర్వాత ఎన్నికలలో మాత్రం హిందువులు రాకుండా చేశారనీ మంత్రిగారు ఒప్పుకున్నారు. మతంతో ప్రసక్తి లేదంటే హైందవ మతం ద్వేషించాలని ఎక్కడాలేదు. అలిఘర్ విశ్వవిద్యాలయం పరిస్థితి ప్రధాన మంత్రి గ్రహించారా అనే అనుమానం కలుగుతుంది. అక్కడ తీవ్రవాదు లయిన మహమ్మదీయులపక్షం ఒకటి ఉన్నదనీ, అక్కడ పట్టభద్రులలో కనీసం నూటికి డెబ్బై మంది పాకిస్తాన్‌కు తరలి వెళ్ళిపోతున్నారనీ అందరకూ తెలుసు. పాకిస్తాన్ అభిమానులు అక్కడ ఎక్కువ. జాతి మత విభేదాలు లేవన్న ఈ దేశంలో మతాభిమానం ఈ విధమైన వర్గాల సృష్టికి దారి తీయకుండా చూడాలి. ఒక మతంవారు ఏ విద్యా సంస్థనీ ఏలకుండా చూడాలి. ★

యువ ప్రపంచం

ఒక మనవి

కొంతకాలంగా ఒక విషయం గురించి రాద్దామనుకున్నా. "యువ ప్రపంచం" శీర్షిక మొదలు పెట్టేవరకూ అవకాశం లేకపోయింది.

ఈమధ్య మద్రాసులో ఒక పండితుడు 'హరికథా కాలక్షేపం' వంటిది చేస్తూ, రామనామ మహాత్మ్యాన్ని ఒక విరోచనాలమందుతో పోల్చాడు. సినిమా తార వొకావిడను సీతతో పోల్చాడు. ఈ పోలికలను విమర్శించిన పత్రికను ప్రతిరోజూ తన ఉపన్యాసంలో ప్రతి విమర్శ చేశాడు. ఇటువంటి కాలక్షేపాలు ఎన్ని జరుగుతున్నాయో లెక్క వెయ్యలేము. ఎక్కడ చూసినా 'గీత'మీదా, భాగవత రామాయణాలపైనా, భక్తిని గురించీ అనంతంగా ఉపన్యాసాలూ, సభలూ చేస్తూనే ఉంటారు. ఎవరెవరో బైరాగులు, స్వామీజీలు రాజకీయ నాయకులనుమించిన కార్యక్రమాలు జరుపుతూనే ఉంటారు. వీటిలో ఎక్కువగా పాల్గొనేది—సామాన్య జనం కాకుండా !—వ్యాపారులు, చిన్న పట్టణాలలో అధికారులు మొదలైనవారు.

డబ్బు బాగా గడించి పని లేకుండాఉన్న పెద్ద మనుష్యులు సూట్లు తొడుక్కునే సన్యాసులు భగవదవతారాలని నమ్మినా, అంత బాధలేదు. పుణ్యక్షేత్రాలలో యాత్రికులకు వసతులు ఏర్పరచేందుకు చందాలు వసూళ్ళు చేసేవారి జోలికి వెళ్ళక్కరలేదు. (విదేశాలలో కొందరికి యోగసాధన, మంత్రశక్తులు మొదలైన వాటిపైన అభిరుచిపెరిగి, ఈ దేశంలో దిక్కులేనివారికి మంచి అవకాశాలు కల్పిస్తూ ఉంటారు. వారు చెప్పే కబుర్లు అర్థంకాక, వాటిలో మహత్తర తత్వాలేవో ఉన్నాయనుకుని విశేషంగా ఆదరిస్తారు. వయస్సు మళ్లిన స్త్రీలు, బుద్ధి చలించినవారు వీరిమట్టూ తిరిగి పెద్ద 'విరాళాలు' (కానుకలు) ఇస్తారు. ఇటువంటి 'సాంస్కృతిక ప్రతినిధుల' వల్ల బయట దేశాలలో మన 'కీర్తి' ఏమవుతుందో ఆలోచిస్తే కష్టంగా ఉంటుంది! పై దేశాలలో పేరూ, ధనమూ కూడా బాగా సంపాదించుకున్న ఒకాయన ఇక్కడికి తిరిగివచ్చి ఉపన్యాసాలు ఇస్తూండగా సభికులలో ఒకరికి సందేహం వచ్చింది. దానిని నివృత్తి చేసేబదులు ఉపన్యాసకులు విసుక్కుని బయటికి పొమ్మన్నారుట! "ఇవన్నీ నీ కర్థంకావు!" అని తోసివేయుటం చాలా సులభంగా, సౌకర్యంగా ఉంటుంది.)

కాని యువజనంమీద వారి ప్రభావం ఏమిటి? మతం, భక్తి ఎలా ఉన్నా చాదస్తాలు, వికృత వేషాలు ధరించే బైరాగులు, భజనలని నిర్విరామంగా కుప్పిగంతులు వేసేవారు—సున్నితమైన మనస్సును ఎలా కల్మషం చేస్తారో ఆలోచించవలసి ఉంటుంది. 'ఆరోగ్యంగా, అభివృద్ధి అవుతున్న భావాలు అస్థిరములంయిపోయి భయంకరమైన వూబిలో పడిపోవచ్చు. ప్రాచీన సంస్కృతి, సనాతనధర్మంఅంటే రోత పుట్టించే కర్మకాండ; గడ్డాలు పెంచడం; ప్రపంచం పాపమయమయిపోతున్నదని ఉద్ఘాటించటం; అని అనిపించే అవకాశం ఉంది. పై సంస్కృతిపైన అభిమానం కలిగినవారు కూడా ఇవన్నీచూసి, భయపడిపోవచ్చు. ఏదో సంస్కృతి అర్థం చేసుకుందామని బయలుదేరినవారు ఈ వికృతాలనుచూసి అసహ్యించుకుంటారు.

దైవభక్తి, మతాభిమానాలను గురించి నేనేమీ అనటం లేదని తిరిగి చెపుతున్నాను. రోత పుట్టించే చాదస్తాల ద్వారా యువతీ యువకుల మనస్సులు పాడు చెయ్యకుండాచూసే బాధ్యత అందరికీ ఉందనే విషయం గమనించాలని మనవి చేస్తున్నాను.

జి. సూర్యనారాయణ (మద్రాసు)

* * *

'యువ ప్రపంచం' శీర్షికకు ఏవిషయం గురించైనా రాసి పంపవచ్చా ?

ఎస్. అలివేణి (తాంబరం)

యువ ప్రపంచానికి సంబంధించినట్లయితే చాలు. వ్యాసాలు. లేఖలు చర్చలకు తోడ్పడుతాయి!

* * *

యువ ప్రపంచమనే ప్రత్యేక శీర్షిక అవసరం ఎంతమట్టుకు ఉన్నదనేదే చర్చనీయమని నా అభిప్రాయం ! యువతీ, యువకులకు ఎదురయ్యే సమస్యలు మానవజాతి కంతటికీ సామాన్యంగా ఎదురయ్యే సమస్యలే: పైగా వీరి మానసిక స్థితి ఇంకా అపక్వంగానే ఉంటుంది. ఇక సమస్యల్ని గురించేమి రాస్తారు ? యువకుడ్ని కాకపోయినా నేను రాసినదాంట్లో యదార్థం గుర్తించి ఈ లేఖ ప్రచురిస్తారని ఆశిస్తున్నా !

ఎ. వి. చౌదరి (మద్రాసు)

మానవజాతి కంతటికీ కొన్ని సమస్యలు సామాన్యమే అయినా, దేశ కాల పరిస్థితులనుబట్టి కొందరు కొందరు కొన్ని ప్రత్యేక సమస్యలు ఎదుర్కోవలసి వస్తుంది. యువజనులకు సంబంధించిన ప్రత్యేక విషయాలను చర్చించేందుకే ఈ శీర్షిక.

* * *



శ్రీ యస్. వి. రామారావు గారి
'నీలాటి రేవు కాడ' చిత్రం.

ఆంధ్ర సచిత్రవారపత్రిక పాఠకులలో యువతులు యువకులు-విద్యార్థులు, విద్యార్థినులు!-నిర్మొగమాటంగా వివిధ విషయాలపైన, సమస్యలనుగురించి తమ రచనలను ఈ శీర్షికకు పంపుతారని ఆశిస్తున్నాము. రచనలమీదచర్చ(లు)విరివిగా జరుగు(తాయ)తుందని కూడా ఆశిస్తున్నాము.

రచనలు వీలైనంతవరకూ, ఆంధ్ర సచిత్ర వారపత్రికలో రెండు 'కాలంలు' మించకూడదు. వీలైనంతవరకూ 'సాధింపు' వదిలివేస్తారని నమ్ముతున్నాము!

కవరుపైన 'యువప్రపంచం' శీర్షికకుఅని స్పష్టంగా వ్రాయాలి.

యజ్ఞపశువులు

కాస్మోనాట్

అంతరిక్షపు యానమందున
పంపగాబడి బతికి వచ్చిన
ఆదిమానవు డందురా నిను
యూరి గగారిన్!

కాలభైరవువల్ల వాంగన
వొంటిగా నీకంటె ముందుగ
అంతరిక్షపు టంచులంటెను
తిరిగి వచ్చెనుగా!

పాతకాలపు భర్తతో తన
ఇంటినే కనిపెట్టుకుంటూ
ప్రాణిధర్మము తపద్పని కనె
త్రివలపిల్లలనూ!

పెట్టెలోపల పెట్టినప్పుడు
వొల్లగాదని చెప్పగలిగిన
మాటరాదా కుక్కనోటను
[illegible] వచ్చినదా?

స్వయముగా నీ వాహనమ్మున
యానమించిన యాత్రికుడవై
అంతరిక్షపు అంతరంగము
తెలియనేర్చితివా?

ఎవరికందని ఎత్తుమీదను
అన్య్య తెరుగని అనుభవంలో
ఆత్మదర్శన మంది నీవొక
వెలుగు చూసితివా?

విశ్వామిత్రుని శిష్యు డొక్కడు
బొందెతో తను పొందగలిగెను
స్వర్గవాసము దుర్గంతుడై
తల్లకిందులుగా!

అట్టిదే ఒక సృష్టి ఇప్పుడు
శాస్త్రవేత్తల ఎత్తుబడిగా
కలుగునేమో తెలియజాలము
ప్రళయమగు నేమో?

కాస్మోనాటుగ కుక్కనంపిరి
కాస్మోనాటుగ మనిషినంపిరి
వంపి వారా, వెళ్లి మీరా
ఘనత ఎవ్వరిదో?

విశ్వయజ్ఞము సాగుచున్నది
హోతలందరు కూడినారట
యజ్ఞపశువులు మనమయా
యూరిగగారిన్!

గమనిక

సంచికపైన వేసిన తేదీకి, 'మార్కెట్'లో విడుదలచేసే తేదీకి మధ్య వ్యవధి మరీ ఎక్కువగా ఉండరాదనే ఉద్దేశంతోనే ఆంధ్ర సచిత్రవార పత్రిక ప్రచురణ దినం బుధవారానికి బదులు శుక్రవారానికి మార్చాము.

పాఠకులు దీనిని గమనించ ప్రార్థన.

పొట్టి కథలు

అతనికంటె ఘనుడు

ఇద్దరు కోతలరాయుళ్ళు మాట్లాడుకుంటున్నారు.

మొ. వాడు:-నేను క్రితం సారి యుద్ధంలో వెళ్ళినప్పుడు నా చెయ్యెవరో నరికేశారు. తీరా భోంచెయ్యడానికి కుడిచెయ్యి కోసం చూస్తే లేదు. అప్పుడు తెలిసింది. నా చెయ్యెవరో నరికారని.

రెం. వాడు:- ఓస్! ఇంతేనా! నేను యుద్ధం చేస్తున్నప్పుడు నా తల ఎవరో నరికేశారు. బుర్ర గోక్కుందామని తడుముకుంటే నా తల కనపడలేదు.

* * *


బంధుత్వం

భార్యాభర్తలు షికారు వెళ్లారు. దారిలో భర్త భార్యకు రెండు మొరుగుతున్న కుక్కలను చూపించి "అదిగో చూశావా మీ చుట్టాలల్లేవుంది. నిన్ను చూసి స్వాగతం పలుకుతున్నారు.

భార్య:-అవును మరి! పెళ్లి అయ్యాకేగా వీళ్లు నా చుట్టాలైంది!


ఆర్ వీరభద్రరావు (విశాఖపట్నం)

Edited, Printed and Published by S Radhakrishna at the Andhra Patrika Press 6 & 7 Thambuchetty Street, Madras-1. Chief Editor . S. Sambhu Prasad.



రన్యాంబమూంలో గాంధీ స్మారకమండపం

ఫొటో. ఐ యస్ సుందరరావు (బొంబాయి)


తండ్రులు కొడుకులు
తప్పక చూడండి!
రఘురామ్ ఫిలిమ్స్ వారి
RF
RAGHURAM FILMS (P) LTD
MADRAS
1961లో
ఉత్తమోత్తమ
సాంఘిక చిత్రం.
REVATHI
నిర్మాత, దర్శకుడు: హేమాంబరధరరావు.
డిస్ట్రిబ్యూటర్స్. వాణీ ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్. విజయవాడ. మద్రాసు. గుంతకల్లు. సికింద్రాబాద్. బెంగుళూరు.